WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జూలై 16, 2024 | సంపుటి - 20 | సంచిక 236 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం

**ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు - రత్నాపూర్‌లో 33/11 కేవి సబ్‌స్టేషన్ ప్రారంభం**



**పెద్దపల్లి ప్రతినిధి, జులై15(నినాదం):**

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రెండు 132 కేవి సబ్ స్టేషన్, తొమ్మిది 33/11 కేవి సబ్ స్టేషన్ లు నూతనంగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. రామగిరి మండలం రత్నాపూర్‌లో సింగరేణి ద్వారా నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపక్ కేంద్రాన్ని ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు.

▸▸2లో..

## పదేళ్ల పాటు నిరంకుశ పాలన చేసి ఇప్పుడు నీతులా ?

కెసిఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

కృత్రిమ ఉద్యమాలతో విద్యార్థులను రెచ్చగొట్టే కుట్రలు

ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి

వివరాలు 4లో..

## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం

అక్రమ తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్

ఆగస్ట్ 2 వరకు విచారణ వాయిదా

04

న్యూఢిల్లీ: ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై అనుమానాలున్నాయని పేర్కొంది.

## భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాల్సిందే

ప్రభుత్వాలు కూలుస్తామంటే ఊరుకోవాలా?

బండి సంజయ్, కెటిఆర్ ల తీరుపై మండిపడ్డ పొన్నం

02



# వ్యవసాయాన్ని ఆదుకుంటాం

**అర్హులైన వారికే రైతు భరోసా పెట్టుబడి | హామీ అమలుకే ప్రజాభిప్రాయ సేకరణ**

**వెల్లడించిన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, కొండ సురేఖ, సీతక్క**



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు భరోసా పథకాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలను నిర్వహించి రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభ సమావేశాల్లో చర్చించిన అంశాలను తీర్మానం చేయనున్నట్లు అన్నారు.ఎన్నికలకు ముందు హామీలను ప్రకటించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

▸▸2లో..

**వరంగల్ ప్రతినిధి, జూలై15(నినాదం):**

వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క పేర్కొన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రైతు భరోసా పథక విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్ మల్లు భట్టి విక్రమార్క, సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, ఎంపీ లు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు,తదితరులు హాజరయ్యారు.

## రైతు రుణమాఫీకి మార్గదర్శకాలు విడుదల

రేషన్ కార్డు ఆధారంగా రైతుల గుర్తింపు



**హైదరాబాద్,నినాదం:**

పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రామాణికమని తెలిపింది.

▸▸2లో..

## ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు

వెంటనే అమల్లోకి వచ్చిన నిర్ణయం



**న్యూఢిల్లీ, నినాదం :**

దేశీయ అతిపెద్ద బ్యాంక్ 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' నిధుల వ్యయం ఆధారిత రుణ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు సోమవారం వెల్లడిరచింది. కొన్ని కాలపరిమితులపై ఎంసీఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్ల (0.10 శాతం) వరకు పెంచింది. సవరించిన రేట్లు సోమవారం నుంచే అమలవుతాయని ఎస్‌బీఐ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

▸▸2లో..

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులకు భంగం

ప్రోటోకాల్ పాటించకుండా అవమానం

సబితా ఇంద్రారెడ్డి ఘటనపై స్పీకర్‌కు కెటిఆర్ లేఖ



**హైదరాబాద్,జూలై15(నినాదం):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారాస ఎమ్మెల్యేల హక్కులను కాలరాసే విధంగా కొత్త సంస్కృతిని తీసుకొచ్చిందని, కావాలనే విపక్ష ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిస్తోందని భారాస నేత కేటీఆర్ ఆక్షేపించారు. ప్రోటోకాల్ ఉల్లంఘటనలకు సంబంధించి ఆయన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు లేఖ రాశారు. ప్రతి సందర్భంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకొన్న ఎమ్మెల్యేలకు స్థానిక నియోజకవర్గంలో జరిగే ఏ పనికి సంబంధించైనా ప్రోటోకాల్ ఉంటుంది. కాంగ్రెస్ నాయకులుకావాలని భారాస ఎమ్మెల్యేలను అవమానించేలా ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు.

తరువాయి2లో..

## మరో ఐదు రోజులపాటు భారీ వర్ష హెచ్చరిక

04



ఉప్పొంగుతున్న హుస్సేన్‌సాగర్

ఒక్కరోజు వర్షానికే నిండు కుండలా సాగరం

**హైదరాబాద్, నినాదం:**

ఆదివారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హుస్సేన్‌సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటి మట్టం 513 అడుగులు దాటింది.

## రాజ్యసభలో 20 స్థానాలు ఖాళీ

ఈ యేడే ఎన్నికల నిర్వహణ

ఎగువసభలో తగ్గిన బిజెపి బలం



**న్యూఢిల్లీ,జూలై15(నినాదం):**

ప్రస్తుతానికి రాజ్యసభలో మొత్తం 20 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 11 మంది ఎన్నికైన సభ్యుల స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాలకు ఈ ఏడాదే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

▸▸2లో..

## డ్రగ్స్ నిందితుల్లో రకుల్ ప్రీత్ సోదరుడు

అమన్ ప్రీత్ సింగ్ సహా ఐదుగురి అరెస్ట్



**హైదరాబాద్,జూలై15(నినాదం):**

హైదరాబాద్‌లో సోమవారం మధ్యాహ్నం జరిగిన ఆపరేషన్‌లో ఐదుగుర్ని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి డ్రగ్స్ సీజ్ చేయడంతో పాటు నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకున్న వారిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకుని టెస్టులు జరిపారు.

## కాళేశ్వరం లోపాలపై విచారణ

జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ దూకుడు

కమిషన్ ముందు స్మితా సబర్వాల్ తదితరులు హాజరు



**హైదరాబాద్,జూలై15(నినాదం):**

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, అవకతవకలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సోమవారం) దాదాపు 10మంది ఐఏఎస్‌లను విచారించింది. కమిషన్ ఎదుట స్మితా సబర్వాల్, రజత్ కుమార్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, రాహుల్ బొజ్జా, ఎస్.కె.జోషి, కంచర్ల రఘు హాజరయ్యారు. ఇందులో పలువురు తాజా, మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక నిర్ణయాలు, అమలు చేసిన విధానాలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ వారిని ప్రశ్నించింది.

తరువాయి2లో..

## తిరుమల ఆర్జిత సేవా టిక్కెట్లు

18న విడుదల చేయనున్నట్లు టిటిడి వెల్లడి

**తిరుమల, నినాదం:**

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా, అంగప్రదక్షిణ తదితర సేవలకు సంబంధించి అక్టోబరు నెల కోటా టికెట్ల విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఆర్జిత సేవా టికెట్లను జూలై 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జులై 20న ఉదయం 10 వరకు నమోదు చేసుకోవచ్చు.

▸▸2లో..



# విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం

సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉత్పత్తి కంటే జరిగిన వినియోగానికి తగ్గట్లుగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్యలు వల్ల అక్కడక్కడ సరఫరాలో చిన్నపాటి అంతరాయాలను కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమన్నారు. వ్యవసాయం, గృహ అవసరాలకు, పరిశ్రమలకు ఎక్కడ విద్యుత్ ఇబ్బంది కలగకుండా చూస్తున్నామన్నారు. గత సంవత్సరం కంటే విద్యుత్ డిమాండ్ పెరిగినప్పటికీ ఎక్కడా లోటు రాకుండా చూశామన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ రూ. 4.16 కోట్లతో నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులు, విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ లను మంత్రి అభినందించారు. ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక సదుపాయాలపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చోట విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

**కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి**

రామగిరి మండలం పన్నూర్ లో నిర్మించిన నూతన భవనాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణతో కలిసి సోమవారం మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాలను నెలకొల్పినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రూ. 3.5 కోట్ల వ్యయంతో తరగతి గదులు, ల్యాబ్, డార్మేటరీ హాల్స్ తో సౌకర్యం కల్పించామన్నారు. విద్యార్థులు గొప్ప స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో చదవాలన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, ఆర్డీవో హనుమానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీకి మార్గదర్శకాలు విడుదల

పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్దిదారుల రుణఖాతాల్లోనే జమకానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తారు. ఎస్‌హెచ్‌జీ, జేఎల్‌జీ, ఆర్‌ఎంజీ, ఎల్ఈసీఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడొచ్చు. లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపింది. అన్ని వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకుల నుంచి రైతులు ఈ కాలంలో రుణాలు తీసుకుంటే వారికి కూడా రుణమాఫీ వర్తించనుంది. వ్యవసాయశాఖ కమిషనర్, సంచాలకులు (డీఓఏ) పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేస్తారు. హైదరాబాద్‌లో గల నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఈ పథకానికి భాగస్వామిగా ఉంటుంది. వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్పీఐ కలిసి ఐటి పోర్టల్ నిర్వహిస్తారు. ఆ పోర్టల్‌లో ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన లోన్ అకౌంట్ డేటా సేకరణ, డేటా వాలిడేషన్, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. ఐటి పోర్టల్ ఆర్థికశాఖ నిర్వహించే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌కి బిల్లులు సమర్పించడం, పథకానికి సంబంధించిన భాగస్వాములతో సమాచారం పంచుకోవడం, రైతులు ఇచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకమైన మాడ్యూల్స్ ఉంటాయి. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక అధికారిని బ్యాంకు నోడల్ అధికారిగా (బీఎస్) నియమిస్తారు. బ్యాంకు నోడల్ అధికారి బ్యాంకులకు వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. బ్యాంక్ నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంక్ యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది.

# ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు

ఏడాది కాలవ్యవధి గల ఎంసీఎల్ఆర్‌ను 8.75 శాతం నుంచి 8.85 శాతానికి, ఆరు నెలల కాలవ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి 8.95 శాతం నుంచి 9 శాతానికి ఎస్‌బీఐ పెంచింది. దీంతో ఎంసీఎల్ఆర్ ఆధారిత లోన్ల ఈఎంఐలు మరింత భారం కానున్నాయి. ఎస్‌బీఐ ఆటో రుణాలు ఒక సంవత్సరం, వ్యక్తిగత రుణాలు 2 సంవత్సరాల ఎంసీఎల్ఆర్‌కు అనుసంధా నించి ఉన్నాయి. ఎంసీఎల్ఆర్ అనేది ప్రామాణిక రుణ రేటు. నిధుల సేకరణకు బ్యాంకులకు అయ్యే వ్యయం, నిర్వహణ వ్యయం, క్యాష్ రిజర్వు రేషియో (సీఆర్ఆర్), కాలపరిమితి, ప్రీమియంలను పరిగణలోకి తీసుకుని ఎంసీఎల్ఆర్‌ను లెక్కిస్తారు. బ్యాంకులు ఎంసీఎల్ఆర్ కంటే తక్కువకు రుణం అందించే అవకాశం ఉండదు. వివిధ కాలపరిమితులకు (ఓవర్ నైట్ నుంచి మూడేళ్ల వరకు) ఎంసీఎల్ఆర్ వేర్వేరుగా ఉంటుంది. ఎస్‌బీఐ ప్రస్తుతం గృహ రుణాలను 'ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండిరగ్ రేట్స్' ఆధారంగా ఇస్తోంది. దీంట్లో మాత్రం ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం ఈ ఈబీఎల్ఆర్ 9.15శాతం ? సీఆర్‌పీ ? బీఎస్‌పీ వద్ద స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం ఎస్‌బీఐ హోంలోన్ వడ్డీరేటు 8.50 శాతం నుంచి 9.65 శాతం మధ్య కొనసాగుతోంది. సిబిల్ స్కోర్ సహా ఇతర అర్హతలను బట్టి ఇది మారుతుంది.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హక్కులకు భంగం

ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు అందించాల్సిన చెక్కులను స్థానిక ఎమ్మెల్యేలను కాదని, కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తున్నారు. హుజూరాబాద్, మహేశ్వరం, అసిఫాబాద్ సహా భారాస ఎమ్మెల్యేలు ఉన్న చాలా నియోజకవర్గాల్లో ఇలాగే జరుగుతోంది. శాసనసభ్యుల హక్కులు, వారికి ప్రోటోకాల్ పరిరక్షణ, గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత శాసనసభాపతిదే అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేల హక్కుల రక్షణ విషయంలో సభాపతి అధికారాలను వినియోగించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. ఈ మేరకు వెంటనే సీఎస్ సహా అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 'మూడుసార్లు మంత్రి, ఐదు సార్లు ఎమ్మెల్యే అయిన మహిళా ప్రజాప్రతినిధికి ఇందిరమ్మ రాజ్యంలో గౌరవం లేదా? ప్రజలు గెలిపించిన నాయకులకు విలువ లేదా?' అని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విస్మరించి.. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, మూడోస్థానానికి పరిమితమైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి అధికార యంత్రాంగం సెల్యూట్ కొట్టడం ఏంటని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాల్లో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించడం లేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిరచిన ఆయన.. ప్రోటోకాల్ విషయంలో ప్రజాప్రతినిధులకు జరుగుతోన్న అవమానం పట్ల స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



# రాజ్యసభలో 20 స్థానాలు ఖాళీ

**మొదటిపేజీ తరువాయి**

వీటిలో మహారాష్ట్ర, అసోం, బీహార్‌లలో 2, హర్యానా, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, తెలంగాణ, త్రిపురలలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని కూటమి అసోం, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపురలలో 7 సీట్లు గెలిచే అవకాశం ఉంది. ఇక మహారాష్ట్రలోనూ రెండు స్థానాలు గెలిచే ఛాన్స్ ఉంది. ఈ ఏడు స్థానాలు, నామినేటెడ్ సభ్యులకు తోడు వైసీపీ మద్దతు ఇస్తే ఎన్డీయే కూటమి బిల్లులను గట్టెక్కించుకోగలుగుతుంది. ప్రస్తుత రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 225గా ఉంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బలం 87గా ఉంది. కాంగ్రెస్‌కు 26, తృణమూల్ కాంగ్రెస్‌కు 13, ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీలకు చెరో 10 మంది చొప్పున రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఇక ఎన్డీయే, ఇండియా కూటములలో లేని బీఆర్ఎస్ వద్ద నలుగురు, పలువురు స్వతంత్రులు ఉన్నారు. ఎన్డీయే పార్టీలైన టీడీపీ, జేడీయూలతో కలిసి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ బలం రాజ్యసభ లోనూ తగ్గింది. నామినేటెడ్ ఎంపీలైన రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేశ్ జెఠ్మలానీల పదవీకాలం శనివారంతో పూర్తయింది. అధికార పార్టీ సలహా మేరకు ఈ నలుగురిని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. ఆ నలుగురు ప్రధాని మోదీ సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. శనివారంతో వీరి పదవీకాలం ముగిసిపోవడంతో రాజ్యసభలో బీజేపీ ఎంపీల సంఖ్యాబలం 86కి పడిపోయింది. పర్యవసానంగా మొత్తం 245 మంది సభ్యులు ఉన్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యాబలం 101కి పడిపోయింది. రాజ్యసభ మెజారిటీ మార్క్ 113 కంటే ఎన్డీయే ఎంపీల సంఖ్య ఇంకా తక్కువగానే ఉంది. ఎగువ సభలో సంఖ్యా బలం తగ్గడంతో అధికార ఎన్డీయే కూటమి బిల్లులను ఆమోదం కోసం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి ఉంటుంది. తమిళనాడులోని అన్నాడీఎంకే, ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్‌సీపీ వంటి పార్టీలను ఆశ్రయించాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వద్ద 11, అన్నాడీఎంకే వద్ద 4 మంది సభ్యులు ఉన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ`జనసేనతో బీజేపీ కలవడంతో వైసీపీ దూరమైనప్పటికీ మళ్లీ ఆ పార్టీని బీజేపీ సంప్రదించాల్సిన పరిస్థితి రావొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా వైసీపీ ఇదే పనిచేసింది. బీజేపీ ప్రభుత్వానికి అనేక బిల్లుల విషయంలో మద్దతు తెలిపింది. కాబట్టి మరోసారి బిల్లుల విషయంలో వైసీపీని బీజేపీ సంప్రదించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బీజేపీ కూడా గతంలో ఇదే విధంగా బీజేపీకి మద్దతు ఇచ్చింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలోనే ఆ పార్టీ ఓడిపోయింది. కాబట్టి ఇప్పుడు బీజేపీకి బీజేడీ సభ్యులు మద్దతు ఇవ్వడం సందేహమేనని చెప్పాలి. బీజేడీ వద్ద 9 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.

# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాల్సిందే

**కరీంనగర్:**

భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాల్లో 43 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ అలవాటు అందరి జీవితంలో భాగం కావాలని కోరారు..ప్రభుత్వం మొక్కలు పంపిణీ చేస్తోంది. ఎన్ని చేసినా ప్రజల సహకారం కావాలి. కాలుష్యం తగ్గి వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే అందరూ దీనిపై దృష్టి సారించాలి. ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలి. ఇది ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల కార్యక్రమంగా, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. భాజపా ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలను కూల్చింది. ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోవాలా? డిసెంబర్ 3 వరకు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే ఆలోచనే లేదు. ప్రభుత్వాన్ని కూల్చుతామని మీరంటుంటే.. నిలబెట్టడానికి వారు వస్తున్నారు. మేం ధర్మం తప్పలేదు.. ప్రభుత్వ సుస్థిరత కోసమే చేరికలు. కులగణనపై మరో రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం' అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. బండి సంజయ్, కేటీఆర్ తీరు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టే ఉందన్నారు. బీజేపీలో చేరాలంటే రాజీనామా చేసి పార్టీలో చేరాలన్న బండి సంజయ్ కు కౌంటర్ ఇచ్చారు పొన్నం. బీజేపీ కూల్చిన ప్రభుత్వాల్లో ఎంత మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చుతామంటే..చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు మంత్రి పొన్నం. తాము ధర్మం తప్పలేదని.. కుల గణనపై రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. డిసెంబర్ 3 వరకు ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్న ఆలోచన తమకు లేదన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామని బీఆర్ఎస్ అంటుంటే....నిలబెట్టడానికి ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ సుస్థిరత కోసమే చేరికలని అన్నారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ కు చెందిన 9 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసింది. మరో ఐదారుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్దంగా ఉన్నారని తెలుస్తోంది.

# తిరుమల ఆర్జిత సేవా టిక్కెట్లు

ఈ టికెట్లు పొందినవారు జులై 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు రుసుము చెల్లించాలని పేర్కొంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను జులై 22న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన అక్టోబర్ నెల కోటాను జులై 22న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. అంగప్రదక్షిణం టోకెన్లను జులై 23 ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు టికెట్లను జులై 23 ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు కలిగిన భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఇస్తోన్న ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్లను జులై 23 మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. అక్టోబర్ నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జులై 24న ఉదయం 10 గంటలకు, గదుల కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. తిరుమల`తిరుపతి శ్రీవారి కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లోనే విడుదల చేయనున్నారు. శ్రీవారి సేవా టికెట్లను వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

# పదేళ్ల పాటు నిరంకుశ పాలన చేసి ఇప్పుడు నీతులా?

**హైదరాబాద్:**



పదేళ్లుగా తెలంగాణలో నిరంకుశ పాలన నడిచిందని.. కేసీఆర్ ఇనుప కంచలు వేసి ప్రగతి భవన్ రానీయకుండా చేశారని తెలంగాణ ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి అన్నారు. బుల్డోజర్లు పెట్టి రేవంత్ రెడ్డి ఇనుపకంచెలు తొలగించారని తెలిపారు. కృత్రిమ ఉద్యమాలను మాజీ సీఎం కేసీఆర్ సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. 30 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ సెంట్రల్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రధాన ప్రాధాన్యతగా ప్రభుత్వం ముందుకెళ్తుందని వివరించారు. గత ప్రభుత్వం ఖజానా పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ఎంతో గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. దీన్ని ఆలోచించాలని అన్నారు. విద్యార్థులు తప్పుడు మాటలు వినద్దొని. తప్పుదోవ పట్టద్దొని చెప్పారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులకు అండగా ఉంటుందని మాటిచ్చారు. నిరుద్యోగ యువకులు కొందరి ప్రోద్బలం వల్ల ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రెచ్చ గొట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని హితవు పలికారు. విద్యార్థుల బలిదానం, త్యాగాలను గుర్తించి తెలంగాణను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చారని గుర్తుచేశారు. సోమవారం తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో చిన్నారెడ్డి పలు కీలక విషయాలు వెల్లడిరచారు. లక్ష 7వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆ రోజు మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని తెలిపారు. వాటిని భర్తీ చేయక ఆయన దిగిపోయే నాటికి చనిపోయే వాటిని కలుపుకుంటే రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. నిరుద్యోగుల పైన ప్రేమ ఉంటే ఉద్యమంలో విద్యార్థుల ప్రాణత్యాగలతో తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే కేసీఆర్ ఉద్యోగాలు నింపి ఉండేవారని.. కాని ఉద్యోగాలు భర్తీ చేయలేదని ప్రశ్నించారు . తెలంగాణలో యూనివర్సిటీల్లో టీచింగ్ స్టాఫ్ లేదని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ట దెబ్బతినేలా కేసీఆర్ సర్కార్ చేసిందని మండి పడ్డారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ వచ్చిందని, పరీక్షలు రాశారని రిజల్ట్స్ కూడా వచ్చాయని తెలిపారు. మెయిన్స్ షెడ్యూల్ కూడా ఇచ్చామని తెలిపారు.శతాబ్ది ఉత్సవాలకు కేసీఆర్‌ను ఉస్మానియాలో యూనివర్సిటీ విద్యార్థులు మాట్లాడనివ్వలేదని గుర్తుచేశారు. ఎన్నికల కంటే ముందు రెండు లక్షల ఉద్యోగాలను ఒక సంవత్సరంలో భర్తీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. పదేళ్లలో 20,000 టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఒక్కటి కూడా గత ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు.. పక్కన ఏపీ రాష్ట్రంలో మూడు డీఎస్సీలు వేశారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాల్లో విద్యార్థులకు బీఆర్ఎస్ సర్కార్ అన్యాయం చేసింది. సర్కార్ రాగానే రేవంత్ రెడ్డి ఉద్యోగాలపై దృష్టి సారించారు. నిరుద్యోగుల కోసం 11 వేల పైచిలుకు పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారు. హాల్ టికెట్లు కూడా విడుదల చేశారు. గత సర్కార్ పదేళ్లలో 5000 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి నిర్వహించలేకపోయింది. ఈ డీఎస్సీతో పాటు మరో డీఎస్సీని 9,000 తో విడుదలకు నోటిఫికేషన్ ఇస్తాం. క్వాలిటీ టీచర్స్ ఎంపిక కోసం రెండు డీఎస్సీలను నిర్వహించాలనుకుంటున్నాం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణను పూర్తిగా దోచుకొని దివాలా తీయించిన బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ మళ్లీ పిల్లల జీవితాలతో ఆడుకునే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ల చేతుల్లో పావులుగా మారొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మళ్లీ విద్యార్థులను నిరుద్యోగులను వాడుకొని వదిలేస్తారు. 30 లక్షల మంది చదువుకున్న నిరుద్యోగులు ఎంప`లాయిమెంట్ పోర్టల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకొని 64 ఐటీఐ సెంటర్లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాం. రూ. 2000 కోట్లు ఐటీఐలకు కేటాయించాం. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కలిపి 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని చిన్నారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఇంటికి పోయి ధర్నా చేయడం సరికాదని విజ్ఞప్తి చేస్తున్నాను. కోచింగ్ సెంటర్ల వాళ్లు కొంతమంది విద్యార్థులను ప్రేరేపించి ఆందోళన చేయిస్తున్నారు. ప్రజావాణిలో దరఖాస్తులకు దరఖాస్తు చేసిన 10 రోజుల్లో ఫలితాలు కూడా వస్తున్నాయి. అవసరమైతే అధికారులను అక్కడికి రప్పిస్తున్నాం. విద్యార్థులు, నిరుద్యోగులు బాధ చెప్పుకోవాలనుకుంటే ప్రజావాణికి వచ్చి బాధ చెప్పుకోమని కోరుతున్నాం.. మీకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయొద్దని కోరుతున్నాను. 1: 100, వాయిదా వేయడం, పరీక్షకు పరీక్షకు మధ్య గ్యాప్ వంటి సమస్యలపై కలిసి మాట్లాడితే బాగుండేది. ఫీజు రియింబర్స్‌మెంట్ మొత్తం కూడా త్వరలోనే విడుదల చేయబోతున్నాం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం లోపాలపై విచారణ

నిర్మాణ లోపాలపై కీలక ప్రశ్నలను చంద్రఘోష్ కమిషన్ వారికి సంధించింది. దీనిపై ఐఏఎస్ అధికారులు వివరణ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులపై తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరు తదితర వివరాలను కమిషన్‌కు వివరించారు. నంతరం ఇప్పటివరకు చెప్పిన వివరాలను అఫిడవిట్ రూపంలో వారం రోజుల్లోగా సమర్పించాలని కమిషన్ ఆదేశించగా.. విచారణకు పూర్తిగా సహకరిస్తామని ఐఏఎస్, మాజీ ఐఏఎస్‌లు చెప్పారు. అయితే తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో మరింత గడువు కావాలని ప్రస్తుత ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు కోరారు. దీంతో ఆగస్టు 5లోపు అఫిడవిట్ సమర్పించాలని కమిషన్ ఆదేశించింది. విచారణకు స్మితా సబర్వాల్, రజత్ కుమార్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, రాహుల్ బొజ్జా, కంచర్ల రఘు ప్రత్యక్షంగా హాజరు కాగా.. ఎస్.కె.జోషి మాత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ సైతం ఇవాళ జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఎదుట హాజరుకానున్నారు.

# డ్రగ్స్ నిందితుల్లో రకుల్ ప్రీత్ సోదరుడు

వీరిలో అమన్ ప్రీత్ సింగ్ సహా ఐదుగురికి పాజిటివ్ గా తేలింది. అమన్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు అని ఈ డ్రగ్స్ కేసు తెలంగాణలో సంచలనం రేపుతోంది. టాలీవుడ్ కు లింక్స్ ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్ గురించి తెలిసినా, ఏమైనా అనుమానం వచ్చినా 8712671111 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి, డ్రగ్స్ లేని సమాజం కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కేసు వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడిరచారు. రాజేంద్రనగర్ డీసీపీ మాట్లాడుతూ.. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, సైబరాబాద్ ఎస్వోటీ, రాజేంద్రనగర్ పరిధిలోని నార్సింగి పోలీసులు ఓ ఫ్లాట్‌పై రైడ్ చేశారు. డ్రగ్స్ కు సంబంధించి మొత్తం ఐదుగుర్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టైన వారిలో ఇద్దరు నైజీరియన్లు, ఇద్దరు ఇక్కడి వారు ఉన్నారని చెప్పారు. నిందితుల వద్ద నుంచి 199 గ్రాముల కొకైన్ సీజ్ చేసినట్లు తెలిపారు. నైజీరియా వాళ్ల పాస్ పోర్ట్ లతో పాటు వారి వద్ద నుంచి రెండు టూవీలర్లు, మొబైల్స్ సీజ్ చేశారు. డ్రగ్స్ రాకెట్ నడిపింది డివైన్ అబుకా సుజి అనే నైజీరియాకు చెందిన వ్యక్తి. ప్రస్తుతం ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. అతడి అనుచరులు ఓనౌహ బెస్సింగ్ అలియాస్ జోనా గోమ్స్ అనే మహిళను అరెస్ట్ చేశారు. దూల్ పేటలో డ్రగ్స్ కేసులోనూ అరెస్టై బెయిల్ మీద విడుదలైనట్లు తెలిపారు. ఫేక్ పాస్ పోర్ట్ తయారు చేసి డ్రగ్స్ తీసుకొచ్చింది ఈమెనె అని పోలీసులు స్పష్టం చేశారు.



# వ్యవసాయాన్ని ఆదుకుంటాం..

**మొదటిపేజీ తరువాయి**

వరంగల్ లో నిర్వహించిన సమావేశంలో రాహుల్ గాంధీ రైతులకు పలు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు. మహిళలకు సంబంధించి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి చర్యలు మొదలుపెట్టామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను అందించనున్నట్లు పేర్కొన్నారు. సాగు కోసం రైతులకు ఒక దఫా పంట సాయాన్ని చెల్లించామని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరి అభిప్రాయాల మేరకు ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేబినెట్ సబ్ కమిటీ రైతుల అభిప్రాయాలను రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటుందని, రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చించి రైతు భరోసా కోసం తీర్మానం చేయనున్నట్లు చెప్పారు. రైతులకు పంట సాయం కోసం ప్రభుత్వం అందించే ప్రతి పైసా ఎక్కడ కూడా దుర్వినియోగం కాకూడదనే రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కట్టే పన్ను లతో ప్రజల సంక్షేమం కోసం పథకాలను అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా రాబోతుందన్నారు. సంపూర్ణంగా ప్రజలు ఏమి చెబితే దాన్నే అమలు చేస్తామన్నారు.తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల ఆలోచనల మేరకు నిర్ణయం తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విషయంలో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశాల్లో ప్రతి రైతు చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని వాటిపై చర్చిస్తామన్నారు. గత ఆరు నెలల క్రితం తమ ప్రభుత్వం ఏర్పడిందని, తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఇందుకోసం విధివిధానాల రూపకల్పన జరుగుతుందన్నారు. రైతుల ఖాతాల్లో 7562 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. రైతుబంధు లో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దేశంతోనే రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు, చిన్న, సన్న కారు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందనే సమావేశాల్లో అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం రాకపోయేదని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోతే బీమా ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్, ఎంపీలు పోరిక బలరాం నాయక్,డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు,కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, దివాకర, ఉమ్మడి జిల్లా రైతులు రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# సర్వేనెంబర్ 548 సముద్రమంతా

- ఫిర్యాదులు వస్తేనే సర్వేలు అంటున్న అధికారులు
- అందినకాడికి నకిలీ రిజిస్ట్రేషన్లు
- ఇష్టారాజ్యంగా పాస్ పుస్తకాలు






**కారేపల్లి, జులై 15 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఎక్కడా లేని పెద్ద ఎత్తున సర్వేనెంబర్ ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలంలో ఉందంటే అతిశయోక్తి కాదు. ఆకాశమంత హద్దులతో ఉన్న ఉసిరికాయలపల్లి రెవిన్యూ లో ఉన్న సర్వేనెంబర్ 548. పెద్ద ఎత్తున ఉన్న సర్వే నెంబరే అక్రమార్కులకు అవధులు లేకుండా ఉన్నాయి. అందిన కాడికి దండుకుంటూ, దొరికిన కాడికి హద్దులు వేసుకుంటూ భూములు లేకుండానే ఆ సర్వే నెంబర్లు పేరుతో పాస్ పుస్తకాలు సంపాదిస్తూ ప్రభుత్వ సొమ్మును కొల్లగొడుతున్నారు కొంతమంది అక్రమార్కులు.

**సర్వే నెంబర్ 548లో సుమారు 7వేల ఎకరాలు...** ఎక్కడా లేని విధంగా సర్వేనెంబర్ 548లో 7000 ఎకరాల వరకు భూమి ఉంది. ఈ భూములు ఇలా ఉంటే పట్టాలు మాత్రం 10 వేల ఎకరాలపైనే ఉండటం విశేషం. ఉన్న భూముల కంటే పట్టా పుస్తకాలు పెద్ద ఎత్తున ఉండటంతో ఈ పట్టాల వ్యవహారం ఎప్పటినుండి నడుస్తుంది..? ఎవరు పట్టాలు చేశారు, అనేది చర్చ నడుస్తుంది.

**కుంభకోణానికి కారకులు ఎవరు.?** భూములు లేకుండా వేల ఎకరాలకు పాస్ పుస్తకాలు సంపాదించి రూ. కోట్లల్లో ప్రభుత్వ సంపాదన కాజేస్తున్న నకిలీలకు పట్టా పాస్ పుస్తకాలు ఎలా వచ్చాయనేది సందిగ్ధత. అసలు ఈ మహా కుంభకోణానికి కారకులు ఎవరనేది తెలిస్తే డొంక లాగితే తీగ కదిలినట్లు మొత్తం బండారం బయటపడుతుంది.

**ఫిర్యాదులు వస్తేనే సర్వేలంటా.!** ప్రభుత్వ సొమ్మును కాపాడాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. ఏడాదికి ఏడాది రైతుబంధు సొమ్ము , ఒక్కో నకిలీ పాస్ పుస్తకం సంపాదించిన వ్యక్తి రూ.వేల నుండి రూ. లక్షల్లో తీసుకుంటున్నారు. ఇంతటి తప్పు జరుగుతున్న అధికారులు మాత్రం ఎందుకు కన్ను వేయడం లేనదేది ప్రశ్నార్థకంగా మారింది.

**ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం : ఎమ్మార్వో సంపత్ కుమార్**

సర్వేనెంబర్ 548లో అవకతవకలపై ప్రస్తుతానికి ఒక్కరు మాత్రమే ఫిర్యాదు చేశారని తెలిపారు. నకిలీ పట్టా పాస్ పుస్తకాలు, భూముల ఆక్రమణ, భూములు లేకుండానే పాస్ పుస్తకాలు సంపాదించిన వారి పేర్లతో బాధితులు నేరుగా తాహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు చేస్తే సర్వేలు చేస్తాం. భూములు లేకుండా పట్టాలు చేసినట్టు అక్రమార్కులు తేలితే రెవెన్యూ చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాక శిక్షలు కూడా ఉంటాయని తెలిపారు..

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి

**నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి**

**కడప:** దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగినా యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని చెప్పడం వల్ల యువతో ఆందోళన నెలకొని ఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ కాలయాపన చేయడం వల్ల ఎందరో యువత ఆశలను దెబ్బతీశారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసిస్తున్నారు. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.



# ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ

**కామారెడ్డి:** ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాల పేరుతో 9ఏళ్లల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీగా సంపాదించారని షబ్బీర్ ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ, కరెంట్, జీతాలు తదితర విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ చేస్తోందని అన్నారు,. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. మిషన్ భగీరథ పెద్ద ఫ్రాడ్ అని తేలిందని అన్నారు. ధరణి ఒక దుర్మార్గమైన సాఫ్ట్‌వేర్ అని కూడా తేలిపోయిందని మండిపడ్డారు. ఏ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. పైపులు, ట్యాంకులు ఉన్నాయి గానీ నీళ్ళు రావడం లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. కరెంట్ కోసం బీఆర్ఎస్ చేసింది ఏంటి అని ప్రశ్నించారు. అప్పుడు చేసి మింగారని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల పేరుతో నిధులు దిర్వినియోగం చేశారని అన్నారు. అయినా బీఆర్ఎస్ నేతలకు అవగాహన రావడం లేదని విమర్శించారు. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్ చేసింది ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 1999 మేనిఫెస్టో లోనే ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పామన్నారు. 'మేము చేసిన పనిని కంటిన్యూ చేస్తూ మేం చేస్తున్నాం అని చెప్తే ఎలా?' అంటూ నిలదీశారు. బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్, హరీష్ పని అయిపోయిందన్నారు. ఎత్తిపోయిన బీఆర్ఎస్ గురించి ఏం మాట్లాడుతాం అంటూ వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయలు దండుకోవడం తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదు అనేది కాంగ్రెస్ పాలసీ అని అన్నారు. అందుకే ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర అస్థి. గనులన్ని సింగరేణికి ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ అండతో ప్రైవేట్ సంస్థలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. ధరణి వల్ల లక్షల మంది తమ భూములపై హక్కులు కోల్పోయారన్నారు. ధరణి వల్ల ప్రజలకు చాలా నష్టం కలిగిందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రజల సంపద ప్రజలకు పంచడానికి కాంగ్రెస్ ప్రబుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలే తమ అజెండా అన్నారు. గతంలో సంపద, వనరులు, స్వేచ్ఛ పాలకులకే పరిమితమయ్యాయని అన్నారు. తాము ఏం చేశామో ప్రజలకు తెలుసన్నారు. తొమ్మిది ఏండ్లలో ఏదో అద్భుతం జరిగినట్టు కేసీఆర్ భ్రమ కల్పిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వనరులను ప్రభుత్వ పెద్దలు దోచేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువత కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. ధరణితో తమ భూములు తమకు కాకుండా చేసారని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని చెప్పుకొచ్చారు. తెలంగాణలో స్వేచ్ఛనే లేకుండ పోయిందన్నారు. భయం భయంగా బతకాల్సిన పరిస్థితి తెలంగాణలో ఉండేదన్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీ ఎమ్మెల్యేల చేతిలోకి పోయిందన్నారు. ఇవన్నీ పోయి ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛగా బతుకుతున్నారని, ఇచ్చిన హామీల అమలుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.



శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 క్రింద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలతో వ్యవహరిస్తున్న కంపెనీగా విలీనమై మరియు నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **13 జులై, 2024న** లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
| --- | --- |
| **1) డి. అనిల్ ప్రసాద్, తండ్రి: శంబు ప్రసాద్,** వయస్సు: 45 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 9-1-34/30/57/2, బాపు నగర్, వార్డు నెం. 9, సర్కిల్-5, లంగర్‌హౌస్, హైదరాబాద్, బి/ఓ. "మెస్సర్స్ ఆర్.డి. అసోసియేట్స్" యజమాని, నెం. 13-6-818/1/ఎ/4/1/6, అంబేద్కర్ నగర్, లంగర్‌హౌస్, హైదరాబాద్, 9603614669, 9848686196. **2) డి. సునీల్ ప్రసాద్, తండ్రి: శంబు ప్రసాద్,** వయస్సు: 44 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 9-1-34/30/57/2, బాపు నగర్, లంగర్‌హౌస్, హైదరాబాద్, 9885902955. **3) కె. రాజేష్ కుమార్, తండ్రి: రాములు,** వయస్సు: 45 సం॥లు, నివాసం: ఇం.నెం. 3-89, నర్సింగి గ్రా॥, సిబిఐటి (వయా), హైదరాబాద్, 8790316895. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. **1,11,47,983/-** (రూపాయలు ఒక కోటి పదకొండు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై మూడు మాత్రమే) |

**స్థిరాస్తి వివరణ: LKDPLTF1209150003 - స్థిరాస్తి వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: శ్రీ అనిల్ ప్రసాద్ తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 29.02.2012, తనఖాపెట్టిన డాక్యుమెంట్ నెం. 1310/2012,** రాజేంద్రనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. రంగారెడ్డి జిల్లా, రాజేంద్ర నగర్ మం॥, హైదర్‌షాకోట్ గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ, సాయి రాం ఎన్‌క్లేవ్ వద్ద సర్వే నెంలు. 8/1, 8/2, 8/3 మరియు 8/5లో 492 చ॥గ॥లు లేదా 411.31 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 25 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ప్లాట్ నెం. 24, **పడమర వైపు:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం వైపు:** 25 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం వైపు:** ప్లాట్ నెం. 26.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఇతర వ్యక్తులు నిషేధించబడినారు.

**ప్రదేశం: రాజేంద్రనగర్**
**తేది: 15.07.2024**
**సం/- అధీకృత అధికారి**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, జులై 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో ఇటీవల మరణించిన చిదురాల వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని వారు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. అనంతరం మృతుడు వెంకటయ్య నేత్రాలను మరొకరికి దానం చేసిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను ప్రశంసించారు. నేత్ర దానం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వెంకటయ్య మృతి చెందిన అతని నేత్రాలు మరొకరికి ఇవ్వడం ద్వారా మరో ఇద్దరికి చూపు రావడం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు యాద సతీష్ న్యాయవాది రావికంటి మధుబాబు చిదురాల వెంకటయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి..పచ్చదనం పెంచాలి

## ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి



**కామారెడ్డి :** వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. వన సంరక్షణలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. పోడు పట్టాలు పొందిన రైతులు తప్పకుండా మొక్కలు పెంచాలన్నారు. ఇలా అయినా కొంత పచ్చదనం దోహదపడగలదన్నారు. అధికారులు, ప్రజాప్ర తినిధులు ఏద్కైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏద్కెనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అన్నారు. ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సంరక్షకుల ఆధ్వర్యంలో మొక్కలను పెంచుతామన్నారు. ముందుగానే ప్రణాళికలు తయారు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తోంది. పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసేలా చూస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతుల్కెన ప్రజలు మొక్కలు నాటే కార్యాక్రమంలో పాల్గొంటే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి.

# ఆభరణాల తరలింపునకు మరో రోజు నిర్ణయం

**భాండాగారానికి పాముల కాపలా అబద్ధం - తోసిపేచ్చిన ప్రత్యేక న్యాయమూర్తి**



పూరీ: ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీక్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్నభాండాగారాన్ని అధికారులు ఆదివారం తెరిచారు. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న వేళ 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామివారికి చెందిన విలువైన వస్తువుల్ని లెక్కించేందుకు 11మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ మాట్లాడారు. మేజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగలగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని తెలిపారు. ఆ 'రహస్య గది' లోపల భాండాగారానికి పాములు కాపలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగిన ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని.. వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపునకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతామూర్తుల ఆభరణాలు, విలువైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి అరవింద పాధ మాట్లా డుతూ.. అవుటర్ ట్రెజరీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణం లోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లు వెల్లడిరచారు. ఇదిలా ఉండగా.. పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ఆదివారంతో ముగియడంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శనులతో కలిసి స్వామి శ్రీ క్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు. ఈ వేడుకనే బహుడా యాత్రగా పేర్కొంటారు. ఇప్పటికే ఈ యాత్ర కొనసాగుతోంది. దాదాపు 8లక్షల మంది భక్తులు పాల్గొంటారనే అంచనాలతో అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**వరంగల్:** గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ విద్యార్థులకు సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై మామూనూర్ పోలీసుల అధ్వర్యంలో బొల్లికుంటలో గల వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అథిదిగా హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందన్నారు. ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా వివిధ అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని హెచ్చరించారు. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందిస్తున్నారు. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని కోరారు. యువత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని అందుకు అనుగుణంగా శ్రమించాలన్నారు.



**IN THE COURT OF THE HONOURABLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA.**

O.S. No. 667 of 2024

Between:-
1. Somayajula srinivas S/O S.D.V.R.K Sharma, Krishna Shama.
2. Yanamandra Lalitha D/o Durga Venkata Rama Krishna Sharma
3. S. Anuradha w/o S.V.R. Shama.
...Plaintiff

**and**

1. 2. The Mandal Revenue Officer, Nerednet Secunderabad. TS.
2. All Concerned
...Defendants

**TO WHOM SOEVER IT MAY CONCERN**

That the Plaintiffs have filed the above suit for Declaration to Declares that the plaintiffs are the Legal heirs of Late Sri Somayajula Durga Venkata Rama Shama and Late Sat. Somayajula Satyavati. and the said case is posted to 26-7-2024, if any person has any objection or any right, may appear before the above Court on 26-7-2024 at 10-30 A.M in person or through Advocate, otherwise the matter will be decided as per Law.

**// BY ORDER OF THE COURT//**
SARDAR AMARPREETH SINGH
Advocate
H. No.8-3-228/129
2nd Floor Rahmath Nagar,
Yousufguda hydarabad.TS
Cell : 9290860173

నినాదం

# సంపాదకీయం

## కాంగ్రెస్‌ను తిడుతూ పోతే ఎలా?

కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ ఇచ్చిన నినాదం బెడిసి కొట్టింది. ఏదో ఒక పార్టీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తూ పాలన సాగించడం ఉత్తమ నాయకుడి లక్షణం కాదు. కాంగ్రెస్‌ను గత పదేళ్లుగా తిట్టి పోస్తూనే ఉన్నారు. ఆ తిట్లే వారికి వరంగా మారాయి. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సంఖ్య వందకు చేరింది. ప్రతిపక్ష హోదా కూడా లేని స్థాయి నుంచి ప్రతిపక్ష హోదాకు వచ్చారు. అలాగే ఇటీవలి ఉప ఎన్నికల్లో కూడా ఇండియా కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుకేసుకుని వాటిని పరిష్కరించకుండా పరజలను మభ్యపెట్టడం వల్ల మోడీ బలహీనం అయ్యారు. అయినా మార్పు కానరావడం లేదు. ఎమర్జెన్సీని రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటించడం కక్షసాధింపు రాజకీయాలకు పరాకాష్ట. ఈ కాలం ప్రజలకు ఇందిర పాలన గురించి పెద్దగా తెలియదు. తెలుసుకునే ఓపిక కూడా లేదు. మోడీ ఏం చేస్తున్నారన్నదే గత పదేళ్లుగా పరిశీలిస్తున్నారు. దేశంలో ప్రధానంగ నిరుద్యోగ సమస్యల విపరీతంగా ఉంది. చదువులు మోయలేని భారంగా మారాయి. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మధ్య తరగతి ప్రజలకు జిఎస్టీ వాతలు తట్టుకోలుకుండా ఉన్నాయి. ప్రబుత్వరంగ సంస్థలను తెగనమ్మడం వల్ల మరింత నిరుద్యోగం పెరుగుతుందన్న ఆందోళన కలుగుతోంది. అగ్నివీర్ పథకంతో నాలుగేళ్లకే ఆర్మీ ఉద్యోగాలు పోతున్నాయి. ఇవన్నీ ప్రధాన సమస్యలు. వీటి గురించి ఎక్కడా మాట్లాడడం లేదు. రాజకీయాలు అదేపనిగా చేయరాదు. ఎన్నికల సమయంలో మాత్రమే వాటిని ఉపయోగించాలి. ఇంకా ఇందిర విధించిన ఎమర్జెన్సీ గురించి చర్చిస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తే..ప్రజలు కూఆ మోడీని పక్కదారి పట్టించడం ఎలా అన్నది ఆలోచిస్తారు. పెరుగుతున్న జనాభాను తగ్గించడం, ధరలను తగ్గించడం, జిఎస్టీని తగ్గించడం, ఉద్యోగాలు పెంచడం లక్ష్యంగా పనిచేయకుంటే భారత్ మరింత అథఃపాతాళానికి విసిరి వేయబడడం ఖాయం. ఈ సమస్యలపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలి. పరిష్కారాలు కనుగొనాలి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ పదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. అయితే అవినీతి మరక అంటకుండా దేశాన్ని పాలించామని చెప్పుకుంటున్నా..కార్పోరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న తీరుపై సర్వత్రా విమర్శలు ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెర తీసారు. తనవైపు వేలెత్తి చూపే అవకాశం లేకుండా తొలినాళ్లలో పాలన సాగించిన మోదీ ఇప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్న తీరు సరికాదు. పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. ప్రధానంగా నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. తాజాగా 2వేల నోట్ల రద్దు కూడా ఇదే కోవలోకి వస్తుంది. ప్రధానంగా ధరల పెరుగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. రైతులు ఆందోళ చేస్తున్నా వ్యవసాయాన్ని బలోపేతం చేసే చర్యలు కానరావడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతుత్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడిరది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టు కోలేం. అలాగే గతంలో మీరు చేయలేదా అని ఎదురుదాడి చేయడం ఇటీవల అలవాటయ్యింది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ, షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడా లన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టి పోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనపైకి ఇంటెలిజెన్స్ బ్యూరో వంటి సంస్థలను ప్రయోగించి నానా ఇబ్బందులు పెట్టారు. సీబీఐ ద్వారా విచారణలు జరిపించారు. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగిస్తున్నారు. పార్టీ ఫిరాయింపు లను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది.ఇప్పుడు అదే పంథాను మోడీ నేతృత్వంలోని బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేక పోతోంది. ఈ పరిస్థితి మారాలి. దేశం కోసం కష్టపడతానంటున్న మోడీ ప్రధాన సమస్యలను పట్టించుకోవాలి. తాను నిర్మించుకున్న కోటనుంచి బయటకు రావాలి. ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలి. ప్రజల కోసం పనిచేయడం అలవాటు చేసుకోవాలి. సామాన్యులు, మధ్య తరగతి ప్రజల బతుకులు దుర్భరంగా మారినవేళ వారిని కష్టాల కొలిమి నుంచి బయటపడేసే మార్గాలను ఆలోచన చేయాలి. అప్పుడే మోడీకి ఆదరణ వస్తుంది.

# విభజన సమస్యల పీటముడి విప్పుకోనుందా..!

★ఇన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలు "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్లుగా ఉంది..

★కేంద్రం,ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ కోణంలో కాలయాపన చేశారని విశ్లేషకులు భావన..

★ప్రయత్న లోపం ఇరు రాష్ట్రాలకు శాపం.

★నూతన రాష్ట్ర ప్రభుత్వాలు చేసే విభజన సమస్యల పరిష్కార ప్రయత్నం ఫలించాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యలు దశాబ్దం కాలం గడిచిపోయిన పరిష్కరించబడకుండా "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఈ గడిచిన కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కారం కన్నా రాజకీయ ప్రయోజనాలు,వ్యక్తిగత ప్రతిష్టకి ప్రాముఖ్యతనిస్తూ స్వప్రయోజనాలను మాత్రం నెరవేర్చుకున్నట్లు రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. అదే విధంగా కేంద్రంలోని అధికార బిజెపి పార్టీ కూడా తెలుగు ప్రజల శ్రేయస్సు, ప్రయోజనం కోసం విభజన ఒప్పంద నిర్ణయాలను పరిష్కరించుటకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేసిన దాఖలాలు తక్కువే. రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడినప్పుడల్లా పరిష్కార కమిటీలు వేస్తామని హడావుడి చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చింది. అదే వేళ కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను వారు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ అధికార బిజెపి పార్టీని విస్తృత పరుచుకోవాలనే దానిలో ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో చూపలేకపోయిందని మేధావులు భావిస్తున్నారు. ఇలా రాజకీయ పార్టీల, అధినాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం అసలు సమస్యలన పరిష్కరించలేదు. వాస్తవంగా ఎప్పుడో పరిష్కారం చేసుకోవలసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యలు జాప్యం జరిగింది. దీని మూలంగా రెండు తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. తద్వారా ప్రయోజనాలు "అందని ద్రాక్ష గానే" ఊరిస్తున్నాయి. విభజన జరిగినా తొలినాళ్లలోనే ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి రావడం ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం జరిగింది. రెండు రాష్ట్రాల్లో నూతన ప్రభుత్వాలు కావడంతో ఆనాటి ఉద్యమ భావోద్వేగాలు, నిధుల కొరత లాంటి సమస్యలతో పరిష్కారం పై దృష్టి పెట్టలేకపోవచ్చు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్లోని రాజకీయ ప్రతిష్టంభనతో నేటికీ రాజధాని లేదు, ప్రధాన కార్యాలయాలు లేవు. ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు ఆ తర్వాత కాలంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం,మరియు తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీ కె సి ఆర్ నే ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. కానీ విభజన సమస్యలపై "ఒక్క అడుగు ముందుకేస్తే– మూడు అడుగులు వెనక్కి "అన్నట్లుగానే కాలం గడిచిపోయింది. ఈ సమస్యలు పరిష్కరించుకోలేనివా? అంటే చర్చల ద్వారా అనేక అంతర్జాతీయ సమస్యలే పరిష్కరించుకున్న అనుభవాలు ఎన్నో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల్లో గాని కేంద్ర ప్రభుత్వంలో గాని విభజన సమస్యలను పరిష్కరించుకోవాలనే చిత్తశుద్ధి, ఇచ్చిపుచ్చుకునే ధోరణులు లేకపోవడమే కారణం. తెలుగు ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టినంత తీవ్రంగా ఉమ్మడి సమస్యల పరిష్కారాలకు చర్చలు జరగలేదనేది కాదన లేని వాస్తవం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 9వ,10వ షెడ్యూళ్లల్లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ, వీటిలో ప్రధానమైనది కృష్ణా నదీ జలాల వివాదం ఇది చాలా కాలంగా నడుస్తుంది. అసలు కృష్ణానది జలాల్లో రెండు రాష్ట్రాల వాటాను అటు కేంద్రంగానే,సంబంధిత ట్రిబ్యునల్ గాని తేల్చలేకపోయారు. ఇదొక్కటే కాదు? భద్రాచలం విలీన గ్రామాల వివాదం విభజన జరిగిన రోజుల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం సమీపాన గల ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్లో విలీనం చేశారు. దీనిపై తెలంగాణ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. వీటితోపాటు విభజన జరిగిన నాటికీ ఉన్న ఉమ్మడి రాష్ట్రంలోని ఆస్తుల పంపకం సరిగా జరగలేదని వాదనలు ఉన్నాయి.అలాగే విద్యుత్ బకాయి అంశం కూడా ఉంది.దీనికి ప్రధాన కారణం ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే.

మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్లో టిడిపి పార్టీ అధికారంలో రావడం,చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం జరిగింది. ఇరువురు పూర్వం రాజకీయ జీవితంలో" గురు శిష్య బంధం" వంటిదని విశ్లేషకులు అంటున్నారు. మీరు ముఖ్యమంత్రి స్థాయిలో విభజన సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా..ఆ దశగా కలిసి చర్చలకు హైదరాబాదులో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెండు కమిటీలను ఏర్పాటు చేశారు. ఒకటి అధికారుల కమిటి, రెండవది మంత్రుల స్థాయిలో కమిటీలను ఏర్పరిచారు. ఎప్పుడో జరగాల్సిన పని నేడు జరగడం శుభపరిణామంగా భావించాలి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 9వ,10వ షెడ్యూల్లో అంశాలను ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించారు. ముందుగా ఉన్నతస్థాయి అధికారుల కమిటీలో ఇరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో కలిసి ముగ్గురు ఉన్నతాధికారులు ఉంటారు. వీరు వారి పరిధిలోని సమస్యల పరిష్కారానికి రెండు వారాల్లో సమావేశం జరుపుతారు. చాలావరకు వీరి పరిధిలోని సమస్యలు ఈ కమిటీ పరిష్కరించగలరని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆశిస్తున్నాయి. ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధానమైన కృష్ణానది జలాలతో పాటు, ప్రధాన సమస్యలు చర్చించినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఇంతకాలం నిర్లక్ష్యం, రాజకీయ గ్రహణం వీడి ముందడుగు పడటం అభినందనీయం. గత ప్రభుత్వాల వలె తప్పిదాలు పునరావృతం కారాదు. ఎంత పెద్ద సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చనే చిత్తశుద్ధితో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యవహరించి కేంద్ర ప్రభుత్వం కూడా స్వార్థ రాజకీయ ప్రయోజనాల దృష్టిలో ఈ విభజన సమస్యలను చూడకుండా,ఇన్నాళ్లు పీటముడిగా మారిన తీరును చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి.తెలుగు ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వాలు సృహుద్భావ వాతావరణంలో ఐక్యతను,స్ఫూర్తిని చిత్తశుద్ధిని చాటాలి.అప్పుడే రెండు రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేర్చిన వారుగా చరిత్రలో మిగిలిపోతారని భావిస్తూ బాధ్యతాయుతంగా పరిష్కరించండి..

మేకిరి దామోదర్,
సోషల్ ఎనలిస్ట్, వరంగల్
ఫోన్:957366650



## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం

### అక్రమ తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్

### ఆగస్ట్ 2 వరకు విచారణ వాయిదా

న్యూఢిల్లీ:
ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ మీడియాలోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పునఃపరిశీలించి ఆధారాలతో వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరపు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6 వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు 6 వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ వోకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. ఆగస్టు 2 కల్లా ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలకు సంబంధించి పిటిషన్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. జస్టిస్ అభయ్ ఒకా ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. తదుపరి విచారణను ఆగస్టు 2కు ఉన్నతన్యాయస్థానం వాయిదా వేసింది. ఏపీలో ప్రభుత్వం మారిందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది హుజెఫా అహ్మదీ... సుప్రీంకోర్టుకు తెలిపారు. గత అధికారులు ఇసుక తవ్వకాల్లో పెద్దగా ఉల్లంఘనలు జరగలేదని నివేదిక ఇచ్చారన్నారు. అదే సమయంలో మీడియాలో అందుకు విరుద్ధంగా ప్రసారాలు వచ్చాయని.. అందువల్ల రెండిటినీ పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సమయం కోరిందని కోర్టుకు తెలిపారు. నివేదికతో పాటు ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో 7 జిల్లాల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై తనిఖీలు పూర్తి చేసామని, మరో ఆరు జిల్లాల్లో తనిఖీలు చేయాల్సి ఉందని సుప్రీంకోర్టుకు కేంద్ర పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలిపారు. మరో ఆరు జిల్లాల్లో సర్వే పూర్తి చేసేందుకు ఆరు వారాల సమయం ఇవ్వాలని కోరారు. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై కేంద్ర పర్యావరణ శాఖ మధ్యంతర నివేదిక ఫైల్ చేసింది. ఏపీలో ఇసుక అక్రమాలపై పూర్తి స్థాయి నివేదిక ఫైల్ చేస్తామని సుప్రీంకోర్టుకు పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలియజేశారు. ఈ క్రమంలో ఏపీలో ఇసుక అక్రమాలపై విచారణను సుప్రీం ధర్మాసనం ఆగస్టు 2కు వాయిదా వేసింది. కాగా... ఏపీలో ఇసుక అక్రమాలపై గతంలో కూడా సుప్రీం సీరియస్ అయిన విషయం తెలిసిందే. ప్రతి ఇసుక రీచ్‌ను సందర్శించి అక్కడ జరిగిన అక్రమాలపై నివేదిక ఇవ్వాలని కేంద్ర కమిటీకి సుప్రీం ఆదేశించింది. ఇసుక అక్రమాలను ఖరారు చేసి గతంలో జేపీ వెంచర్స్‌కు గ్రీన్ ట్రిబ్యునల్ భారీ జరిమానా విధించిన సంగతి విధితమే.

## ఉప్పొంగుతున్న హుస్సేన్‌సాగర్

### ఒక్కరోజు వర్షానికే నిండుకుండలా సాగరం

### మరో ఐదు రోజులపాటు భారీ వర్ష హెచ్చరిక

హైదరాబాద్ :
ఆదివారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హుస్సేన్‌సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటి మట్టం 513 అడుగులు దాటింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు మొత్తం హుస్సేన్‌సాగర్‌లో చేరుతోంది. కూకట్‌పల్లి, బంజార, బుల్కాపూర్ నాలాల నుంచి భారీగా వరద వస్తోంది. హుస్సేన్ సాగర్ 2 గేట్లు ఎత్తి వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నీటిమట్టం పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలన చేశారు. మళ్లీ రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే నేపథ్యంలో ముంపునకు గురయ్యే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలనూ జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. నేటి నుంచి ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడిరచారు. నైరుతి రుతుపవనాలు బలపడటానికి తోడు.. అల్ప పీడన ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాలు ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు అంటే జులై 18 వరకు ఈ వర్షాలు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని కొన్ని జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలకు తోడు ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది. ఏపీకి భారీ వర్షసూచన చేసింది వాతావరణశాఖ. రాష్ట్రంలో అల్లూరి సీతరామరాజు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను అమరావతి వాతావరణ శాఖ జారీ చేసింది. ఇక ఏపీలో మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు కోస్తా జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అలాగే, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 30`40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. తెలంగాణాకు భారీ వర్ష సూచన తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా పశ్చిమ, నైరుతి దిశల నుండి ఎక్కువ స్థాయిలో గాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బలమైన నైరుతి రుతుపవనాలకు తోడు.. సముద్ర మట్టానికి 3.1కి.మీ. నుంచి 7.6 కి.మీ. మధ్యలో ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ చెప్పింది. రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

# సచివాలయ ముట్టడికి యత్నించిన బిసి జనసభ

### సచివాయంలోకి చొచ్చుకుని పోయే యత్నం

### రాజారాం యాదవ్ తదితరుల అరెస్ట్

### అరెస్టులను ఖండించిన కెటిఆర్

హైదరాబాద్ :
తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళన కారులను అరెస్ట్ చేసి డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా బీసీ జనసభ కార్యకర్తలు సచివాలయంలోకి చొచ్చుకెల్లేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో నిరుద్యోగలు, జనసభ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బీసీ జనసభ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో డీఎస్సీని వాయిదా వేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదావేయక పోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్`1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సెక్రెటేరియట్ పోలీసుల వలయంలోకి వెళ్లింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద భారీగా పోలీసులును మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుపకంచెలు, వాటర్ క్యానన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి సచివాలయ ముట్టడికి తరలివస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. ఇదిలావుంటే నిరుద్యోగ యువకులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం దుర్మార్గ పూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వారి సమస్యలను సానుకూల ధృకృథంతో నెరవేర్చాల్సింది పోయి నిర్బంధం పెడతూ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల డిమాండ్ల కోసం సెక్రటేరియేట్ ముట్టడికి ప్రయత్నించిన రాజారాం యాదవ్ సహా ఇతర విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయటాన్ని కేటీఆర్ ఖండిరచారు. రాజారాం యాదవ్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని నమ్మబలికిన సర్కార్ ఇప్పుడు వారిని గాలికి వదిలేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావటం, శాంతియుతంగా ఆందోళన చేయటం కూడా ఈ ప్రజాపాలన నిషేధమా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం అణిచివేత ధోరణిని సాగిస్తుందని ఇది ఎంత మాత్రం మంచిది కాదని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన రాజారాం యాదవ్ సహా మిగతా విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ వారిని ఇప్పుడు పట్టించుకోవటం మానేసిందని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించకుంటే ఏ నిరుద్యోగులను రెచ్చగొట్టి గద్దెనెక్కారో ఇప్పుడు వాళ్లే ఈ ప్రభుత్వం పతనానికి కారణమవుతారన్నారు. నిరుద్యోగ డిమాండ్లను పరిశీలించకుండా ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి అవలంభిస్తే తప్పకుండా బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.



## జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

**-టీచర్ అండ్ హెల్పర్స్, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**




**చేవెళ్ల జులై 15(నినాదం న్యూస్):**
తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 10కి వ్యతిరేకంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు తీవ్ర అన్యాయం చేస్తూ జీవో నెంబర్ 10 తీసుకువచ్చారని అన్నారు అతి తక్కువ పరిహారం ఇచ్చి పరిహారం ఇంటికి పంపాలని యోచిస్తుందని అన్నారు జీవో నెంబర్ 10 ని రద్దు చేయాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు ఇచ్చే విధంగా కొత్త జీవో జారీ చేయాలి చివరి నెల జీవితంలో సగం జీతం పెన్షన్ గా ఐసిడిఎస్ నుండి ఇవ్వాలి వాలంటరీ రిటైర్మెంట్ స్కీం ఏర్పాటు చేయాలి ముఖ్యమంత్రి గారు అంగన్వాడీలకు ఇస్తానన్న 18 వేల వేతనం ఇవ్వాలి సమ్మె కాలంలోని హామీలు అమలు చేయాలి ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఉమారాణి సుజాత చంద్రకళ యాదమ్మ పుష్ప పాల్గొన్నారు.

## ప్రాణవాయువుకు పచ్చదనం

**-మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



**కాప్రా /జవహర్ నగర్, జులై 15: నినాదం న్యూస్:**
ప్రాణవాయువుకు పచ్చదనం తోడని పర్యావరణాన్ని కాపాడి స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పిద్దామని, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మేయర్ శాంతికోటేష్ గౌడ్ అన్నారు.సోమవారం జవహర్ నగర్ కార్పొరేషన్ లో వన మహోత్సవం కార్యక్రమం పురస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేయర్ శాంతి హాజరై మాట్లాడుతూ కార్పొరేషన్ లో ఎక్కడ చూసిన పచ్చని చెట్లతో ఆహ్లాదాన్ని పంచాలని, జవహర్ నగర్‌ను హరితనగరంలా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతరం డ్రై డే కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి , ఆర్వో ప్రభాకర్ యాదవ్, కార్పొరేటర్లు నవీన్ కుమార్, శ్రీనివాసరెడ్డి, రాంచందర్, పల్లపు రవి, పాఠశాల ప్రిన్సిపల్ అజామోహినుద్దీన్, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, డాక్టర్ శుష్మ, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్‌అలీ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 84 ఫిర్యాదులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 15 నినాదం న్యూస్:**
ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు, సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణికార్యక్రమంలో ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, భూ సర్వే తదితర అంశాలకు సంబంధించి 84 ఫిర్యాదులు వచ్చాయని,అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ట్రిని కలెక్టర్ ఉమా హారతి, ఆర్డీఓ వాసు చంద్ర,వివిధ శాఖ ల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మాత ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**కాప్రా జులై 15, నినాదం న్యూస్ :**
మల్లాపూర్ డివిజన్‌లోని గోకుల్ నగర్‌లో శ్రీ మాతా దేవాలయం నూతన కమిటీ సభ్యులతో సోమవారం ఉదయం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు.టీ . మల్కయ్య. కోశాధికారి మాటూరి శ్రీరంగ లు ప్రమాణ స్వీకారం చేయించారు, ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ ముందుండాలని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంక్షేమ సంఘం నాయకులు నూతన కమిటీ కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు కంకణాల రాజు, ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణారెడ్డి, మాట్లాడుతూ అమ్మవారి దివ్యాశీస్సులతో. బోనాల పండుగను వైభవంగా నిర్వహిస్తామని. అమ్మవారి కి సామూహిక కుంకుమార్చన. సత్యనారాయణ స్వామి వ్రతాలు. భక్తుల సంఖ్య పెంచే దిశగా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు , ఇందుకు నూతన ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ప్రజలంతా సహకరించవలసిందిగా కోరారు, శ్రీ మాత నూతనకమిటీ,కంకణాల రాజు అధ్యక్షులు, ఎ,కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి, వి ఎస్ ఎన్, రెడ్డి కోశాధికారి, ఉపాధ్యక్షులు గా ఆసిరెడ్డి వెంకట రెడ్డి, మారాబిక్షపతి,సహాయ కార్యదర్శులు గా దేవ్ కుమార్, మధుకర్ రెడ్డి,ప్రచార కార్యదర్శులు సామల వెంకటేష్, యాదిరెడ్డి,ప్రసాద్,అభివృద్ధి కమిటీ వీరబాబు,రామచందర్,డి, లావణ్య శ్రీనివాస్, పావనీ వెంకట్ రెడ్డి,,నల్లూరి శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేసారు.

## జీవో నెంబర్ 10ని రద్దు చేసి

# బెన్ఫిట్స్ పెన్షన్ తెలంగాణ టీచర్ వెల్ఫేర్ సమస్యలు పరిష్కరించాలి



**శేరిలింగంపల్లి (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో టీచర్స్ వెల్ఫేర్ సమస్యలు పరిష్కారము మరియు అలాగే జీవో నెంబర్ 10 నీ రద్దు చేయాలి రిటైర్మెంట్ బెన్ఫిట్స్ పెన్షన్ పెంచుతూ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోలు ఇవ్వాలి పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలి 24 రోజుల సమ్మె సందర్భంగా సమ్మె హామీలన్నీటిని అమలు చేయాలి అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత కూడా పాల్గొన్నారు కార్యదర్శి కవిత మాట్లాడుతూ మా జీవో నెంబర్దుతూ ఆనాటి %దీ=ా% ప్రభుత్వంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు 24 రోజుల్లో నిరవధిక సమ్మె చేశారు ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ తొ చర్చలు జరిగాయి హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇప్పుడొస్తున్న జీవితంలో సగభాగం పెన్షన్ ఇవ్వాలని టిఏడీఏలు ఆన్లైన్ యాప్ లన్నిటిని తీసేసి ఒకటే యాప్ ఉండే విధంగా ప్రమాద బీమా రెండు లక్షలు డిమాండ్ అన్నిటిని ఒప్పుకొని ఆనాటి ప్రభుత్వం సమ్మె విరమించండి అని చెప్పడం జరిగింది అక్టోబర్ 4న2023న సమ్మె ని విరమించడం జరిగింది. మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి మరియు అ ది. కా ౦ ు ల క ు య ు ా ని య ు న్ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చాము అనేక ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో చేసాము ఇప్పుదున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా చేస్తూ అప్గ్రేడ్ చేస్తూ జియోని విడుదల చేయడం జరిగింది అంగం రిటైర్మెంట్ టీచర్ కి లక్ష రూపాయలు ఆయాకు 50 వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ మాత్రమే ఇస్తామని చెప్పి గత ప్రభుత్వ హామీలను దొంగలతో కి వీటిని ఇంత మంచి చెప్పడం జరిగింది కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో రాకముందు మేనిఫెస్టోలో 18 వేల రూపాయలు వేతనాలు పెంచుతామని పిఎఫ్ ఎస్ సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వాల హామీలు నెరవేర్చకపోగా వ్యతిరేక విధానాలను వేగవంతం చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి కవిత గ సిఐటియు జిల్లా నాయకులు సి శోభన్ శేర్లింగంపల్లి సిఐటి కార్యదర్శి కొంగరి కృష్ణ మరియు టీచర్లు సువర్ణ ప్రవీణ జనప్రియ లక్ష్మి ప్రవీణ లక్ష్మీకాంతం కావేరి సురేఖ పవిత్ర సునీత రూపా శ్రీలత రాణి టీచర్లు పాల్గొన్నారు

## అంగన్వాడీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి

**కోడంగల్ జులై 15 నినాదం న్యూస్:**
అంగన్వాడీ సిబ్బంది కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని సోమవారం కోడంగల్ పట్టణం లోని కాడా కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జిఓ నెంబర్10ను రద్దు చేయాలని, రిటైర్మెంట్ సమయంలో టీచర్లకు 2లక్షల రూపాయలు, హెల్పర్లకు 1లక్ష రూపాయల తోపాటు విఆర్ ఎస్ కల్పించాలని వారు కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు తమకు అనేక హామీలు ఇచ్చిందని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో సైతం పొందుపరిచారని, ఇప్పుడు అవేవీ అమలు చేయకుండా జిఓ 10 ని తీసుకువచ్చి వయస్సు దాటిన వారిని ఎలాంటి బెనిఫిట్స్ అందించకుండా జులై 1 నుండి ఇంటికి పంపిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని వారు వాపోయారు. అనంతరం కాడా అధికారి వెంకట్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో



సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, నారాయణ పేట జిల్లా నాయకులు బి.జోషీ, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి శశికళ, నరసింగమ్మ, పద్మ, అనురాధ, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 15 నినాదం న్యూస్:** సోమవారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఇల్లు ముట్టడించిన అంగన్వాడీలు, 45 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్షలు, జీవితంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కనీస వేతనాలజీవో పెన్షన్స్ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ జియో విడుదల చేసి అమలు చేయాలని, మహిళల పట్ల చిత్తశుద్ధి కలుగజేసుకోవాలని వారు డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా స్పీకర్ ఇంటిని ముట్టడించడం జరిగిందని, న్యాయమైన డిమాండ్ లు అమలు చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీలకు మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, అంగన్వాడీలు విజయలక్ష్మి, సంతోష, సునీత, అండాలు, భారతి, ఇందిరా, సుజాత, లక్ష్మీ, స్వరూప,



నాగమణి, విజయ, సంతోష, సులోచన, శివలీల, అంగన్వాడీలు, ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

**అల్వాల్, జులై 15 (నినాదం న్యూస్):**
అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి లో భాగంగా ఫిర్యాదులు తీసుకున్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. పలు అంశాలపై ముఖ్యంగా కుక్కల బెడద నుండి కాపాడాలని, డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాల నుండి కాపాడాలని, రోడ్లు డ్రైనేజీ పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాథుడు లేదని ఆయనకు విన్నవించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు డిసి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కాలనీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని కుక్కల నుంచి అల్వాల్ ప్రజలను విముక్తి కల్పించాలని జేఏసీ చైర్మన్ సురేందర్ రెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తుర్కపల్లి బాక్సింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని,, లక్ష్మమ్మ కాలనీ ,డ్యూ డ్రాప్ కాలనీ ,బ్లూ బర్డ్స్ కాలనీలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్, నిమ్మ కృష్ణారెడ్డి, శేఖర్, అజయ్ రెడ్డి ,మాచర్ల శ్రీనివాస్, రాజిరెడ్డి ,వినయ్ శంకర్, ఉదయ్ ప్రకాష్, గోపి ,ప్రదీప్, కరుణ



శ్రీ ,సుజాత మోయి, అనురాధ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ టీకా శిక్షణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 15 నినాదం న్యూస్:**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ అధ్యక్షతన 22 %ూఎజ% ల పరిధిలోని డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి మెదడు వాపు వ్యాధి నివారణకు ఇచ్చే జేఈ టీకా శిక్షణ కార్యక్రమం జరిగినది. జేఈ వాక్సినేషన్ కార్యక్రమం రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి మరియు వికారాబాద్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా జరుగుచున్నదని ఈ కార్యక్రమంలో 6 నుండి 15 సంవత్సరాల వయసులోపు పిల్లలకు పాఠశాలల యందు %జీఉ% టీకా వేస్తారని. 9 నెలల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో వేస్తారని ఈ శిక్షణ అనంతరం %ూఎజ% వైద్యులు, పారామెడికల్ సిబ్బంది వారి పరిధిలో ఉన్న 15సంవత్సరాల లోపు పిల్లల సంఖ్యను నిర్ధారించుకొని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని. ఈ %జీఉ% వ్యాక్సినేషన్ కార్యక్రమం ఈనెల 25న జిల్లాలో ప్రారంభించబడుతుందని %ఔనూ% కన్సల్టెంట్ డాక్టర్ మురారి, జేఈ



వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యత మరియు చేసుకోవలసిన ఏర్పాట్ల గురించి సిబ్బందికి శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు, 22 %ూఎజ%ల పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

**చేవెళ్ల జులై 15(నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం,అంతారం గ్రామ పరిధిలోని 185 సర్వే నెంబర్ లో కొనసాగుతున్న మైనింగ్ ని వెంటనే నిలిపివేయాలని చేవెళ్ల ఆర్డీఓ సాయిరాం కి అఖిల భారత రైతు కులి సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్,మల్లేష్ మాట్లాడుతూ 100 ఎకరాల విస్తీర్ణం లో గల గుట్టను ఇప్పటికే నీలమట్టం చేశారని మైనింగ్ వాళ్లు కనీస సంపద కోసం లోతు ఎక్కువగా తవ్వడం వల్ల చెత్తాచెదారం నేల లోకి చేరడంతో భూమి లోపల ఉన్న కొన్ని పదార్థాలను తొలగించడం వల్ల నేల ఉత్పాదకసామెత మొక్కల భూగర్భ జలాల నాణ్యతను తగ్గించే పరిస్థితులు ఏర్పడవచ్చు అని అన్నారు. దీనివల్ల నేల కాలుష్యం ఏర్పడి భవిష్యత్తులో అంతారం గ్రామ ప్రజల మనుగడ పై తీవ్ర ప్రభావం చూపుతుందని గనుల తవ్వకం ఉపరితల భూగర్భ సారవంతమైన ఏ -దీక్షక్రం, ది-దీక్షక్రం, అను రెండు పొరలు తగ్గిపోవడం వల్ల వృక్ష సంపదపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. నేలలోని వివిధ రకాల సూక్ష్మజీవులు మానవునికి సంక్రమించి ధనురాత్వం, కలరా, టైఫాయిడ్, వంటి వ్యాధులు వస్తాయని రేడియోధార్మిక ప్రదర్శన పదార్థాలను శోషించుకున్న వృక్ష జంతుజాలాన్ని మానవుడు



ఆహారంగా తీసుకుంటే అది ఆ సాధారణ లక్షణాలకు దారితీసి ఎముకల్లో, కణజాలల్లో నిక్షిప్తం కావడం వల్ల ఎముకలు తెలుసుగా మారుతాయని తెలిపారు.అంతారం గ్రామ ప్రజల భవిష్యత్తు దృష్ట్యా పర్యావరణాన్ని కపాడడం కోసం మైనింగ్ అనుమతులు రద్దుచేసి దానిని పూర్తిగా ఇక్కడి నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. లేకుంటే అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, పిడిఎస్ యు నాయకులు రాజేష్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**మహేశ్వరం, జులై 15 (నినాదం న్యూస్) :**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజక వర్గం తలకొండపల్లి మండలంలోని జంగా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కల్వకోలు జంగయ్య కుమారుడు కల్వకోలు మహేష్ మృతి చెందిన విషయాన్ని ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి రూ. 3 వేలు సహాయము అందజేశారు మరియు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ రూ. 2 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, మోహన్ రెడ్డి, మీసాల మధు,పసుల మల్లేష్, పబ్బతి మల్లేష్, మీసాల మహేష్, లక్ష్మయ్య, మల్లయ్య, పెంటయ్య, శ్రీను, నరసింహ స్నేహితులు బంధువులు పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇదేనా!- ప్రజా"పాలనా"?

**-నిరుద్యోగులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**-అరెస్టు చేయడం సరికాదు**

**-పోలీసు స్టేషన్లో కోట్ల మైపాల్**



**కోడంగల్ జులై 15 నినాదం న్యూస్:**
డిఎస్సీ వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ధర్నా కు పిలుపునివ్వడంతో కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని పలువురు నిరుద్యోగ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. తెల్లవారక ముందే ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న యువకులను తమ వాహనాల్లో ఎక్కించుకుని, బలవంతంగా పోలీసులు స్టేషన్ కు తీసుకెళ్లి నట్లు నిరుద్యోగులు పేర్కొన్నారు. ఈసందర్భంగా దౌల్తాబాద్ మండల మాజీ జడ్పీటీసీ కోట్ల మైపాల్ ను సైతం ఇంట్లో నుంచి తీసుకెళ్లి పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు పోలీసులు. కోట్ల మైపాల్ మాట్లాడుతూ, ప్రశ్నించడమే నేరమా?ఇదేనా ప్రజాపాలనా?అంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిఎస్సీ వాయిదా వేయమని నిరుద్యోగులు అడుగుతుంటే,నిరుద్యోగులపై లాటీ ఛార్జీలు చేయడం, అరెస్టు చేయడం సరికాదన్నారు. ప్రజాపాలనలో ప్రజాసమస్యలు వినాలని, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని హితువు పలికారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి గ్రామస్థుల వీడ్కోలు



**కోడంగల్ జులై 15 నినాదం న్యూస్:**
కోడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన పూర్ణిమ మరోచోటకు బదిలీ కావడంతో గ్రామస్థులు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. పూర్ణిమ పుస్తక పాఠాలు మాత్రమే కాకుండా సంస్కారం, నీతి, నైతిక విలువలు నేర్పిందనీ, చాలా మంది విద్యార్థులను గురుకుల పాఠశాల కు ఎంపికవ్వడానికి ప్రోత్సహించిందనీ ఈసందర్భంగా యువకులు గుర్తు చేశారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక మహిళలకు డెంగ్యూ, మలేరియా నియంత్రణపై అవగాహన

**అల్వాల్, జులై 15 (నినాదం న్యూస్):**
అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ఎంటమాలజీ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ ఆధ్వర్యంలో, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ శానిటేషన్ మెడికల్ ఆఫీసర్, ఎస్ ఎస్ పర్యవేక్షణలో స్వయం సహాయక బృందాల మహిళా గ్రూపులకు ఈ వర్షాకాలంలో దోమల ద్వారా వచ్చే డెంగ్యూ మలేరియా మరియు చికెన్ గున్యా వంటి వ్యాధులను ఏ విధంగా అరికట్టాలి అనే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో 80 మంది కి పైగా మహిళలు పాల్గొనడం జరిగింది. యు.సి.డిసిఓ ప్రవీణ్, ఎంటమాలజీ సూపర్వైజర్లు గణేష్, శ్రీనివాస్, రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిపురంలో అమ్మ మాట- అంగన్వాడీ బాట...

**-సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 15(నినాదం న్యూస్):**
మధిర ప్రాజెక్టు పరిధిలో మధిర సెక్టార్ టు సిరిపురం అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్నారులకు అమ్మ మాట- అంగన్ వాడి బాట అనే కార్యక్రమం ఈనెల 20వ తేదీ వరకు అంగన్వాడి బడి బాట నిర్వహించనున్నారు. సోమవారం సిరిపురంలో జరిగిన అమ్మ మాట - అంగన్వాడి బిడి బాట ఈ కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ శారద శాంతి పాల్గొని మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం ఇందుకోసం కొత్తగా ప్రీ ప్రైమరీ సిలబస్ ను ఏర్పాటు చేసినారు. చిన్నారులను గుర్తించి ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించేందుకు ఈనెల 20వ తేదీ వరకు అమ్మబాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపినారు. తరువాత ఏసిడిపిఓ వీరభద్రమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు,ఆటపాటలతో బోధించడం జరుగుతుందని,పిల్లల మానసిక శారీరకవృద్ధి పెరుగుతుంది అని, ఒక పూట సంపూర్ణ భోజనం గుడ్డు లభిస్తుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ మాలతి, రమాదేవి, జాన్ బి, నాగ సత్యవతి, సరిత, అన్నపూర్ణమ్మ మరియు అంగన్వాడీ టీచర్లు మమత,కమలాకర్ పుష్ప, దేవమణి,స్వరూపరాణి, సుశీల, ఆయాలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్‌కార్డుల పంపిణీ



**ఇల్లందు,జూలై 15 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు 2024-25 సంవత్సరానికి సంబంధించిన హెల్త్ కార్డులను ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పారు.హెల్త్ కార్డుల వల్ల న్యాయవాదుల కుటుంబంలోని సభ్యులకు రూ.2 లక్షల వరకు ఆరోగ్య బీమా లభిస్తుందన్నారు.ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమామహేశ్వర రావు,సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, కోశాధికారి నవీన్ కుమార్,సీనియర్ న్యాయవాదులు చెన్నకేశవరావు, మల్లికార్జునరావు, వెంకట నరసయ్య,దంతాల ఆనంద్,బాలకృష్ణ,టి.మహేశ్వర రావు,ఎండి కాసిం, వెంకటేశ్వర్లు, రబ్బానీ,వినోద్ పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బడిబాట ర్యాలీ



**ఆళ్లపల్లి జూలై 15 నినాదం న్యూస్ :**
అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రామంజిగూడెం గ్రామంలో సూపర్వైజర్ విజయ కుమారి ప్రారంభించి రెండు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రవేట్ పంపించకుండా అంగన్వాడి కేంద్రంలోని తరగతులు నిర్వహించడం జరుగుతుందని మహిళతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుజాత, కళావతి, సుజాత, భారతి పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించండి సారు..!!

**- వార్డుల్లో పారిశుధ్య లోపం,వీధిలైట్ల సమస్య..**
**- పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళనలు..**
**- బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆవేదన..**



**ఇల్లందు,జూలై15(నినాదం న్యూస్):**
మున్సిపాలిటీలోని దాదాపు అన్ని వార్డుల్లో పారిశుద్ధ లోపం,వీధిలైట్ల సమస్య,కాల్వలు నిండి దుర్గంధం విపరీతంగా పెరిగిందని బీఆర్ఎస్ కౌన్సిలర్లు కమిషనర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వర్షాకాలం కారణంగా పారిశుధ్య లోపంతో దోమ కాటుతో సీజనల్ వ్యాధులు మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ లాంటివి ప్రజలకు సోకి ఆస్పత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే మిషన్ మోడ్ లో పారిశుద్ధం నిర్వహించాలన్నారు.వార్డుల్లో వీధిలైట్లు దేని కారణంగా ప్రమాదకరమైన విషపురుగులు,పాములు,తేళ్ళు వల్ల ప్రజలు ఇబ్బందుల గురవుతారని తక్షణమే వీధిలైట్ల మరమ్మతులు చేయవలసిందిగా కోరారు. కాల్వల నుండి చెత్తాచెదారాలతో వచ్చే దుర్గంధంతో ప్రజలు ఇక్కట్లు గురవుతున్నారని,పిల్లలు దురదలు దత్తులతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. అదేవిధంగా నీటి సరఫరా విషయంలో సైతం అశ్రద్ధ వహించకుండా లోటుపాట్లు ఉన్నాయో పరీక్షించి సరఫరా చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కేవలం కలుషిత నీరు తాగడం వలన దుర్గాలు దద్దుల రోగాలు శోకతులు ఉన్నాయని పలువురు వైద్యులు చెపుతున్నారని ఆరోపించారు.ఈ సమస్యలు పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా కోరామని తెలిపారు.లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవాదిగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు చీమల సుజాత,సందా బిందు,పాబోలే స్వాతి,సిలివేరు అనిత,వీణ,శారద, శ్రీనివాస్,నాయకులు సత్యనారాయణ,కిరణ్,రవితేజ,వాసు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వచ్చే విష జ్వరాలతో జాగ్రత్తగా ఉండాలి






**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూలై 2024(నినాదం న్యూస్):**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా, అవగాహన కలిగి ఉండాలని శ్రీ వినాయక హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎస్ ప్రమోద్ కుమార్ ఎండి, జనరల్ మెడిసిన్ నినాదం పత్రిక తో మాట్లాడుతూ ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా, అవగాహన కలిగి ఉండాలని . డాక్టర్ ఎస్ ప్రమోద్ కుమార్ ఎండి జనరల్ మెడిసిన్ తెలిపారు. అలాగే కొన్నిచోట్ల చికున్ గున్యా కేసులు కూడా కనబడుతున్నాయి. దోమల వల్ల చికున్ గున్యా వస్తుందని.దీని వల్ల కీళ్లలో తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందని. ఇది ఎల్లో ఫీవర్ దోమల ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని ఆయన తెలియజేశారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించక పోవడం వల్ల టైఫాయిడ్ వస్తుందని ఇది వర్షాకాలంలో వచ్చే సాధారణ వ్యాధని, ఇది నీటి వల్ల లేదా కలుషితమైన, అపరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వస్తుందని తెలిపారు.. ఇది సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది. టైఫాయిడ్ జ్వరంతో బాధ పడేవారికి జుట్టు రాలడం, బరువు తగ్గడం, కండరాల బలహీనత వంటివి ఉండవచ్చునని శరీరంలో అధిక జ్వరం, తలనొప్పి, ఇన్ఫెక్షన్లు ఉంటాయన్నారు.లివైరల్ జ్వరం, దీనిని సీజనల్ ఫీవర్ అని కూడా అంటారు. వాతావరణంలో మార్పుల కారణంగా వచ్చేదే వైరల్ ఫీవర్ అని. ప్రధానంగా వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు దీని బారిన పడుతున్నారని తెలిపారు. దీని ప్రధాన లక్షణాలు జలుబు-దగ్గు, తరచుగా తుమ్ములు, తలనొప్పి. అలాగే డెంగ్యూ వ్యాధి దోమలు కుట్టడం ద్వారా వ్యాపిస్తుందుందన్నారు. దోమ స్పష్టమైన, లోతైన నీటిలో సంతానోత్పత్తి చేస్తుందని. ఈ దోమకు చారలు ఉంటాయని. ఈ దోమ కాటు వల్ల కీళ్ల నొప్పులు, ప్లేట్‌లెట్స్ పడిపోవడం, బలహీనత ఏర్పడతాయని శ్రీ వినాయక హాస్పిటల్ ఖమ్మం వైద్యులు డాక్టర్ ప్రమోద్ కుమార్ ఎండి జనరల్ మెడిసిన్ అన్నారు. పరిసరాల పరిశుభ్రత లేకపోవడం. ఇంటి చుట్టూరు దోమలు పెరగడం వల్ల మలేరియా వ్యాపిస్తుందని, ఇది ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలైన మురుగు కాలవల్లో, సైడ్ కాల వల్లో ఈ దోమలు పుట్టి మనుషుల పై దాడి చేయడం వల్ల మలేరియా వ్యాపిస్తుంది. నీటిలో పుట్టిన దోమ కాటుతో జ్వరం వచ్చి దేహం అంతా వణికిపోతుం టుంది. కండరాల బలహీనత కూడా కనబడుతుంది. కలరా వ్యాధి. ఇది వర్షాకాలంలో భోజనం చేసేటప్పుడు, కలుషిత నీళ్ల త్రాగినపుడు, కలుషిత పదార్థాలను తినడం ద్వారా వ్యాపిస్తుంది. దీని బ్యాక్టీరియా మురికి నీటిలో వృద్ధి చెందుతుంది. ఈ బ్యాక్టీరియా వల్ల కడుపు నొప్పి, తరచుగా వాంతులు, విరేచనాలు అవడం వల్ల శరీరంలో నీరు కోల్పోవడం జరుగుతుందని ప్రజలు అశ్రద్ధ చేయకుండా డాక్టర్ను సంప్రదించాలని ఆయన కోరారు. ఆహారం- నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకి చిట్కా లు..శుభ్రమైన- సురక్షితమైన త్రాగునీటిని మాత్రమే తీసుకోవాలని. అవసరమైతే వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని,ఆహారాన్ని వండేటపుడు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని.ప్రజలు పారిశుధ్యం పట్ల జాగ్రత్త వహించాలని బయట నుంచి ఇంటికి వచ్చిన తరువాత.చేతులను నీళ్లతో కడుక్కుని శుభ్రంగా వుంచుకోవాలని ఆయన తెలియజేశారు.పండ్లు- కూరగాయలను బాగా నీటితో కడగాలని, అవసరమైతే ఉప్పు నీటిలో వేసి కడిగితే మంచిద న్నారు.పరిసర ప్రాంతంలోని బహిరంగ కాలువలు, గుంతలు కప్పబడి ఉన్నాయో లేదో చూసుకోవాలని. లేనట్లయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. జంతువుల మూత్రంతో కలుషితమైన నీటిలో ఈత కొట్టవద్దని, వ్యాధి సోకిన పెంపుడు జంతువులకి దూరంగా వుండాలని.పిల్లలకు ఇప్పటికీ టీకాలు వేయకపోతే వాటిని వేయించండి.లిగాలి ద్వారా వ్యాపిం చే వ్యాధుల నివారణ చిట్కాలు...దగ్గినప్పుడు లేదా తుమ్మేటప్పుడు నోటి వద్ద ఖర్చీఫ్ పెట్టుకోవాలని,ఇంట్లో ఎవరైనా సీజనల్ వ్యాధుల బారిన పడ్డప్పుడు వారి నుంచి పిల్లల్ని దూరంగా వుంచాలని,.పిల్లలు ఆరుబయట నుండి ఇంటికి వచ్చిన తర్వాత చేతులు- కాళ్ళు శుభ్రంగా కడుక్కుని రావాలని తల్లి తండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.వర్షాకాలంలో ఏదైనా వ్యాధి భారిన పెడితే రెండు మూడు గంటలకు ఒకసారి గోరువెచ్చని నీరు త్రాగాలని,ఇళ్లను ఎల్లవేళలా బాగా గాలి,వెలుతురు వచ్చేలా చూసుకోండని,ప్రతి సంవత్సరం ఫ్లూ వ్యాక్సిన్ టీకాలు వేయించుకోవాలని.వీటితో పాటు సరైన ఆహారాన్ని తీసుకుంటే వ్యాధులు వచ్చినప్పటికీ రోగనిరోధక శక్తి వుంటుంది కనుక తేలికగా అధిగమించవచ్చు న్నారు. మారుతున్న కాలానికి తగ్గట్టుగా సరైన పోషకాహారాన్ని తీసుకోవాలి. విటమిన్లు, మినరల్స్, పోషకాలు రోగనిరోధకశక్తిని పెంచుతాయి. 1. విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల వైరస్‌పై పోరాడి ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. టమోటా, బంగాళదుంప వంటి కూరగాయల్లో, నారింజ, నిమ్మ, కమలా, కివి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.

2. శరీరం కోల్పోయిన యాంటీ బాడీ కణాలు తిరిగి పునఃనిర్మితం కావడంలో తోడ్పడుతుంది. గుడ్లు, మాంసం, పెరుగు, పాలు, సీఫుడ్‌లలో జింక్ లభిస్తుంది. 3. ప్రతిరోజూ ఒక కప్పు తాజా పెరుగును తీసుకోవాలి. ఇది జీర్ణాశయంలో ఉండే బాక్టీరియాను నిర్మూలిస్తుంది. 4. ప్రతిరోజు అరకప్పు తాజా క్యారెట్‌ను తినాలి. దీనిలో ఉండే బీటా కెరోటిన్, విటమిన్ బి6లు యాంటీ బాడీ కణాలు ఉత్పత్తిని ఉత్తేజపరుస్తాయి. దీనిలో ఉండే మినరల్స్ బాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్‌లపై పోరాడేలా చేస్తాయి. ప్రతిరోజూ ఆహారంలో ఒక స్పూన్ వెల్లుల్లి తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. 5. రోజూ నాలుగు లేదా ఐదు ఖర్జూరాలను తీసుకోవడం వల్ల శరీరంలో సరిపడా ఐరన్ పెరుగుతుంది. దీనిలో విటమిన్ సి, పొటాషియం అధిక మోతాదులో ఉంటాయి. దీనివల్ల అధిక రక్తపోటుని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతుందని శ్రీ వినాయక హాస్పిటల్ డాక్టర్ ప్రమోద్ కుమార్ ఎండి జనరల్ మెడిసిన్ నినాదం పత్రిక ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత ప్రయోజనాలను గురించి తెలియజేశారు.

# కదం తొక్కిన అంగన్వాడి టీచర్లు

- **ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి**
- **సమస్యలు పరిష్కరించాలని ధర్నా**




**మణుగూరు జూలై 15( నినాదం న్యూస్) :**
తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మణుగూరు సబ్ డివిజన్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తులో కదం తొక్కారు.సోమవారం ఉదయం మణుగూరులో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ ఆఫీస్ ని ముట్టడించారు అనంతరం క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ధర్నాకు దిగారు. వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్లు ఆయాలు సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి కి అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సిఐటి నాయకులు నెల్లూరు నాగేశ్వరావు మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఎన్నో ప్రభుత్వాలు వచ్చి పోతున్న అంగన్వాడి టీచర్లకి ఆయాలకు న్యాయం జరగటం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లతో వెట్టి చాకిరి చేయించుకుని అతి తక్కువ జీతాలు చెల్లిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల పట్ల సానుకూలంగా నిర్ణయం తీసుకుంటూ అంగన్వాడి టీచర్లు అందర్నీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లకు నష్టం జరుగుతున్న జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని రిటైర్మెంట్ అయిన అంగన్వాడీలకు ఆయాలకు రిటైర్మెంట్ ఫండ్ రూపంలో టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లకు కనీస వేతన అనేది అమలుపరిచి ఒక్కొక్కరికి 26,000 చొప్పున వేతనాలు చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడి టీచర్లు కు ధమాస పద్ధతిలో ప్రమోషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం గత ప్రభుత్వంలో 24 రోజులు సమ్మె చేసిన సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రతి నెల అంగన్వాడీలకు ఐదో తేదీ లోపల జీతాలు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టీచర్స్ కు ఆయాలకు గ్రాడ్యుటీస్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు అమలు చేస్తున్న 11 జీవోను సవరించి దానిలో లోపాలను సరిదిద్దాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2017 నుండి పెండింగ్లో ఉన్న డి ఏ లు టి ఏ లు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ప్రభుత్వ పథకాలు అయినా ఆసరా కళ్యాణ లక్ష్మి లాంటి సంక్షేమ పథకాలను వీరికి వర్తించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 2021 జులై నవంబర్ అక్టోబర్ మూడు నెలలు పిఆర్సి ఏరియాస్ ని కూడా విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కారుణ్య నియామకాలు కూడా చేపట్టాలని మరణించిన వారి ప్లేస్ లో వాళ్ల వారసులను నియమించే విధంగా జీవో జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ కూలీల బకాయిల డబ్బులు వెంటనే మంజూరు చేయాలి

**-ఉపాధి హామీ కూలీలు ముక్తకంఠంతో కోరుతున్నారు**



**ఆళ్లపల్లి జూలై 15 నినాదం న్యూస్ :**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయి డబ్బులు రాకపోవడంతో నిరుపేద కూలీలు ఇబ్బందులు పడుతున్నామని మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలు సోమవారం మీడియా మిత్రులతో ఓ ప్రకటనలో కోరారు. 12 గ్రామపంచాయతీలోని డిఆర్డిఏ జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆయా గ్రామాలలోని వందలాది మంది నిరుపేద మహిళలు, పురుషులు, వృద్ధులు మండుటెండలు లెక్కచేయక ఉపాధి హామీ కూలి పనులను చేసినప్పటికీ 100 రోజులైనా, మూడు నెలలు గడుస్తున్న గ్రామీణ ఉపాధి 100 రోజుల పని డబ్బులు నేటి వరకు రాకపోవడం అత్యంత బాధాకరమని, ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లోని పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ పథకంతో నిరుపేద కూలీలకు ఉపాధి పనులకు అవకాశం కల్పించినప్పటికీ అట్టి డబ్బులను నెలలు గడుస్తున్న బకాయిలు రాకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నామని డిఆర్డిఏ పిడి విద్యచందన, స్థానిక జిల్లా కలెక్టర్ జితేవు పటేల్ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే బకాయి డబ్బులు ఖాతాలలో జమ చేయాలని ఉపాధి హామీ కూలీలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు అధికారులు ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్**



**ఖమ్మం జూలై 15, ( నినాదం న్యూస్ ):**
ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వెను వెంటనే దరఖాస్తులను పరిష్కరించాలని అది కారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశం మదిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. స్వయంగా ఒక్కొక్కరీ దరఖాస్తులను పరిశీలించి అప్పటికప్పుడే అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికా రులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్ లో పెట్టవద్దని, వార వారం ఫిర్యాదులు పరిష్కరించి. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో నివసిస్తున్న గోపోజు సురేష్ వికలాంగుల కోటా కుటుంబ పోషన, జీవనోపాధి కొరకు కిరాణం షాపు పెట్టుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోరుతూ కలెక్టర్ కు వినతి సమర్పించారు. అదేవిధంగా గాదెగాని సునీత వికలాంగురాలు ఉపాధికోసం కిరాణ షాపుకు అనుమతికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు అందించారు. అట్టి వినతులను ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు పంపడం జరిగింది. కొణిజర్ల మండలం గద్దలగూడెం తమ్మినేని సీతారాములు 2022-23 ఉపసర్పంచ్ గా ఉన్న కాలంలో చేసిన పనులకు స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు ఇప్పించమని సమర్పించిన దరఖాస్తుకు సంబంధిత పంచాయతీరాజ్ అధికారులకు పంపడం జరిగింది. బోనకల్లు మండలం ఆళ్ళపాడు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 338, 339 చేబ్రోలు రాజగోపాలం, చేబ్రోలు కృష్ణయ్యలకు వారసత్వంగా సంక్రమించిన భూమిని ప్రభుత్వ రికార్డులో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకములు ఇప్పించవలసిందిగా కోరుతూ వినితి సమర్పించారు. అలాగే బోనకల్లు మండలం పెద్దబీరవల్లి రెవెన్యూ రికార్డు లో ఉన్న సర్వే నెం. 90/అ/1 లో ఉన్న 29 కుంటల భూమి తగాదాలను పరిష్కారించాలని సాధం శ్రీనివాసరావు కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఇట్టి వినతులను సంబంధింత రెవెన్యూ అధికారులకు పంపడం జరిగింది.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మగ్దుమ్ నగర్‌లో మంచినీటి పైపులైన్ వేయించండి

**-సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్, జూలై 15 (నినాదం న్యూస్):**
జగతగిరిగుట్ట డివిజన్ మగ్గం నగర్ పొలాలబస్తీ లోని కొన్ని గల్లీలలో మంచినీటి పైపులైన్ వేయకపోవడంతో తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. ఆ గల్లీ వాసులు ప్రధాన రహదారి పై ఉన్న పైపులైన్ నుంచి కనెక్షన్ తీసుకోవడం వల్ల నీళ్లు సరిపోయే నీరు రావడం లేదు. వెంటనే గల్లీలలో మంచినీటి పైప్ లైన్ వేయాలని నేడు ప్రజావాణిలో వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ కి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, పార్టీ సభ్యులతో కలిసి వెళ్లి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, కృష్ణ, సీపీఐ నాయకులు,ఇమామ్,ప్రభాకర్,శంకర్,అశోక్,వీరారెడ్డి పాల్గొన్నారు.

## డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు

- **సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు తెలిపిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 15 (నినాదం న్యూస్):**
ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణపై ఈ బృందాలు నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. ప్రధానంగా ఎన్‌ఫోర్స్‌మెంట్, డీ అడిక్షన్, ప్రి వెన్షన్ పైనా ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ శాఖ యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేసి సమాచారం వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. మాధకద్రవ్యాల క్రయ విక్రయాల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వాట్సప్ ద్వారా కాని సెల్ ఫోన్ ద్వారా ఫిర్యాదులు, సమాచారం అందజేసేందుకు అందుబాటులో వుండే యాంటీ డ్రగ్ కంట్రోల్ విభాగం 8712659123 సెల్ ఫోన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందజేసిన వారి వివరాలకు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. గంజాయి వాడుతున్న వారిని సైతం గుర్తించి వైద్య సదుపాయం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా మత్తు పదార్థాలు రవాణా జరుగకుండా తనిఖీలు పటిష్ఠం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ను కలిసిన శ్రీముత్యాలమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీ

**కుత్బుల్లాపూర్, జూలై 15 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి డిప్యూటీ మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ అలకుంట్ల మంజునాథ్, ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ నీలం లక్ష్మణ్,ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, కొండబాబు, యంజాల బాలాజీ,రామ బ్రహ్మ చారీ, కర్రి రాజు, కెళ్ళా లోకేశ్వర రావు,191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ (కిట్టు), జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే బత్తుల

- శెట్టిపాలెం ప్రాథమిక పాఠశాలకు టీవీ అందజేత
- నోట్‌బుక్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**మిర్యాలగూడ జులై 15 (నినాదం న్యూస్)** విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వం పాఠశాలలోనే అందుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. సోమవారం వేములపల్లి మండలం శెట్టి పాలెం ప్రాథమిక పాఠశాలకు చల్ల బోట్ల మాధవరెడ్డి తండ్రి మాణిక్య రెడ్డి జ్ఞాపకార్థం స్మార్ట్ టీవీ ను పాఠశాలకు అందజేశారు. నోటుబుక్కులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ద్వారా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు ఉచిత భోజనము, నోట్ పుస్తకాలు,యూనిఫామ్స్, గుడ్లు, రాగి జావా కిచిడి అందజేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల సదుపాయలతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని బిఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్ మండల నోడల్ అధికారి లక్ష్మణ్ నాయక్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, శెట్టి పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బషీరుద్దీన్ ఉపాధ్యాయులు తెడ్ల రఘు, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథ స్వామి ఆలయంలో వైభవంగా మాస కళ్యాణ మహోత్సవం



**కోదాడ,మే 17(నినాదం న్యూస్):** మండల కేంద్రంలో గల పురాతన సుప్రసిద్ధ శ్రీ రఘునాథస్వామి ఆలయంలో సోమవారం మాస కళ్యానోత్సవము కార్యక్రమంను దిగ్విజయం గా నిర్వహించారు.పాలిక శ్రీనివాస్ జానకమ్మ దంపతులు దాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండపల్లి వాసు, దేగ కొండయ్య, గరిడేపల్లి గోపి, గరిడేపల్లి ఉపేందర్ ,అర్చకులు రామకృష్ణ చార్యులు, రాఘవాచార్యులు, భక్తులు పాల్గొన్నారు..

## మానవ మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడతాయి

- మొక్కలను మనం రక్షిస్తే మొక్కలు మనల్ని రక్షిస్తాయి ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న



**డోర్నకల్ /కురవి జులై 15(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి ప్రాథమిక కోన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న సేవ్ ద ట్రీస్,సేవ్ ద లైఫ్ అని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్క విద్యార్థి రెండు మొక్కలను నాటి వాటి పర్యవేక్షణ చూసు కుంటే మొక్కలు మానవ మనుగడకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.విద్యార్థులు 20 మొక్కల వరకు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్, అంజాద్ పాషా,బాలరాజు, సారంగం,శుభ,సరోజ, ప్రగతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదాడ కోర్టు ఏజీపీగా సంపేట.సుధాకర్



**కోదాడ,జులై 15(నినాదం న్యూస్):** కోదాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ప్రభుత్వ న్యాయవాదిగా (ఏజీపీగా) కోదాడకు చెందిన సం పేట. సుధాకర్ గౌడ్ నియమితుల య్యారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం నుంచి ఆయన నియా మకపు ఉత్తర్వులను అందుకు న్నారు.కోదాడలోని కొమరుబండకు చెందిన సుధాకర్ 2007 నుంచి గత 17 సంవత్సరాలుగా న్యాయవాదిగా కోదాడ కోర్టు నందు సేవలందిస్తున్నారు. కాగా తను ఏజీపీగా నియామకం అయ్యేందుకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనను ఆదరించాలి



**కోదాడ,జులై 15(నినాదం న్యూస్):** పట్టణంలోని వర్తక సంఘ భవనంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనను ఆదరించాలి అని నిర్వాహకులు ముద్దాడ దుర్గాప్రసాద్ కోరారు. సోమవారం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కళాభారతి చేనేత హస్తకళ మేళ ఈనెల 21వ తారీకు వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. కళాభారతి చేనేత హస్తకళ మేళాలో ఖాదీ షర్ట్స్, ఖాదీ టాప్స్, జైపూర్ బెడ్ షీట్స్, హైదరాబాద్ టాప్స్, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, చీరాల శారీస్, డ్రెస్సెస్, వీటితో పాటు వన్ గ్రామ్ జ్యువెలరీ, బ్యాంగిల్స్, వరంగల్ ఐటమ్స్, లేడీస్ కి కావలసిన చిన్న చిన్న వంట సామాగ్రి లభిస్తాయి అని తెలిపారు.హస్త కళాకారులు తయారు చేసిన కొయ్య బొమ్మలు, పలు రకాల వస్తువులను, చేనేత వస్త్రాలను సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్ ప్రసాద్ రావు, సమీర్ కోటేశ్వరరావు, సోనాల్ ,విగ్నేష్, మల్లేశ్వరి, మక్బన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**హుజూర్ నగర్, జూలై 15(నినాదం న్యూస్ ):** ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులేనని, తాము నేర్చుకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతూ,భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటమే ఉపాధ్యాయుల విధి నిర్వహణలో భాగమని ప్రధానోపాధ్యా యురాలు జ్ఞానసుందరమ్మ అన్నారు.సోమవారం హుజూర్‌నగర్ మండలంలోని ఆనంద్ నగర్(ఎర్రగట్టు)మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల నుండి సాధారణ బదిలీల్లో భాగంగా మాచ వరం ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయు రాలు సోమల వీం మ్మని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,రాంబాబు, అంగన్వాడి టీచర్ కళా రాణి,స్వీపర్ మహబూబి, ఏఏపిసి చైర్మన్ చంద్రకళ, విద్యార్థులు,తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం



**చింతపల్లి, జూలై 15 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మండలంలోని వీటి నగర్ లో ఉన్న పద్మావతి హాస్పిటల్, హైదరాబాదులోని బి.యన్‌రెడ్డినగర్‌లో ఉన్న నీలాద్రి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, స్థానిక మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ్ , డాక్టర్ ఆశాజ్యోతి లు ఈ వైద్య శిబిరంలో సుమారు 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వైద్య పరీక్షలతో పాటు, ఉచితంగా మందులు పంపిణీ చేయడం పట్ల వైద్యులతో పాటు, ప్రెస్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. వర్షం కారణంగా కొంత అంతరాయం కలిగినప్పటికీ సుమారు 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడంలో వైద్యులు ఎంతో కృతకృత్యులైనా రని చెప్పవచ్చు. వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వర్షా కాలంలో వచ్చే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచ నలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి హాస్పిటల్ , నీలాద్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేష్, ఓంకార్, రాజు, కృష్ణ,ప్రవీణ్, ప్రశాంత్, మణిదీప్, శ్రీకాంత్,సైదులు, పి ఎ సి ఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎస్ఐ బి, యాదయ్య, క్లబ్ ప్రెసిడెంట్ ఎండి .అలీ , మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. జహంగీర్ , ఎండి.రియాజ్ పాషా, మాజీ ఎంపిటిసి సదానందం, ఎల్లంకి అశోక్, గోవిందు రవి, దాచేపల్లి మధు,వెన్నం శేఖర్, వివిధ పార్టీ ల నాయకులు, ప్రెస్ అసోసియేషన్ సభ్యులు, వివిధ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

**భూపాల్ పల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 15 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 74 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్‌సైట్‌లోఅప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి బడి బాట ర్యాలీ



**చింతపల్లి , జులై 15(నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని ఐసిడిఎస్. ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో సోమవారం అమ్మ మాట బడిబాట కార్యక్రమం సందర్భంగా చిన్నారులతో నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలతో పాటు గడియ గౌరారం లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట బడి బాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఆయా కేంద్రాలలో అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి లావణ్య కుమారి మాట్లాడుతూ చిన్నారులను కేంద్రాలకు రప్పించడంలో అంగన్వాడి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుగుణ, అంజమ్మ, అంగన్వాడి ఉపాధ్యాయులు ఆర్ పద్మావతి, గోవిందు అంజలి, వనం పద్మావతి, వసీమా, వీణ, వెంకటమ్మ, లక్ష్మి, లతో పాటు హెల్పర్లు హసీనా పుల్లమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 'సంకల్ప'లో అరుదైన శస్త్ర చికిత్స



**కోదాడ టౌన్, జులై 15( నినాదం న్యూస్):** మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన సైదారావు అనే వ్యక్తి తన వ్యక్తిగత పనుల నిమిత్తం రేవూరు వెళ్లి వస్తుం డగా తన బైకు అదుపుతప్పి కింద పడటం వలన మోకాలి గాయానికి సంబంధించి ఎసిఎల్ లిగమెంట్ (అంటీరి యర్ క్రూషియల్ లిగమెంట్) తెగిపోవడం వలన కోదాడ లోని సంకల్ప హాస్పిటల్ నందు డాక్టర్ సందీప్ రెడ్డి,డాక్టర్ కార్తీక్ ,ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఇది చాలా అరుదుగా సంభవించే సమస్య మోకాలికి రోడ్డు బలంగా తాకడం వలన మోకాలి లోపల లిగమెంట్ ఇంజూరీ జరిగినది. అర్థోస్కోపిక్ సర్జరీ ద్వారా ఇంప్లాంట్ వేసి లిగమెంట్ సరిచేయడం జరిగినది.దీనిలో డాక్టర్ కార్తీక్, డాక్టర్ సురేష్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో భూమి ఆక్రమించుకునే వారిపై చర్యలు తీసుకోవాలి

- లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర పూల్ సింగ్ నాయక్
- కలెక్టర్కు వినతి పత్రం అందజేత



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 15 నినాదం న్యూస్):** కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన రామినేని లక్ష్మయ్య అనే గిరిజనుడికి ఉన్న పట్టా భూమిని దొంగ సంతకాలు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించుకోవాలని చూస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర్ ఫుల్ సింగ్ నాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్కు వినతి పత్రాన్ని సమర్పించారు. కంబల పహాడ్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 30/%దీ% లో 7 ఎకరాల 14 గంటల భూమి ఆయనకు ఉందన్నారు పట్టా పాస్ బుక్ కూడా ఉండగా కొంతమంది ఆయన భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. వారసత్వంగా వచ్చిన ఆ భూమిపై వివిధ రకాల పంటలు పండించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారని ఆ భూమే తమకు జీవనాధారం అన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితులకు సరైన న్యాయం చేయాలని ఆయన కోరారు లేనియెడల లంబాడి హక్కుల పోరాట సమితి తరఫున ఉద్యమ కార్యచరణ కొనసాగిస్తామని కలెక్టర్కు ఇచ్చిన వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఆయన వెంట సంఘం నాయకులు బచ్చలా ఎర్రయ్య, జల్ల ప్రభాకర్ , రామినేని సురేందర్ ,కిరణ్, తదితరులు ఉన్నారు.

## యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వీరబాబు




**డోర్నకల్ జులై 15(నినాదం న్యూస్ ):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ ) తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో నూతన రాష్ట్ర సహాయ కార్యదర్శి గా వీరబాబు పెద్ద బోయిన నీ ఎన్నుకున్నట్లు ఆ సంఘ జాతీయ కో-కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు ప్రతిక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం నిరంతరం ఉద్యమిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్శిటీల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు.రాష్ట్ర హక్కులను హరించడం సిగ్గు చేటు అన్నారు.వైద్య విద్య అర్హత పరీక్షను నిర్వాహించుకోనే హక్కును రాష్ట్రలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెడింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రియంబర్మెంట్ 8,317 కోట్లా రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్ యూనివర్శిటీల అగడాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వాటి అడ్మిషన్లపై,ఫీజులపై విచారణ జరుపాలని కోరారు.మరియు ప్రభుత్వ యూనివర్శిటీలకు రెగ్యులర్ వి.సి.లను నియమించాలని తెలిపారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## ముదిరాజుల బైక్ ర్యాలీ విజయవంతం

- మండల అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్



**కేసముద్రం, జూలై 15, (నినాదం న్యూస్):** కేసముద్రం మండలంలో జరిగిన ముదిరాజ్ ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు, ముదిరాజ్ కులస్తులందరికి మండల అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేసముద్రం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు లింగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో జరిగింది. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ఆదేశాల మేరకు ఈ బైక్ ర్యాలీని నిర్వహించడం. జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస, మహబూబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ , మహబూబాద్ జిల్లా కార్యదర్శి సూరయ్య , పిడుగు వెంకన్న , గుండా వెంకన్న , అదేవిధంగా ఉప్పరపల్లి సొసైటీ అధ్యక్షులు వీరభద్రం , అర్పన్ పెల్లి అధ్యక్షులు వీరయ్య, పెనుగొండ అధ్యక్షులు శ్రీనివాస్, వెంకటగిరి మధుకర, విజయేందర, ఉప్పరపల్లి పూస పెల్లి కుమార్, విలేజ్ కేసముద్రం సంపత్, తిమ్మంపేట విజేందర్, బీరువాడ అశోక్ మల్లేశం, ధన్నసరి మాలి సుధాకర్ ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ సారయ్య, వివిధ గ్రామాల నుండి ముదిరాజులు భారీ సంఖ్యలో రావడం జరిగింది

## అమ్మ మాట .. అంగన్వాడీ బాట....



**హుజూర్ నగర్, జూలై 15(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా సంక్షేమ శాఖ ఈనెల 15 నుండి 20 వరకు ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం హుజూర్ నగర్ ఐసిడిఎస్ అంగన్వాడీ 3.5.7.10. కేంద్రాల టీచర్లు సునీత, ఆకుల రజని, ఇట్టి మల్ల రేణుక, మీసాల నాగమణి ల ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు దాటిన ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని ఆంగ్లమాధ్య విద్యతో పాటు, రుచికరమైన పౌష్టికాహారం తో ఆరోగ్యవంతులుగా పిల్లల్ని ఉంచాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూపిఎస్ స్కూల్ ఉపాధ్యాయురాలు ఉదారి రమ, షర్మిల,తారక, ఏఎల్ ఎమ్ఎస్ కమిటీ సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆయాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**లింగగిరిలో....** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని లింగగిరి సెక్టార్ లో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్టార్ సూపర్వైజర్ హేమా దేవి మాట్లాడుతూ రెండున్నర ఏళ్ళు వయసు దాటిన చిన్నారుల పేర్లను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించుకోవాలని, కేంద్రంలో లభించే ఫలాలు ప్రతి ఒక్కరు పొందాలని, పేద పిల్లలకు కూడా ప్రైవేట్ తరహాలో ప్రీస్కూల్ విద్య అందించడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బోధించే విద్య, అందించే సేవల గురించి సూపర్వైజర్, టీచర్లు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ గోవింద్, పంచాయతీ కార్యదర్శి సోనేర్, పాఠశాల కమిటీ చైర్మన్ సైదమ్మ, అంగన్వాడి టీచర్లు జరీనా బేగం, ప్రవంతి, మీరాభి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతివిద్యార్థికి అవగాహన అవసరం

**కోదాడ పట్టణ సీఐ రాము**



**కోదాడ, జులై 15(నినాదం న్యూస్):** సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అవగాహన అవసరమని కోదాడ పట్టణ సీఐ తలారి రాము అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, సోమవారం పట్టణంలోని సుగుణ ఇంటర్ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలకు భద్రత ,రక్షణ, రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థులకు పోలీస్ కళా బృందాల చేత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ... ఆన్లైన్లో నగదు లావాదేవీలు జరిపేవారు నెలకొకసారి తమ పాస్వర్డ్ మార్చుకోవడం సురక్షితమని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ ద్వారా సమాచారం అడిగిన చెప్పవద్దని సూచించారు.నేరం జరిగిన వెంటనే బాధ్యతలు ఫిర్యాదు చేయకపోవడం వల్లే, నేరగాళ్లు చేలగేగిపోతున్నారని అన్నారు. ఎవరైనా మోసపోయినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేయడంతో మీ డబ్బు మీకు దక్కే అవకాశం ఉంటుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్సు అతిక్రమించవద్దని యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, పుట్టిన తేదీలను ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దని వ్యక్తిగత ఫోటోలను సైతం వాట్సాప్ లకు డీపీలుగా పెట్టుకోవద్దని ఆయన కోరారు.మహిళల భద్రతే తెలంగాణ పోలీసుల లక్ష్యమని దానిలో భాగంగా షీ టీములు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఏఎస్ఐ చారి ,సుగుణ కాలేజీ ప్రిన్సిపాల్ ధనీష్ ,పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ యాకూబ్, కళా బృందం ఇంచార్జ్ ఎల్లయ్య, గోపి కృష్ణ చారి నాగార్జున విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఇందూర్ గడ్డపై కాషాయ జెండా ఎగరడం కార్యకర్తల విజయం

- **బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే ధన్ పాల్**





**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం న్యూస్):** నిజామాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పడి పనిచేసి ఇందూర్ గడ్డ పై కాషాయ జెండా ఎగురావేసిన ఘనత కార్యకర్తలకే ఈ విజయం దక్కుతుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాదు జిల్లా కార్యవర్గసమావేశం నగరంలో శ్రావ్య గార్డెన్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ ధర్మపురి అరవింద్, ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలిచినం, ఎంపీ గెలిచినం రేపు జరగబోయే స్థానిక ఎన్నికలు కూడా గెలిస్తేనే బిజెపి పాలన అంటే ఎలా ఉంటుందో ప్రజలకు తెలుస్తుందని బిజెపి దమ్ము ఏంటో ఈ ముఖ్యమంత్రి రేవంత్ కి తెలిసోస్తదని అన్నారు. గ్రామాలల్లో వార్డ్ మెంబెర్ దగ్గర నుండి, నగరంలో మేయర్ వరకు అన్నిటిని మనమే గెలవాలని గెలవాలి అంటే ఇక్కడ కూర్చున్న ప్రతి కార్యకర్త మరో యుద్దానికి సంసిద్దులు కావాలని పిలుపునిచ్చారు. నాయకులుగా ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని బిజెపి కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అసెంబ్లీలో బిజెపి, బిఆర్ఎస్ ఒకటి అనే దుష్ప్రచారం చేసి ఆరు గ్యారంటీలతో, ఐదు డిక్లరేషన్లతో 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, రేవంత్ 100 రోజుల్లో ఇచ్చిన గ్యారంటీలు అమ లు చేస్తానని 200 రోజులు గడుస్తున్న హామీలు నెరవేర్చకుండా దేవుళ్ళ పైన ఓట్లు పెడుతు కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. వరంగల్ భద్రకాళి అమ్మవారి సాక్షిగా రైతు డెక్లరేషన్ ప్రకటించి రైతన్నలను నిండా ముంచింది కాంగ్రెస్ రేవంత్ సర్కార్ అన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15000, రైతు కూలీలకు 12000,వరి పంటకు బోనస్ 500 రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, సోనియా జన్మదినం డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్కటి అమలు చేయకుండా రైతన్నల ఉసురు పంచుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23%నుండి 42% కి పెంచుతామన్నా హామీని అమలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు అయితుందని ఇప్పటివరకు నియోజకవర్గాలకి ఇచ్చింది గాడిద గుడ్డని తెలంగాణలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలం ఉన్నామని, ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రశ్నిస్తాం, నిలదిస్తాం కొట్లాడుతాం అన్నారు. గ్యారంటీలు, డిక్లరేషన్లు హామీలు అమలు చేసే వరకు విడిచిపెట్టాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్‌లోని ఇందూరు వాసి రెస్టారెంట్‌ను సందర్శించిన క్రికెటర్ రోహిత్ శర్మ

**రోహిత్ శర్మకు ఘనస్వాగతం పలికిన ఇందూరు వాసి శరత్ పొద్దుటూరి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15(నినాదం న్యూస్) :** భారత క్రికెట్ కెప్టెన్ ప్రపంచ విజేత అయిన రోహిత్ శర్మ టెక్సాస్ స్టేట్ లోని ఫిస్కోలో గల దేశీ చౌరస్తా రెస్టారెంట్ ను ఆదివారం సందర్శించి ఇరానిచాయ్ ను తాగారు. నిజామాబాద్ వాస్తవ్యుడైన శరత్ పొద్దుటూరి దేశీచౌంస్తాని యూ. ఎస్.ఏ.లో స్థాపించి తనకి ఇష్టమైన ఇరానీ చాయ్ ను అందరికీ రుచి చూపించారు. 2022 సంవత్సరంలో కొప్పెల్ సిటీ, టెక్సాస్లో మొదటి డ్రైవ్ రెస్టారెంట్ ప్రారంభించబన రెండు సంవత్సరాలలో 14 బ్రాంచీలుగా ప్రారంభించారన్నారు. దీనికి ఆయన సతీమణి నాగిని, బావమరిది కొండెల వంశీకృష్ణ వెన్నుముకగా నిలబడి అభివృద్ధిని సాధించారన్నారు. శరత్ పొద్దుటూరి విజన్ మన భారతీయ సంస్కృతికి సంబంధించిన అన్ని వస్తువులు, కూరగాయలు, వంటలు దేశానికి దూరంగా వున్న మన వారందరికీ అందించటమే కాకుండా, అన్ని లోకేషన్లలో కలిపి సుమారు 300 మందికి పైగా అన్ని దేశస్తుల యువతకు ఉపాధి కల్పిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ అందరి మన్ననలను పొంది భారతీయులకు గమ్యస్థానంగా రూపుదిద్దటానికి కారణమైన మన శరత్, నాగిని, వంశీ నిజామాబాద్ వాసులు కావటం మనకు గర్వకారణంగా నిలిచారు. రోహిత్ శర్మ చౌరస్తా సభ్యులతో , హాజరైన భారతీయులతో 30 నిమిషాలు ఫొటోలు దిగుతూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. తాను ఇంట్లో ఉన్నప్పుడు అన్నం, పప్పు ఇష్టపడుతానన్నారు. భగవంతుని కృప, అందరి ఆశీస్సులతో చౌరస్తాలోని ప్రతి ఒక్కరి కృషి, అచంచలమైన మద్దతు, శ్రమ, నిబద్ధత వలన చౌరస్తా ఒక బ్రాండుగా అభివృద్ధి చెందిందని శరత్ తెలిపారు. ఈ ప్రయాణంలో భాగమైన చౌరస్తా కుటుంబంలోని ప్రతి ఒక సభ్యునికి శరత్, నాగిని, వంశీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణికి 91 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, డీఆర్డీఓ సాయగౌడ్, డీపీఓ చక్రవర్తుల తరుణ్, నిజామాబాద్ ఏ.సి.పీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ జోన్-4లోగల కంటేశ్వర్ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తనిఖీ చేశారు. ఆరుగ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విష యం విదితమే. అయితే పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేక పోతున్న అర్హులైన వారికి లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ సేవా కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ తదితరులు ఉన్నారు.

## 94 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టివేత

- **పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్**



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 15 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దగూడెంలో అక్రమంగా నిలువచేసిన 94 ప్లాస్టిక్ బస్తాల పిడిఎస్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ పట్టుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు వనపర్తి జిల్లా వనపర్తి మండలం లోని పెద్దగూడెం గ్రామంలో కొత్తకోట గ్రామానికి చెందిన ఎరుకలి సిలిమర్తి కురుమూర్తి తండ్రి గంగన్న వివిధ గ్రామాలలో పిడిఎస్ బియ్యాన్ని కిలోకి 12 రూపాయల చొప్పున కొనేవాడని ఆ బియ్యాన్ని పక్క రాష్ట్రాలలో అధిక ధరకు అమ్ముకుని జీవనం సాగించే వాడని తెలియజేశారు. ఆ విధంగా సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని పెద్దగూడెం గ్రామంలోని ఒక ఇంట్లో నిలువ చేయగా విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. తనిఖీలలో భాగంగా 94 ప్లాస్టిక్ సంచలలో విలువచేసిన బియ్యాన్ని గుర్తించామని నిందితుడి పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పోలీసులకు అప్పగించామని అన్నారు. తనిఖీలలో గుర్తించిన పిడిఎస్ బియ్యాన్ని వనపర్తి లోని మండల లెవెల్ స్టాక్ సెంటర్ కి తరలిస్తున్నట్టు తెలిపారు.

## గుండెపోటుతో వ్యాపారి మృతి



**పెద్దపల్లి రూరల్ జులై 15 (నినాదంన్యూస్):** పెద్దపల్లి పట్టణానికి చెందిన చికెన్ వ్యాపారి ముజీబ్ రెహమాన్ ఎలియాస్ ముజ్జు గుండెపో టుతో సోమవారం మృతిచెందారు. ముజీబ్ రెహమాన్ కు భార్య, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన మృతికి సంతాపంగా పట్టణంలోని చికెన్ వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పరామర్శిం చారు. ఆయన వెంట సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్,దొడ్డు పెల్లి జగదీష్ లున్నారు.

## కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటా..

**బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు రూ. 8.80 లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ అరవింద్**





**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మరోసారి అండగా నిలిచారు నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి. సోమవారం నిజామాబాద్ లోని ఎంపీ కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ - బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన 21 బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు 8.80 లక్షల చెక్కులను అందజేశారు. 2021 సెప్టెంబర్ 17 వ తేదీన నిర్మల్ సభలో కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా చేతుల మీదుగా అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ - బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీని ద్వారా ఎంపీ అర్వింద్ ఇప్పటి వరకు 186 మంది బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానన్నారు. కార్యకర్తలను ఆపదలో ఆదుకోవడం అదృష్టంగా భావిస్తానన్నారు. ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు, నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాల కుటుంబ సభ్యులు ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు.

## బొమ్మెన పెద్ద పెద్దన్న కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలి




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం న్యూస్):** తన పొలం కు వెళ్లే దారిలో రోడ్డు వేసి ఇబ్బంది పెడుతున్నారని న్యాయం కోసం కోర్టును ఆశ్రయించగా తనపై హత్యాయత్నంకు యత్నించిన వారిపై చ ర్యలు తీసుకుని న్యాయం చేయాలని బొమ్మెన పెద్ద పెద్దన్న భార్య సీపీని కోరారు. సోమవారం పోలీసు కమిషనర్ కార్యాలయంలో సీపీకి కలిసి తన గోడును వెల్లబోసుకున్నారు. నందిపేట్ మండలం తల్వేద గ్రామానికి చెందిన బొమ్మేన పెద్ద పెద్దన్న అనే రైతు మాదిగ కులానికి చెందిన వ్యక్తి పొలం కు వెళ్లే దారి విషయంలో గొడవకై గత కొన్ని సంవత్సరాలుగా ఇతని పొలం లోంచి రోడ్డు వేసి ఇతన్ని చాలా ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయంపై న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నం:52/2023 25.3.2023 నమోదు చేసి, చార్జ్ షీట్ చేయకుండా వదిలేశారు. కొన్ని రోజుల క్రితం బొమ్మన పెద్దన్న పొలంలో ఉన్నటువంటి బోరు బావిలో 25.6.2024 రోజున రాళ్ళు వేసి,పంట వేయనియ కుండా తనను మానసికంగా అతను ఇబ్బంది పడేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని విషయమై పోలీసులను సంప్రదించినా కానీ జీరో ఎఫ్ ఐ ఆర్ చేసి వాళ్ళని మళ్లీ వదిలేశారు. ఇప్పుడు అవుల్దపురం సాయి రెడ్డి అనే వ్యక్తి ప్రోత్సాహంతో నలుగురు కురుమే కులానికి చెందిన వ్యక్తులు బొమ్మెన పెద్దపెద్దన్న పై దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించారు. ఈ దాడిలో బొమ్మన పెద్ద పెద్దన్న పక్కటెముకలు తొమ్మిది చోట్ల , వెన్నుముక రెండు చోట్ల విరిగి చికిత్స పొందుతున్నాడు. దీంతో పోలీసులకు కంప్లయింట్ చేయగా పోలీసులు నలుగురి పై కేసు నమోదు చేశారు. కానీ ఈ హత్య యత్నానికి కారణమైన అవుల్ధపురం సాయా రెడ్డి పేరు ఫిర్యాదులో చేర్చితో అతని పేరు తీసుకోలేదని, 07-07-2024 రోజున ఏసీపీ కార్యాలయం లో విచారణ కొరకు తల్వేధ గ్రామానికి రావడం జరిగింది, దీనికి కారణం సాయ రెడ్డి అని చెపితే అతని పేరు చెప్పకు అని అందరి ముందు బెదిరించారని, రికార్డు స్టేట్మెంట్ చేయగా అతని పేరు చెప్తే కట్ చేశారని కావున ఈ దాడి కి కారణమైన ఆవుల్ధపురం సాయారెడ్డి పై కేసు నమోదు చేయాలని సీపీని కోరారు. తమ భర్తపై హత్యకు యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, తదితరులున్నారు.

## జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీలో అలరించిన స్వాగతోత్సవ్ వేడుకలు




**జగిత్యాల,జూలై 15 (నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో స్వాగతోత్సవ్ పేరిట నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు బహుమతులు అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. మొబైల్ ఫోన్ వాడకంపై చేసిన నాటిక చూపరులను ఆలోచింపజేసింది. మొబైల్ వల్ల కలిగే అనర్ధాలను నాటిక రూపంలో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీ బీయ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికారావు, అజిత, రజిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వారహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం న్యూస్):** నగరంలోని కోటగల్లి బంగారు మైసమ్మ ఆలయంలో గత తొమ్మిదిరోజులుగ వారహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభావంగా నిర్వహించారు. సోమవారం చివరి రోజు వారహి అమ్మవారి అభిషేకం, అర్చన, హారతి, పూర్ణాహుతి, కార్యక్రమన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదగా జరిపించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ఆషాడ మాసం లో కోటగల్లీ లోని వారహి అమ్మ వారి నావరాత్రి ఉత్సావాలు నిర్వహిస్తున్న చింతకాయల రాజేందర్, కమిటీ సభ్యుల కు శుభాకాంక్షలు తెలుపుతు అమ్మ వారి ఆశీర్వాదం ఇందూరు నగర ప్రజలందరి పై ఉండలని ప్రజలందరు సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యా లతో ఉండాలని అమ్మ వారికీ మొక్కలు చెల్లించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతరెడ్డి దేవేందర్, ఆలయ కమిటీ కన్వీనర్ ధర్మాపురి, కార్తీక్, హరీష్ రెడ్డి, సుగంధం హరీష్,భాస్కర్, సతీష్, ఆనంద్, రాకేష్, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన



**పెద్దపల్లి రూరల్, జులై 15 (నినాదం) :** జూలపల్లి మండలం కాచాపూర్ నుండి నిట్టూరు రూ.12 కోట్లలో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కుమ్మరికుంట వరకు డబుల్ రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. జూలపల్లి మండల కేంద్రంలోని హుసేన్ మియా వాగు పై వంతెన నిర్మాణం కోసం రూ.6.50 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తామన్నారు.

## పదవి విరమణ చేసిన హెూమ్‌గార్డుకి వీడ్కోలు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 15 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ హెూమ్ గార్డు విభాగంలో పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాల యంలో నిర్వహించారు. విరమణ చేసిన సిబ్బందికి సోమవారం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ శాలువలతో సత్కరించి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. హెూమ్ గార్డు వి. గంగారెడ్డి నెంబర్ 83 హెూమ్ గార్డు శాఖలో " పదవి విరమణ " పొందినారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ ల్మేశ్వర్ సింగెనవార్ మాట్లాడుతూ ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని, మీరు డిపార్టుమెంటలు చేసిన సేవలు ఎంతోఘనసీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని మీరు , మీ కుటుంభ సభ్యులు అయురారోగ్యా లతో ఉండాలని మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్ ( హెూమ్ గార్డు విభాగం ) హెచ్. సతీష్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## కార్పొరేటర్ శ్రీనివాస్ దాతృత్వం పిల్లల చదువుల కోసం చేయూత



**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ నేపాల్‌కు చెందిన నిరుపేద విద్యార్థుల చదువుల కోసం చేయూతనందించారు. నేపాల్ కు చెందిన సంతోష్ కళావతి అనే దంపతులు బతుకు తెరువు కోసం కరీంనగర్ కు వచ్చి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పనిచేస్తూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఆసీస్ 10, కార్తీక్ 8, ఒక కుమార్తె సాన్విక 6 ఉన్నారు. పిల్లలను చదివించలేని నిరుపేద పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఉన్న విషయాన్ని కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తీగలగుట్టపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించారు. పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్ ఇతర సామాగ్రిని కార్పొరేటర్ శ్రీనివాస్ అందించారు. పిల్లల తల్లిదండ్రులు ఈ సందర్భంగా కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హనుమాన్ దేవాలయ భూమి కబ్జాపై విచారణ జరపాలి

**సామాజిక కార్యకర్త మహ్మద్ రఫీక్**





**సుల్తానాబాద్, జూలై 15 (నినాదం న్యూస్):** హనుమాన్ దేవాలయ భూమి కబ్జా పై విచారణ జరపాలని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ము న్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లులకు సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీక్ సోమవా రం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ వీ ధిలోని హను మాన్ దేవాలయంకు చెందిన భూ మిని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కబ్జా చేశా రని సామాజిక కార్యకర్త మహమ్మ ద్ రఫీ ఆరోపించాడు. వినతి పత్రం సమర్పించిన అనంతరం మహ్మ ద్ రఫీక్ మాట్లాడుతూ సుల్తానాబాద్ ప ట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాజీ వ్య వసాయ మార్కెట్ చైర్మన్ గజ బింకర్ జగన్ హనుమాన్ ఆలయ భూమిని ఆక్రమించుకొని అట్టి భూమిలో మున్సిపాలిటీ అనుమతులు లేకుం డా భవన నిర్మాణం చేశారని చెప్పారు. అధికా రులు అక్రమ కట్టడాలపై పూర్తి స్థాయిలో విచా రణ జరిపి దేవాలయ అభివృద్ధి కోసం వినియోగించాలని కోరారు.

## భవిష్యత్ తరాన్ని కాపాడుకునేందుకు తప్పనిసరిగా మొక్కలు నాటాలి

- ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి
- పర్యావరణాన్ని పరిరక్షించేందుకు దోహదపడతాయి..
- ఇంటికి ఆరు చొప్పున మొక్కలు నాటాలి.. వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలి..
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం



**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):** శాతవాహన యూనివర్సిటీలో వనమహోత్సవం మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ భవిష్యత్తు తరాన్ని కాపాడుకునేందుకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన 75 వనమహోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వన మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నదని తెలిపారు. ఒకప్పుడు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సంజయ్ గాంధీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాన్ని కాపాడుకునేందుకు, పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఆరు మొక్కలు విధిగా నాటాలని, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన పూలు, పండ్ల మొక్కలను అధికారులు అందిస్తారని తెలిపారు. ప్రజల సహకారంతోనే మొక్కల సంరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. యూనివర్సిటీ నిర్మాణం సందర్భంగా ఇన్ని మొక్కలు కనిపించలేదని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ హయంలో యూనివర్సిటీ శంకుస్థాపన జరిగిందని తెలిపారు. అప్పుడు తాను మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నానని పేర్కొన్నారు. 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ కేటాయించడం జరిగిందని తెలిపారు. అప్పుడు కేసిరెడ్డితో పాటు అధికారులను తీసుకొచ్చి స్థల సేకరణతో పాటు యూనివర్సిటీ నిర్మాణానికి కృషి చేశామని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటేందుకు అధికారులు, విద్యార్థులు, సిబ్బంది కృషి చేయాలని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 43 లక్షల మొక్కల పెంపకానికి ప్రభుత్వం లక్ష్యం విధించిందని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజలు తమ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మొక్కకు అధికారులు జియో టాకింగ్ చేయాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే మొక్కలే నాటాలని, ఈఅంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆక్సిజన్, నీడ, పండ్లు పూలు అందించే మొక్కలు నాటాలని సూచించారు. తల్లి పేరు మీద, కుటుంబసభ్యుల పేరు మీద, ఇష్టం వచ్చిన వారు పేర్ల మీద మొక్కలు నాటవచ్చని పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను అందరు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ వరప్రసాద్, ఆర్డీఓ కే మహేశ్వర్, డీఆర్డిఓ శ్రీధర్, డిఎఫ్ఓ బాలమణి, తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో ప్రభు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శుభవార్త చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రెండు లక్షల రుణమాఫీకి మార్గదర్శకాలు విడుదల.
- ఇచ్చిన మాట తప్పని రేవంత్ సర్కార్.
- రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం.
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్.



**జమ్మికుంట, జులై 15 (నినాదం న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త తెలిపిందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే చాలావరకు అమలు చేశాయని అందులో భాగంగానే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించినట్లు ప్రణవ్ తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎంతో కాలంగా రైతులు ఎదురుచూస్తున్న రుణమాఫీకి ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆగస్టు 15 లోపల రెండు లక్షల రుణమాఫీ చేస్తానని పార్లమెంటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ తెలిపిన వివరాల ప్రకారం 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న రుణాలకు రుణమాఫీ వర్తిస్తుందని దానికి అనుకూలంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రణవ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని ఇది చేతల ప్రభుత్వమే తప్ప మాటల ప్రభుత్వం కాదని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సమర్థవంతమైన పాలనను రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ విషయంలో మరో ముందడుగు వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీల నే కాకుండా మరిన్ని పథకాలను ప్రజల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని ఆయన ఈ సందర్భంగా ఆశ భావం వ్యక్తం చేశారు.

## అబార్షన్లకు పాల్పడుతున్న హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోండి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు**



**జమ్మికుంట, జులై 15(నినాదం న్యూస్):** హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో గల ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి యదేచ్ఛగా బృణ హత్యలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకుని బృణ హత్యలకు సహకరిస్తున్న వైద్యులను గుర్తించి వారి గుర్తింపును రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు టేకుల శ్రావణ్ పర్లపల్లి నాగరాజు. వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా జమ్మికుంట హుజురాబాద్ పట్టణాల్లో అబార్షన్లకు అడ్డగా మారి సంచలనం హాస్పిటల్స్ పై జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. హుజురాబాద్ జమ్మి కుంట ప్రాంతంలో విచ్చలవిడిగా వెలిసినటువంటి ఆసుపత్రులపై అదేవిధంగా స్కానింగ్ సెంటర్లు ల్యాబ్‌లపై చర్యలు తీసు కోని పేద ప్రజల వైద్య అవసరాలను ఆసరాగా చేసుకుని స్కానింగ్‌లు పరీక్షల పేరిట వేలాది రూపాయలు దండుకుంటూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారు ఇట్టి ఆసుపత్రులకు సంబంధించినటువంటి వారికి సంబంధించిన మెడికల్ షాప్ లలోనే మం దులు తీసుకోవాలని సూచిస్తూ మెడికల్ మాఫియా కొనసాగిస్తున్నారు. గతంలో సైతం లింగనిర్ధారణ పరీక్షలు చేసి పట్టుబడిన ఆసుపత్రులపై నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి. ఈ హాస్పటల్ లను గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి సదరు ఆసుపత్రులపై స్కానింగ్ సెంటర్‌లపై మెడి కల్‌షాప్‌లపై శాఖా పరమైన చర్యలు తీసుకొవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ కమటం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను అధిక ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**జగిత్యాల,జులై 15 (నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతమ్‌రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరు తూ జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికా రులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించ డంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని, అన్నీ ఆఫీసుల్లో ఫాగ్ స్ప్రే చేపియాలని, జిల్లా అంత చేసి మన ఆఫీసు కూడా సానిటేషన్ చేయాలని అది. కారులకు ఆదేశాలు. జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాం బాబు, గౌతమ్ రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డిఒలు మధు సుధన్, ఆనంద్‌కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ..

**యువతి యువకులు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలి..**
**హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం అభ్యర్థి షేక్ సాజిద్ అలి..**



**జమ్మికుంట, జులై 15 (నినాదం న్యూస్) :**జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలకు సంబంధించి ఐదు జోన్ల లో యువజన కాంగ్రెస్ కమిటీల ఎన్నికలకు షెడ్యూల్ వెలవడించడం జరిగింది. ఇందులో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, నియోజకవర్గస్థాయి కమిటీల ఏర్పాటుకు సభ్యత్వ నమోదు జులై 9 న ప్రారంభించబడి నామినేషన్లు 11 జులై ఉదయం 9 గంటల నుండి 20 జూలై సాయంత్రం 5 గంటల వరకు మరియు అభ్యంతరాలు 12 జులై నుండి 21 జూలై వరకు నామినేషన్ల పరిశీలన 22 జూలై నుండి 26 జూలై వరకు నామినేషన్ల ఖరారు 28 జూలై వరకు ఎన్నికల కార్యాచరణను అనుసరించి కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రక్రియ కొనసాగుతుంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా పిఆర్ఓతోపాటు జెడ్ఆర్ఓ లను నియమించి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. 35 సంవత్సరాల లోబడిన యువతి యువకులు తమ ఓటును నమోదు చేసుకొని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు అయి యువతకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో భాగంగ కృషి చేయాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ మొత్తం ఆన్లైన్ ద్వారా నిర్వహించటం జరుగుతుంది. కావున యువతి యువకులు విత్ ఐవైసీ మొబైల్ యాప్ ద్వారా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకొని ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థి షేక్ సాజిద్ అలీ ఓ ప్రకటనలో తెలిపారు.

## గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):** మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ని మానకొండూరు నియోజకవర్గ శాసన సభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థినిల తల్లిదండ్రులు అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేయగా ఈరోజు పాఠశాలను సందర్శించారు. విద్యార్థులందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ, పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండి అపరిశుభ్రంగా ఉండడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుండే బీసీ వెల్ఫేర్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మళ్ళీ పది రోజుల తర్వాత పాఠశాల సందర్శిస్తాను సమస్యలు పరిష్కరానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను, గురుకుల పాఠశాలలో చదువు కునే విద్యార్థులు బాగా చదువుకోవాలంటే సమస్యలు పరిష్కరిం చాలని అపరిశుభ వాతావరణంలో పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు స్థానిక శాసనసభ్యులగా విద్యార్థులకు సరైన సదు పాయాలు కల్పించాల్సిన బాధ్యత నాపై ఉంది కనుక వెంటనే పాఠశాల సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడి బడిబాట..



**జగిత్యాల,జూలై 15 (నినాదం న్యూస్):** జగిత్యాల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో "అమ్మ మాట-అంగన్వాడి బాట" పేరుతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని విద్యానగర్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ వీరలక్ష్మి పాల్గొని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు కొత్త సిలబస్ ప్రకారం ప్రీ స్కూల్ విద్యను అందించడం జరుగుతుందన్నారు. పిల్లలకు పోషకాహారాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు పిల్లల ఎత్తు,బరువులను కొలుస్తూ వారి పోషణ స్థాయిని అంచనా వేసి తల్లిదండ్రులకు తగిన సూచనలు, సలహాలు అందించడం జరుగుతుందన్నారు. లోప పోషణ కలిగిన చిన్నారులకు అదనపు ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. తల్లులు, మహిళా సంఘాల సభ్యులు పిల్లలను తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవితా రాణి, అంగన్వాడి టీచర్లు అరుణ, రజిని, యతీశ్వరి, జయమాల, అంజలి, కళావతి, మాధవి, నీలవేణి, భాగ్యలక్ష్మి, సీమ, లక్ష్మి, శివ ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ ఎంక్వయిరీ తప్పించుకోవడానికే కేంద్ర మంత్రిని కలిసిన మేయర్

- కార్పొరేషన్ అభివృద్ధిపై ఆలోచన చేయకుండా సమీక్ష చేసిన మంత్రి పొన్నంపై విమర్శలా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు




**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):** కరీంనగర్ నగర మేయర్ వై సునీల్‌రావు నిన్న కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలవడం కలవడం వెనక పెద్ద పథకమే వేశారని కాంగ్రెస్ కార్పొరేటర్లు విమర్శించారు. నేడు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు నగరంలోని డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ,తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడానికి, తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై జరుగుతున్న విజిలెన్స్ విచారణ నుండి తప్పించుకోవడానికి పాలకవర్గ సభ్యులతో కలిసి మేయర్ సునీల్ రావు నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలవడం జరిగింది. గడచిన 4సంవత్సరాలలో మేయర్ సునీల్‌రావు బండి సంజయ్‌ని ఎన్నోసార్లు తిట్టినారు. మున్సిపల్ అభివృద్ధి కోసం ఒక రూపాయి కేంద్ర నిధులు తీసుకురాలేదని బండి సంజయ్ పై విమర్శలు చేసినారు. పాలకవర్గ సభ్యులతో మేయర్ సునీల్ రావు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలవడంతో బిఆర్ఎస్ బిజెపి అనైతిక పొత్తు బహిర్గతమైంది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత ఎంపీ బండి సంజయ్ కేంద్రమంత్రి కాగానే సునీల్ రావుకు అభివృద్ధి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నిస్తున్నాం. వినోద్ కుమార్ కు మీరు ద్రోహం చేశారని 25 మంది కార్పొరేటర్లు చేసిన ఫిర్యాదుతో పార్టీ నుండి సస్పెండ్ చేసినది వాస్తవమేనా. కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యునిగా ఈ ప్రాంతం పై అవగాహన ఉన్న వ్యక్తిగా ఈ జిల్లా మంత్రిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తే తప్పు ఎలా అవుతుంది. స్వలాభం లేనిదే మేయర్ సునీల్ రావు ఎలాంటి పనులు చేయరని, కేవలం తన వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడానికే కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలవడం జరిగిందనేది వాస్తవం . ఈ సమావేశంలో కార్పొరేటర్లు కాశెట్టి శ్రీనివాస్, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్, మెండి మార్షల్, ఆకుల ప్రకాష్, వైద్యుల అంజన్ కుమార్, పడిశెట్టి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం బోనాలకు ప్రతీక

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం బోనాలకు ప్రతీక అని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనాలు ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జోతి ప్రజ్వలన చేసి నవదుర్గా చిత్రపటానికి పూల మాల వేసి ఉత్సవాలను రెట్టింపు ఉత్సాహంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన రాష్ట్రంలో బోనానికి ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అన్ని మతాల వారు అన్ని కులాల వారు బోనాలను అట్టహాసంగా నిర్వహిస్తు తెలంగాణ రాష్ట్రానికే ప్రతికా ఉన్నదని తెలుపుతూ మత సామరస్యాన్ని కాపడడంలో సైతం చాలా కీకలంగా వ్యవహరిస్తుందని వారు చెప్పారు. బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా విదేశాల్లో సైతం విదేశాల్లో సైతం ఉత్సాహంతో వేడుకగా నిర్వహిస్తూ సకల శక్తులను ప్రసాదించే గొప్ప ప్రక్రియా అని గుర్తు చేశారు. ఆషాఢ మాసం రాగానే బోనాలను ప్రత్యేకంగా ఉత్సవంలా నిర్వహిస్తారని రాష్ట్ర రాజధాని అయిన హైద్రాబాద్ లో ఉజ్జేయని మహంకాలి మాతకు బోనం సమర్పించి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా సపరివార సమేతంగా అందరు పాల్గొని వనదేవతల యొక్క ఆశీస్సులను పొందుతారని చెప్పారు. పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా రెట్టింపు ఉత్సాహంతో ఆకాశమే హద్దుగా నిర్వహించడం జరుగుతున్నదని ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను ప్రకృతి సరిగ్గా ఉండాలని, వర్షాలు సకాలంలో కురువాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వహిస్తారని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి అంభా భవాని అంభే భవాని తెలంగాణం సమర్పించింది ఒక బంగారు బోనం జాతరో జాతర బాల్కంపేట ఎల్లమ జాతర నృత్యాలు చాలా ఆకర్షించింపజేశాయి. సుమారు 120 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా 50 మంది పోతురాజుల వేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల రక్షణకు మంత్రి ఆదేశం

- మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణకు ఆదేశం
- మంత్రి పొన్నంను కలిసి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నేతలు.
- మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా.
- మున్సిపల్ కౌన్సిలర్లకు హామీ ఇచ్చిన మంత్రి పొన్నం
- సమావేశంలో కాంగ్రెస్ నేత పొనగంటి మల్లయ్య.





**జమ్మికుంట, జులై 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న భూ కబ్జాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రక్షించాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొనగంటి మల్లయ్య తెలిపారు. సోమవారం జమ్మికుంటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఆయన మాట్లాడుతూ,గతకొద్దిరోజులుగా వివిధ దినపత్రికల్లో భారీ ఎత్తున ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని కోట్లాది రూపాయల విలువైన భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వచ్చిన వార్తలను చూసి ఈ విషయంపై మంత్రి పొన్న ప్రభాకర్ ను కలిసి వివరించగా వెంటనే స్పందించిన అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములపై వెంటనే విచారణ చేపట్టాలని రాష్ట్ర ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మల్లయ్య తెలిపారు. ఈమధ్య కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన, అవినీతి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ భూ ఆక్రమణలపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని అప్పటి అధికార పార్టీ నేతలు తమ ఇష్టారాజ్యంగా భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని మరికొంతమంది తమ కబంధ హస్తాలలో కోట్లాది రూపాయల విలువైన భూమిని ఉంచుకొని కబ్జాకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వస్తున్న వార్తలపై మంత్రి స్పందించి వాటి రక్షణ కొరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లగా మంత్రి సీరియస్ అయినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అన్యాక్రాంతం చేస్తున్న వారిని ఉపేక్షించేది లేదని నిరుపేదలకు చెందాల్సిన భూములను తమ స్వార్థం కొరకు కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి ప్రభాకర్ అన్నట్లు అన్న తెలిపారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో సానిటరీ విభాగంలో అవినీతి బాగా జరిగిందని తప్పుడు బిల్లులు పెట్టి లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డట్లు మంత్రికి విన్నవించగా ఆయన స్పందించినట్లు మల్లయ్య తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ సూచనల మేరకు మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తామని ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో మా దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘ భవనం విషయంలో కూడా భూకబ్జాదారులు జీవో నెంబర్ 58 59 ని అడ్డం పెట్టుకొని జరిగిన అక్రమాలపై కూడా విచారణకు రంగం సిద్ధమైందని ఇకపై ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించిన సహించేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రావికంటి రాజు బొంగొని వీరన్న గౌడ్ దేశిని సదానందం పిట్టల రమేష్ ఎలగందుల శ్రీహరి కుతాడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాసన, ఉపవాసాలకు ఉద్దిష్ట మైనది

# దక్షిణాయణం

మన పూర్వికులు సూర్య భగవానుని గమనం ప్రకారం యుగాలుగానూ, యుగాలను సంవత్సరములుగానూ, సంవత్సరములను మాసములు గానూ, మాసములను వారములు గానూ, వారములను రోజులు గానూ, రోజులను జాములు గానూ, జాములను ఘడియలు గానూ కాల గమనాన్ని తెలుసుకోవటానికి విభజించారు. సంవత్సరంలో ఉన్న 12 మాసములను రెండు ఆయనాలుగా విభజించారు. సూర్య భగవానుడు మకర రాశిలో ప్రవేశించినప్పుడు ఉత్తరాయణం, కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు దక్షిణాయణం ఏర్పడతాయి. ఖగోళ శాస్త్రం ప్రకారం జనవరి 15 నుంచి జూలై 16 వరకు ఉత్తరాయణం, జూలై 17 నుంచి జనవరి 14 వరకు దక్షిణాయనం అని అంటారు. సాయన ఉత్తరాయణం ప్రతి సంవత్సరం డిశంబర్ 21–22 తేదీల్లో ప్రారంభం అవుతుంది. అలాగే సాయన దక్షిణాయణం జూన్ 21–22 తేదీల్లో ప్రారంభం అవుతుంది. అయితే భారతీయ గ్రహగణితం నిర్ణయ గణితం కాబట్టి ఆయనాంశ కారణంగా సాయన, నిర్ణయ సంక్రాంతుల్లో ఇలా మార్పు కననిపిస్తుంది. ఖగోళ శాస్త్రం ప్రకారం.. సూర్యుడి గమనంలో మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని తెలుసు. కానీ సూర్యోదయాన్ని గమనిస్తే, అది తూర్పు దిక్కున జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది ఏడాదిలో 2 రోజులు మాత్రమే. అవి మార్చి 21, సెప్టెంబరు 23. మిగతా ఆరు నెలలు ఈశాన్యానికి దగ్గరగా, మరో 6 నెలల ఆగ్నేయానికి దగ్గరగా సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని ఉత్తరాయణం అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు. సూర్య గమణాన్ని బట్టి మన భారతీయులు కాలాన్ని రెండు భాగాలుగా విభజించారు . భూమధ్యరేఖకు ఉత్తరదిశలో సూర్యుడు కనిపిస్తే ఉత్తరాయణమని, దక్షిణంగా సంచరించినప్పుడు దక్షిణాయమని అన్నారు. ఏడాదిలో 6నెలలు ఉత్తరాయణం.. 6నెలలు దక్షిణాయనం. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి నప్పుడు ఉత్తరాయణం.. కర్కాటక రాశిలోకి ప్రవేశించి నప్పుడు దక్షిణాయనం ప్రారంభమవుతుంది. సంక్రమణం ప్రవేశించిన తరువాత మొదటి 6గంటల 49 నిముషములు పుణ్యకాలంగా, 2 గంటల 16 నిమిషములు అత్యంత పుణ్యకాలంగా శాస్త్రములందు చెప్పబడింది. ఆ సమయంలో స్నాన, దాన, జపాదులేవైనా అధిక ఫలితాలనిస్తాయి. ఆధ్యాత్మిక పరంగా ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇలాంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సాయం ఎంతో అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం అయ్యింది. శ్రీహరి ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్లి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు నిద్రలేస్తారు. ఈ సమయంలో యోగులు, మఠాధిపతులు చాతుర్మాస దీక్షను చేపడతారు. శాస్త్రీయంగా దక్షిణాయనంలో సూర్యకాంతి భూమి మీద తక్కువగా ప్రసరిస్తుంది. ఫలితంగా జీవులలో రోగ నిరోధకశక్తి క్షీణించి రోగాల బారిన పడతారు. వీటిని నిరోధించడానికి ఈ కాలంలో బ్రహ్మచర్యం, ఉపసాన, తరుచుగా ఉపవాసాలు, పూజలు, వ్రతాల పేరుతో పాటించే నియమాలు రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. ఎలా చూసిన దక్షిణాయనంలో చేసే జప, దాన, పూజలు ఆరోగ్యాన్ని, అధ్యాత్మిక అనుభూతుని ప్రసాదించడంతో పాటు పరమాత్మ పాదాలను చేరుస్తాయి. దక్షిణాయనంలో పిండ ప్రదానాలు, పితృ తర్పణాలు చేయడం, సాత్వికాహారం ఫలితాన్నిస్తాయి. ముఖ్యంగా దక్షిణాయనం లోనె పితృ దేవతలు తమ సంతానం ఇచ్చే శ్రాద్ధాలు, విశేష తర్పణాలను స్వీకరించేందుకు భూమిపైకి వస్తారని అంటారు. ఈ సమయంలోనే పితృదేవతారాధనకు సంబంధించిన మహాలయ పక్షాలు వస్తాయి. పితృదేవతలను సంతృప్తిపరిస్తే, వారి అను గ్రహంతో సంతానాభివృద్ధి జరుగుతుంది. శ్రాద్ధాదులు నిర్వహించక పోవడం కూడా సంతాన లేమికి ఒక కారణమని పెద్దలు పేర్కొంటారు. బతికుండగా తల్లిదండ్రుల సేవ, మరణించాక శ్రాద్ధాలు చేయడం విధి, ఎంతో ముఖ్యం, శుభప్రదం. పితృ రుణం తీర్చుకోవడానికి అది మార్గం. అంతేకాదు కని పెంచిన తల్లిదండ్రులకు అది ఒక కృతజ్ఞతా పూర్వక చర్య. ధ్యానం, మంత్ర జపాలు, సూర్యోదయానికి ముందే లేచి పవిత్ర నదుల్లో స్నానాలు, పిండ ప్రదానాలు, పితృ తర్పణాలు, సాత్వికాహారం (శాకాహారం) తీసుకోవడం, అవసరంలో ఉన్న వారికి దానం చేయడం, అన్నదానం, తిల (నువ్వుల ) దానం, వస్త్ర దానం, విష్ణు పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, సూర్యారాధన, ఆదిత్య హృదయ పారాయణం చేస్తే అవి శరీరానికి, మనసుకు మేలు చేస్తాయని, పాపాలు తొలగి పోతాయని శాస్త్రాలు తెలుపుతున్నాయి. ఈ ఏడు జూలై 16న దక్షిణాయనం ప్రారంభం కానుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# పాముకాటు

## పట్ల అవగాహన అవసరం

అవని

పాములు క్రెటేషియస్ కాలం అనగా 150 మిలియన్ సంవత్సరాల పూర్వం బల్లుల నుండి పరిణామం చెందినట్లు భావిస్తారు. సర్పాలకు సంబంధించిన విజ్ఞానాన్ని 'సర్పెంటాలజీ' లేదా 'ఒఫియాలజీ' అంటారు. ప్రతి సంవత్సరం జూలై 16న ప్రపంచ పాముల దినోత్సవం జరుపుకుంటారు. భారత దేశంలో, హిందువులు పాముల్ని నాగ దేవతలుగా పుజిస్తారు. పాములు లేదా సర్పాలు పొడవుగా, పొలుసులు కలిగి, కాళ్లలేని, భూచరాలైన సరీసృపాలు. ఇంతవరకు పాములలో 2,900 జాతులను గుర్తించారు. ఇవి అంటార్కిటికాలో మినహా ప్రపంచ మంతటా విస్తరించి ఉన్నాయి. ఇందులో చాలా వరకు విషపూరితం కావు. మొత్తం ఇరవై కుటుంబాలలో మూడింటికి చెందినవి మాత్రమే హానికరమైనవి. పాములకు చెవులు ఉండవు. భారతదేశంలో అనేక రకాల పాములు ఉన్నా వాటిలో విషపూరిత మయినవి కొన్ని మాత్రమే. ముఖ్యంగా నాగుపాము, రక్త పింజరి, కట్లపాము, రాచనాగులలో విషం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 'ప్రతి సంవత్సరం 50 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పాటుకాటుకు గురవుతున్నారు. 50వేల మంది మనుషులు పాము కాటు మూలంగా చనిపోతున్నారని అంచనా. ప్రపంచంలో ఒక్క ఐర్లాండ్ దేశంలో మాత్రమే పాములు లేవు. మిగిలిన అన్ని ప్రాంతాల్లో 3 వేల జాతుల పాములున్నాయి. మన దేశంలో ఉన్న 250 జాతులలో 52 విష సర్పాలు. అమెరికా, ఆస్టేలియా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో పాము కాటు మరణాలు పదుల సంఖ్యల్లో ఉంటున్నాయి. అతి పొడవైన పాము...అనకొండ, దక్షిణ అమెరికాలోని అనకొండ పొడవు రమారమి 5.5 మీటర్లు. (18 అడుగులు). అతి చిన్న పాము త్రెడ్ పాము...పొడవు 11 సె.మీ. (4.4 అంగుళాలు). వెస్ట్ ఇండీస్ లో కనబడుతుంది. అతి పొడుగాటి కోరలు గల పాము గబూన్ వైపర్... వీటి కోరలు 5 సె.మీ. (2 అంగుళాలు) కంటే ఎక్కువ. అత్యధిక వేగంతో ప్రాకే పాము... ఇది గంటకు 19 కి.మీ. (12 మైళ్ళు) వేగంతో ప్రయాణిస్తుంది. పాములు పూర్తిగా మాంసాహారులు. ఈ పరభక్షకాలు ఎక్కువగా బల్లులు, చిన్న పాములు, జంతువులు, పక్షులు, గుడ్లు, చేపలు, కీటకాలు భుజిస్తాయి. కొన్ని దేశాలలో పాముల్ని ఆహారంగా తింటారు. పాము కాటు వేయటం ద్వారా తన కోరలతో ఏర్పరచిన గాయాన్ని పాముకాటు అంటారు. పాముకాటు విషపూరిత మైనది. అయితే పాము జాతుల యొక్క అధిక భాగం విషపూరితం కానివి ఉన్నాయి. సాధారణంగా ఇవి విషంతో కంటే అదుముట ద్వారా వేటాడిన ఆహారాన్ని చంపుతాయి, విష పూరిత పాములు అంటార్కిటికా మినహా ప్రతి ఖండంలోను కనబడతాయి. పాములు తరచుగా వేట పద్ధతిగా వాటి ఆహారాన్ని కరుస్తాయి, కానీ ఇతర ప్రాణుల నుంచి రక్షించుకునేందుకు తమను వేటాడే వాటిని కూడా కరుస్తాయి. అన్ని పాముకాట్ల యొక్క అత్యంత సాధారణ లక్షణాలు అధిక భయం, కలవరం, మానసిక అస్థిరత్వం, ఈ లక్షణాలు వికారం, వాంతులు, అతిసారం, తల తిరుగుట, మూర్ఛ, గుండె వేగంగా కొట్టుకోవడం, చల్లని, తడి గల చర్మం వంటి వాటికి కారణం కావచ్చు. పాము కాటుకు గురైన రోగికి ముందు ధైర్యం చెప్పాలి. విషసర్పం కాటుకు గురైనప్పుడు నోటివెంట నురుగు, చూపు రెండు దృశ్యాలు కనిపించడం, తలనొప్పి, తల తిరుగుడు వం టి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ప్రి పెరాల్టిక్, పెరాల్టిక్ లక్షణాలుగా విభజిస్తారు. ఈ లక్షణాలు కనిపిస్తే రోగికి యాంటీ వెనమ్ డోసు ఇవ్వాలి. చాలా ప్రాంతాల్లో పాము కాటు విషానికి సరైన విరుగుడు చికిత్స అందుబాటులో లేకే బాధితులు పెరుగుతున్నారు. వ్యక్తిని ప్రశాంతంగా ఉంచాలి. తీవ్రమైన ఒత్తిడి చర్యల వలన రక్త ప్రవాహం పెరుగుతుంది, వ్యక్తి దెబ్బతినే ప్రమాదం ఉంది. గాయపడిన వ్యక్తి భయాందోళనలకు, కలవర పాటుకు గురి కాకుండా సానుకూలంగా ధైర్యం చెప్పాలి. రవాణా ఏర్పాట్ల కోసం, సమీపం లోని ఆసుపత్రి అత్యవసర గది కోసం "కాల్ ఫర్ హెల్ప్"కు ఫోన్ చేయాలి. సాధారణంగా అన్ని ప్రాంతాల ఆసుపత్రులలో తరచుగా పాము విషానికి విరుగుడు మందు ఉంటుంది. గుండె, శరీరం యొక్క ఇతర అవయవాలకు పాముకాటుకు గురైన అంగం నుండి రక్త సరఫరాను తగ్గించేందుకు పాముకాటుకు గురైన అవయవము గుండె స్థాయికి క్రింద ప్రయోజనాత్మక స్థానంలో ఉంచేందుకు కచ్చితంగా ప్రయత్నించాలి. అమెరికన్ మెడికల్ అసోసియేషన్, అమెరికన్ రెడ్ క్రాస్ సహా అనేక సంస్థలు పాముకాటును సబ్బు, నీటితో శుభ్రం చేయ వచ్చునని సిఫార్సు చేశాయి. పాముకాటుకు గురైన వ్యక్తికి తినేందుకు లేదా తాగేందుకు ఏమీ ఇవ్వకూడదు. ముఖ్యంగా వినిమయ మద్యం ముఖ్యమైనది. ఇది ఉద్రేకాన్ని పెంచి విషాన్ని రక్తనాళాలలో వేగంగా కలిసేలా చేస్తుంది. ప్రత్యేకంగా వైద్యుని ఆధ్వర్యంలో మినహా ఉత్ప్రేరకాలు లేదా నొప్పి మందులు ఇవ్వకూడదు. కాటుకు గురైన అవయవమును బిగుతుగా చేసి వాపుకు గురి చేయగల వస్తువులను లేదా దుస్తులను తొలగించాలి (వలయాలు, కంకణాలు, గడియారాలు, పాదరక్షలు, మొదలైనవి). సాధ్యమైనంత వరకు వ్యక్తిని మాట్లాడకుండా నిశ్శబ్దంగా ప్రశాంతంగా ఉంచండి. కరచిన చోట కోయ కూడదు. పాము కరచిన చోట ఉన్న గాయంపై ఒక సిరంజిని ఉంచి వాక్యూం పద్ధతి ద్వారా ఆ గాయం నుంచి రక్తాన్ని పీల్చేలా చేసి విషాన్ని తొలగించు కోవాలి.. పాము కరచిన వెంటనే సిరంజి ద్వారా విషాన్ని తొలగించి నట్లయితే గండం గట్టేక్కినట్లే.






## నిర్లక్ష్యంతోనే పాముకాటు

# మరణాలు...

ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నా ఇప్పటికీ ఎంతో మంది ప్రజలు నాటు వైద్య విధానాలను విశ్వసిస్తున్నారు. ముఖ్యంగా పాముకాటుకు గురైనవారికి గోల్డెన్ అవర్స్‌లో (తొలి 3 గంటల వ్యవధిలోగా) మెరుగైన చికిత్స అందక ఏటా 60 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో 75 నుంచి 80% మంది వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే మృత్యువాత పడుతున్నట్టు తాజా అధ్యయన నివేదికలో సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) తేల్చింది. అంతర్జాతీయ పాముల దినోత్సవం సందర్భంగా సీసీఎంబీ ఈ నివేదికను వెల్లడించింది. పాము కాటు బాధితులకు కొన్ని సందర్భాల్లో నాటు వైద్యం సత్ఫలితాలను ఇస్తున్నప్పటికీ క్లిష్ట సమయాల్లో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తున్నదని ఆ నివేదికలో పేర్కొన్నారు. మన దేశంలో 60 రకాలకుపైగా విషసర్పాలు మనుగడ సాగిస్తున్నాయి. వీటి కాటుకు గురైనవారిలో చాలా మందికి ప్రథమ చికిత్సపై అవగాహన లేకపోవడం, నాటు వైద్యాన్ని ఆశ్రయించడం, సకాలంలో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోకపోడంతో పక్షవాతం, కణజాలం నిర్వీర్యమవడం, మెదడులో రక్తం గడ్డకట్టడం వలన 80 శాతం మేరకు మరణాలు సంభివిస్తున్నట్టు సీసీఎంబీ పేర్కొన్నది.

**యాంటీ వినమ్‌తో మరణాల నియంత్రణ...** పాము కాటు బాధితులకు గోల్డెన్ అవర్స్ ముగిసేలోగా యాంటీ వీనమ్ డోస్‌ను అందించగలిగితే ఎన్నో మరణాలను నియంత్రించవచ్చని పరిశోధకులు చెప్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో యాంటీ వీనమ్‌కు భారీ డిమాండ్ ఉన్నది. 80 శాతం యాంటీ వీనమ్‌ను తమిళనాడులోని ఇరులా సహకార సంఘం నుంచి సేకరిస్తున్నారు. అయితే, పర్యావరణ, భౌగోళిక అంశాలను బట్టి సర్పాల విషతీవ్రత భిన్నంగా ఉంటుందని,
ఈ నేపథ్యంలో స్థానిక పరిస్థితులను బట్టి ప్రాంతాలవారీగా యాంటీ వీనమ్‌ను తయారు చేయాల్సిన అవసరం ఉన్నదని పరిశోధకులు స్పష్టం చేశారు.

నినాదం

# మార్కెట్

## కొత్త కలర్ ఆప్షన్‌లో రియల్ మీ జీటీ 6టీ

### 20 నుంచి సేల్స్ షురూ..!



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ జీటీ 6టీ ఫోన్ మరో కలర్ ఆప్షన్ లో త్వరలో భారత్ మార్కెట్లోకి తేనున్నది. త్వరలో అమెజాన్ ప్రైమ్ డే సేల్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రియల్‌మీ తన రియల్‌మీ జీటీ 6టీ ఫోన్‌ను మరో కలర్ ఆప్షన్‌లో తీసుకొస్తోంది. గత మే నెలలో రియల్‌మీ జీటీ 6టీ ఫోన్ భారత్ మార్కెట్లోకి ఎంటరైంది. ఫ్లూయిడ్ సిల్వర్, రేజర్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో లభిస్తున్నదీ ఫోన్. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7+ జెన్ 3 ప్రాసెసర్ తో పని చేస్తుందీ ఫోన్. 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. అమెజాన్ ప్రైమ్ డే సేల్స్ ప్రారంభం సందర్భంగా ఈ నెల 20 అర్ధరాత్రి రియల్‌మీ జీటీ 6టీ ఫోన్ మిరాకిల్ పర్పుల్ కలర్ ఆప్షన్ విక్రయాలు ప్రారంభం అవుతాయి. అమెజాన్, రియల్‌మీ వెబ్ సైట్లలో మాత్రమే ఈ ఫోన్ లభిస్తుంది. రియల్‌మీ జీటీ 6టీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.32, 999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.35,999లకు లభిస్తాయి. రియల్‌మీ జీటీ 6టీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ 5 ఓఎస్ వర్షన్ మీద పని చేస్తుంది. మూడు ఓఎస్ అప్‌డేట్స్, నాలుగేండ్లు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు మద్దతుతో 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 6.78 అంగుళాల ఫుల్ హెచ్డీ + (1264×2780 పిక్సెల్స్) ఎల్టీపీఓ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. 4ఎన్ఎ+ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7+ జెన్3 ప్రాసెసర్ తో పని చేస్తుంది. రియల్‌మీ జీటీ 6టీ ఫోన్ 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ సోనీ ఎల్వైటీ 600 సెన్సర్, 8–మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్355 సెన్సర్ కెమెరాతోపాటు సెల్ఫీలు వీడియో కాల్స్ కోసం 32 మెగా పిక్సెల్స్ సోనీ ఐఎంఎక్స్615 సెన్సర్ కెమెరా ఉంటాయి. ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, 120 వాట్ల సూపర్ వూక్ చార్జింగ్ మద్దతుతో 5500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది.

## దేశంలో 16 నెలల గరిష్ఠానికి చేరిన టోకు ద్రవ్యోల్బణం..

### ధరల పెరుగుదలే కారణమన్న మంత్రిత్వ శాఖ..!



దేశంలో టోకు ద్రవ్యోల్బణం 16 నెలల గరిష్ఠ స్థాయికి చేరింది. ఈ ఏడాది జూన్ నాటికి టోకు ద్రవ్యోల్బణం 3.36 శాతానికి చేరగా అంతకు ముందు నెల మే మాసంలో 2.61శాతంగా ఉన్నది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ఏప్రిల్‌లో టోకు ద్రవ్యోల్బణం 1.26 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాలు, ముఖ్యంగా కూరగాయలు, తయారీ వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో టోకు ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమైంది. టోకు ధరల సూచీ ఆధారంగా జూన్‌లో ద్రవ్యోల్బణం 3.36 శాతంగా ఉందని, ఈ నెలలో ధరలతో ద్రవ్యోల్బణం సైతం పెరిగిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆహార పదార్థాలు, ఆహార ఉత్పత్తి, ముడి చమురు, పెట్రోల్, సహజ వాయువు, ఇతర వస్తువుల పెరుగదలతో పదార్థాల ద్రవ్యోల్బణం జూన్‌లో 10.87శాతం పెరగ్గా.. మేలో 9.82శాతంగా ఉన్నది. కూరగాయల ద్రవ్యోల్బణం జూన్‌లో 38.76శాతంగా ఉంటే.. మేలో 32.42 శాతంగా నమోదైంది. ఉల్లి ద్రవ్యోల్బణం 93.35 శాతం కాగా.. పప్పుధాన్యాల ద్రవ్యోల్బణం జూన్‌లో 21.64 శాతంగా నమోదైంది. ఇంధనం, విద్యుత్ రంగంలో ద్రవ్యోల్బణం మే నెలలో 1.35 శాతం కంటే కొంచెం తక్కువగా 1.03 శాతంగా ఉన్నది. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం జూన్‌లో 1.43 శాతంగా ఉంది. మేలో 0.78 శాతం కంటే ఎక్కువ. ఇది మాత్రమే కాదు, జూన్‌లో వినియోగదారుల ధరల సూచిక (సీపీఐ)లో సైతం పెరుగుదల నమోదైంది. నాలుగు నెలల్లో గరిష్ఠ స్థాయి 5.08శాతానికి చేరింది. ఆహార పదార్థాల ధరల పెరుగుదల సీపీఐపై కూడా ప్రభావం చూపిందని భావిస్తున్నారు.

## ఐక్యూ నుంచి మరో బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్ జడ్9 లైట్ 5జీ

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐక్యూ తన ఐక్యూ జడ్9 లైట్ 5జీ ఫోన్‌ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. బడ్జె ఫ్రెండ్లీగా అందుబాటులోకి వస్తున్న ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్ తో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14తో వస్తున్నది. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 840 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 6.57 అంగుళాల ఎల్‌సీడీ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. ఆక్వా ఫ్లో, మోచా బ్రౌన్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటది. 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8–మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా కూడా ఉంటాయి. ఏఐ ఫీచర్లతో కూడిన ఫోటో ఎడిటింగ్ ఆప్షన్లు కూడా జత చేశారు. ఐక్యూ జడ్9 లైట్ 5జీ ఫోన్ వై–ఫై 5, బ్లూటూత్ 5.4, టైప్ సీ యూఎస్బీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. సెక్యూరిటీ, బయోమెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటది. ఇంకా యాక్సెలరో మీటర్, ఆంబియెంట్ లైట్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్, ఈ–కంపాస్ వంటి సెన్సర్లు ఉన్నాయి. 15వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ జత చేశారు. ఐక్యూ జడ్9 లైట్ 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10,499, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.11,499లకు సొంతం చేసుకోవచ్చు. ఐసీఐసీఐ బ్యాంకు, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డులపై కొనుగోలు చేసిన వారికి, ఈఎంఐ ఆప్షన్లతో కొనుగోలు చేసిన వారికి రూ.500 ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్ లభిస్తుంది. ఈ ఈఫర్ ఈ నెలాఖరు వరకూ ఉంటుంది. ఈ నెల 20 నుంచి ఐక్యూ జడ్9 లైట్ 5జీ ఫోన్ విక్రయాలు మొదలవుతాయి. ఈ–కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్ తోపాటు ఐక్యూ ఈ స్టోర్, ప్రధాన రిటైల్ స్టోర్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉంటుంది.

# 1138 ఈవీ6 కార్లను రీకాల్ చేస్తున్న కియా

దక్షిణ కొరియా ఆటో మేజర్ కియా ఇండియా తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారు 'ఈవీ6 కార్లను స్వచ్ఛందంగా రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. 2022 మార్చి మూడో తేదీ నుంచి 2023 ఏప్రిల్ 14 మధ్య తయారు చేసిన 1,138 కార్లను రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. ఇంటిగ్రేటెడ్ చార్జింగ్ కంట్రోల్ యూనిట్ (ఐసీసీయూ)లో సమస్య తలెత్తడంతో ఈ కార్లను రీకాల్ చేస్తున్నట్లు సోమవారం వెల్లడించింది. 12–ఓల్ట్ యాక్సిలరీ బ్యాటరీతో చార్జింగ్ వల్ల 'ఐసీసీయూ'లో సమస్య తలెత్తుతున్నదని తేలిందని పేర్కొంది. 12 ఓల్ట్ యాక్సిలరీ బ్యాటరీతో సరిగ్గా చార్జింగ్ చేస్తున్నప్పుడు ఐసీసీయూలో సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఒక ఎలక్ట్రిక్ ఈవీలో లైట్స్, మ్యూజిక్ సిస్టమ్, కారులో స్టార్ట్ అండ్ స్టాప్ పని చేయడానికి బ్యాటరీ చాలా కీలకం అని కియా ఇండియా తెలిపింది. ఒకవేళ ఐసీసీయూ యూనిట్ ఫెయిల్ అయితే, డ్రైవింగ్ సమయంలో విద్యుత్ అందకపోగా, సేఫ్టీ రిస్క్ తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. 'ఈవీ6' కారులో 12–వోల్టుల యాక్సిలరీ బ్యాటరీ పలు కీలక వ్యవస్థలకు మద్దతుగా ఉంటుంది. ఒకవేళ ఐసీసీయూ సరిగ్గా పని చేయకుంటే ఈ వ్యవస్థలన్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. ఫలితంగా డ్రైవింగ్ సమయంలో విద్యుత్ అందక ప్రమాదకర పరిస్థితులు తలెత్తే చాన్స్ ఉందని తెలిపింది. ఈ సమస్య పరిష్కారానికి నేరుగా సమస్య తలెత్తిన కస్టమర్లతో సంప్రదిస్తామని కియా ఇండియా వివరించింది. ఆ వాహనాల్లో ఐసీసీయూ యూనిట్, 12 ఓల్ట్ యాక్సిలరీ బ్యాటరీలో లోపాలను సరి చేస్తుందని తెలిపింది. యాక్సిలరీ బ్యాటరీ సరిగ్గా చార్జింగ్ అయ్యేందుకు ఉచితంగా ఐసీసీయూ సాఫ్ట్ వేర్ అప్ డేట్ చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపింది. ఈవీ6 వాహనాల యజమానులు తమ సమీప కియా సర్వీసు కేంద్రాలకు వెళ్లి సంప్రదించాలని కూడా సూచించింది. తమ కస్టమర్ కేర్ కేంద్రం కూడా కార్ల యజమానులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపింది.



# ప్రతిఒక్కరు ఇంటింటా పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**జిల్లా వైద్యాధికారి. ప్రమోద్ కుమార్.**

**సుల్తానాబాద్, జూలై 15 (నినాదం న్యూస్):** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటా పరిసరాల పరిశుభ్రత పాటించాలి అని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ గ్రామ ప్రజలకు సూచించారు. సోమవారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామం లో పర్యటించిన గర్రెపల్లి ప్రాథ మిక ఆ రోగ్యకేంద్రం వైద్య అధికారులు,సిబ్బందికి పలు సలహాలు, సూచనలుచేశారు. అధికారులు,సి బ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధు ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవ డంతో పాటు,వ్యక్తిగత శుభ్రత పాటించడం వల్ల ఎటు వంటి వ్యాధులు దరిచేరవన్నారు. దోమలు,ఈగ లు పెరగకుండా టైర్లు,కుండీలు,కొబ్బరి చిప్పల్లో నిలువ నీటిని ఉంచరాదన్నారు. వర్షాకాలంలో కాచి వడబోసిన నీటిని మాత్రమే త్రాగాలని పేర్కొన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే సంబంధిత వైద్యులను సాం ప్రదించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉం టూ ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ పారిశుద్ధ్యంలో పించకుండా తగినచర్యలు తీసు కోవాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించా మని,ఇంటింటి సర్వే జరుగుతుందని తెలిపారు. జ్వరాలను అదుపులోకి తెచ్చేందుకు




చేపట్టాల్సిన చర్యల గురించి ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో నిర్ణయం తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్‌రెడ్డితోపాటు ఎంపీడీవో దివ్యదర్శన్రావు, ఎంపీఓ ఫయాజ్ అలీ,పంచాయతీ కార్యదర్శి పనాస సతీ ష్,తాజా మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, వైద్యులు స్వప్న, పీహెచ్ సీ సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వన్ టౌన్ పెట్రోలింగ్
# పోలీసుల ఔదార్యం...

**నిండు ప్రాణం కాపాడిన పెట్రోలింగ్ పోలీసులు**

**బెల్లంపల్లి జూలై 15 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఇంటి వద్ద 39సంవత్సరాల అడిచర్ల మహేష్ అకస్మాత్తుగా గుండె నొప్పితో ఆదివారం రాత్రి కింద పడిపోయాడు. అప్పుడే అటుగా పెట్రోలింగ్ కోసం బస్తీకి వచ్చిన ఎఎస్ఐ మునీర్,డ్రైవర్ ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ పూదరి సమ్మయ్యలు అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. 108వాహనం రావడానికి ఆలస్యం అవుతుం దని గ్రహించిన వారు వెంటనే వన్ టౌన్ సిఐ దేవయ్య కు సమాచారం అందిం చారు. అర్ధరాత్రి వెంటనే స్పందించిన సిఐ బాధితునికి పిసిఆర్ చేసి ఆసుపత్రికి తరలించాలని సూచిం చారు. పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే వారి పెట్రోలింగ్ పోలీసు వాహనంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి బాధితుని ఆసుపత్రిలో చేర్పించడంతో ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన స్థానిక వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆయ నను కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.ఒక నిండు ప్రాణం కాపాడడంలో పెట్రోలింగ్ పోలీసులు, వన్ టౌన్ సిఐ చూపిన ఔన్నత్యానికి స్థానిక ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాల వేలం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మద్యపాన నిషేధ మరియు ఆబ్కారి అధికారి, ఆధ్వర్యంలో తేదీ: 18.07.2024 ఉదయం 11.00 గంటలకు వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన (4) ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఎవరైనా వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు. పాల్గొనదలచిన వారు ముందుగా 50%డిపాజిట్‌గా చెల్లించి, వేలంలో పాల్గొనవచ్చని ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, దీపక్ తెలిపారు.

## హజ్ యాత్రీకునికి సన్మానం...



**బెల్లంపల్లి జూలై 15 (నినాదం న్యూస్):** ముస్లిం ల పవిత్ర స్థలమైన హజ్ యాత్ర ముగించుకొని బెల్లంపల్లి స్వగృహానికి తిరిగి వచ్చిన రజా మజీద్ అధ్యక్షులు ఎండి ఖలీల్ కుమారుడు మహమ్మద్ బిలాల్‌ను పలువురు ముస్లింలు సోమవారం పూలమాలలు,శాలువాలతో సోమవారం ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో గౌస్ ఎ అజాం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ముక్తార్ ఖాద్రి,కాంగ్రెస్ నాయకులు ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి జమ్మికుంట విజయ్ కుమార్,మీర్జా ఖదీర్ బేగ్,బండి లక్ష్మణ్,ఎండి రఫీ,ఎండి ఇంతియాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం స్వాధీనం.. ఇద్దరిపై కేసు



**కాగజ్ నగర్ జూలై 15 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి బి.జ్యోతి కిరణ్‌అదేశాల మేరకు కాగజ్‌నగర్ ఎక్సైజ్ అధికారులు సోమవారం దహేగాం మండ లంలోని మర్రిపల్లి, దహెగాం గ్రామాలలో దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటుసారాన, నాటుసారాయి తయారీదారులకు బెల్లము, పటిక రవాణా చేస్తున్న మహీంద్ర బొలెరో వాహనము (TS20T0004), 630 కెజిల పటికను స్వాదీన పరుచుకొని గురిజాల నరేష్, మర్రిపల్లి చందులపై కేసు నమోదు చేసినట్టు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ సురేష్ సిబ్బంది శ్రీనివాస్ సతీష్ మల్లేష్ కుమార్ మండల్ మంజుల పాల్గొన్నారని తెలిపినారు.

# జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15(నినాదం న్యూస్):** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ను అన్ని రంగాలలో ముందుండేలా జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ లతో కలిసి ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, జిల్లా అభివృద్ధికీ,ప్రజల సంక్షేమం దిశగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, తాగునీరు, ఆహారం తీసుకునే విషయాలలో పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. భావితరాలకు సహజవాయువును అందించడంతో పాటు వాతావరణ సమస్యను కాపాడేందుకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలోని అన్ని శాఖలకు 53 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశిం చడం జరిగిందని, ఈనెల 31వ తేదీ వరకు లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను బలోపేతం చేసే విధంగా క్యాంటీన్లు, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు, మీ-సేవ కేంద్రాల నిర్వహణ చేపట్టే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మతు పనులను త్వరితగ తిన పూర్తి



చేసే విధంగా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాల న్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాజెక్టులు, భూసేకరణ, కాలువల నిర్మాణాలు, ఇతర పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. వంతెనల పనులను సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైన చోట అటవీశాఖ అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపించాలని, జిల్లాలో పర్యాటకరంగా అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగా అభివృద్ధిలో భాగంగా ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబా టులో ఉంచాలని, గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టి అంతర్గత రహదా రులు, మురుగు కాలువలను ఎప్పటిక ప్పుడు శుభ్రం చేయాలని, మంచినీటి వనరులను క్లోరినేషన్ చేస్తూ, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. రోడ్లు, నివాస ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా తొలగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులకు సంబంధించి ప్రతిరోజు నివేదికలు అందించాలని తెలిపారు.

# ప్రీ ప్రైమరీ విద్యతో బడీడు పిల్లలకు సంపూర్ణ అభివృద్ధికి సాధ్యం

**అంగన్వాడి టీచర్ శ్రీలత..... అశోక్‌నగర్‌లో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ**

**సుల్తానాబాద్, జూలై 15 (నినాదం న్యూస్):** ప్రీ ప్రైమరీ విద్య తో బడి ఈడు పిల్లలు సంపూర్ణ అభివృద్ధి చెందుతారని అంగన్వాడి టీచర్ శ్రీలత పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అమ్మబాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అశోక్‌నగర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మబాట అంగన్వాడి మాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని నినాదాలు చేశారు. అనంతరం అంగన్వాడి టీచర్ శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో బడిఈడు చిన్నారుల సంఖ్య పెంచేందుకు అమ్మమాట అంగన్వాడి బాట ప్రత్యేక కార్యక్రమాన్ని ఈనెల 15 నుండి 20 తేదీ వరకు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అలాగే 3నుండి 5 సంవత్సరాల పిల్లలు



అంగన్వాడిలో చేర్పించాలని,ఆటపాటలతో కూడిన ఇంగ్లీష్ మీడియం నర్సరీ నుండి ఎల్‌కెజి వరకు విద్య బోధన జరుగుతుంది అని తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్యతో మీ పిల్లలు సం పూర్ణ అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కా ర్యక్రమంలో అంగన్వాడి టీచర్ లు మేఘమాల, అంజలీదేవి,సునీత, స్వాతి,పిల్లలు తల్లులు పా ల్గొన్నారు.

# ముదిరాజులను బిసిఎలో చేర్చాలని తహసిల్దార్‌కు వినతి



**సుల్తానాబాద్, జూలై 15 (నినాదం న్యూస్):** ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుండి బీసీ ఏ కుమార్చుటకై రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నా యకులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లే శం ఇతర నాయకుల పిలుపుమేరకుసుల్తానా బాద్ మండలానికి చెందిన ముదిరాజ్ మహాసభ నాయ కులు తహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ముది రాజులకు ప్రభుత్వం ఇచ్చిన అభయ హస్తం హా మీలను నెరవేర్చాలని పోస్టర్ను ఆవిష్కరించా రు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఉద్యోగాలకు ఉ పాధికి నోచుకోకుండా ముదిరాజ్ కులస్తులు పే దరికంలో మగ్గుతున్నారని గతంలో స్వర్గీయ డా క్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముదిరాజులను బీసీడీ నుండి బిసి ఏలోకి మార్చినట్టు జీవో ప్రకటించిన ఆ జీవో ను మళ్ళీ వెనక్కి తీసుకో వ డం జరిగిందని గత కొన్ని సంవత్సరాలుగా సామరస్యంగా పోరాటం చేస్తున్న ముదిరాజులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా తగిన న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి స్వయంగా ముదిరాజు కులస్తులను బిసి ఏ లో కలపడానికి కృషి చేసేందుకు ప్రత్యేక లాయర్లను నియ మించి ముదిరాజులకు న్యాయం చేస్తామన్నారు. ఇచ్చినమాట నిలబెట్టుకొని ముదిరాజులు కులస్తుల ఏకైక కోరిక అయిన బీసీఏ కలను నె రవేరిస్తే కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉంటామని ము దిరాజ్ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు గ రిగంటి కుమార్ బాబు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గర్రెపల్లి గ్రామ అధ్యక్షుడు కుం దేళ్ళ శ్రీనివాస్,జిల్లా డైరెక్టర్ గట్టేపెల్లి గ్రామం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు వీరస్వామి, నీరుకుల్లా మాజీ సర్పంచ్ బోయిని రాయమల్లు,జిల్లా నాయకులు బోయిని వినోద్, చొప్పరి సదయ్య,రాజులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**వెల్గటూర్,జూలై15(నినాదం న్యూస్):**మండలంలోని శాఖాపూర్ గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న యువతి రంగం పూజిత కుటుంబాన్ని సోమవారం ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తూ.. చిన్న వయసులో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని సానుభూతి వ్యక్తం చేస్తూ.. వారి కుటుంబానికి మన ధైర్యాన్ని కల్పించారు. యువతీ యువకులు క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని, తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలు అడియాశలు కాకుండా బంగారు భవిష్యత్తుకై బాటలు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుల సేవలు
# ఎన్నటికీ మరువలేనివి

**తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య**



**గోదావరిఖని జూలై 15 ( నినాదం న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్యంలో, భారత స్వతంత్ర సమరయోధురాలు దుర్గాబాయి దేశ్ ముక్ జయంతి, చేబియ్యం సోదెమ్మ జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. లావణ్య మాట్లాడుతు భారత స్వతంత్ర సమరయోధురాలు న్యాయవాది రచయిత గా భారత దేశం రాజ్యాంగ సభ, భారత దేశ ప్రణాళిక సంగ సభ్యురాలుగా పనిచేసారు. ఉప్పు సత్యాగ్రహం ఉద్యమం లో పాల్గొన్నందుకు జైలు శిక్ష అనుభవించారని అన్నారు. అలాగే ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన గొప్ప మహిళా మహానుభావురాలు అని లావణ్య అన్నారు. ఈకార్యక్రమం లో ఉరి ప్రజలు,, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దడమే నా ప్రధాన లక్ష్యం.. కార్పొరేటర్ కొమ్ము వేణు



**గోదావరిఖని జూలై 15 (నినాదం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 45 డివిజన్ లో స్వచ్ఛ కార్యక్రమం చేపట్టి, పిచ్చి మొక్కలు, చెట్ల పొదలను తొలగించి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని పిలుపునిచ్చిన కార్పొరేటర్ కొమ్ము వేణు. మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాలమేరకు డివిజన్ లోని ద్వారకా నగర్, తిలక్ నగర్ డౌన్ లో నివాసాల మధ్య ఉన్న చెట్లపొదలను, పిచ్చి మొక్కలను స్వచ్ఛ కార్యక్రమంలో తొలగించడం జరిగింది. కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలం సీజన్లో ఇంటి పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు వేపుగా పెరగడం వల్ల, చెత్తాచెదారం పేరుకుపోయి ఈగలు దోమలతో పాటు విష జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే చుట్టు పక్కల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్ సిబ్బందికి, మైనార్టీ జనరల్ సెక్రెటరీ గులం ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు నాయిని రాజేందర్ రెడ్డి, డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా శక్తి పథకంలో యూనిట్ల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15(నినాదం న్యూస్):** మహిళల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకంలో యూనిట్ల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మహిళ శక్తి పథకం యూనిట్లను గుర్తించడంపై సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆ దిశగా అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు కృషి చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించి ఔత్సాహిక మహిళా సంఘాలను మహిళా శక్తి పథకం ద్వారా యూనిట్లు ప్రారంభించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. చేపల పెంపకం, కోళ్ల పెంపకం, డైరీ ఫార్మ్ నిర్వహణ, క్యాంటీన్లు, మీ-సేవ కేంద్రాల నిర్వహణ, చిన్న పరిశ్రమల ఏర్పాటు వంటి 15 రకాల యూనిట్లను గుర్తించి మహిళా సంఘాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, అట్టి సంఘాలకు స్త్రీ నిధి పథకం ద్వారా రుణాలను అందించి ప్రోత్సహించాలని తెలిపారు. యూనిట్లను నిర్వహించే మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీకి చర్యలు తీసుకొని, నిబంధనల మేరకు రుణ సదుపాయం కల్పించి అభివృద్ధి చెందేలా సహకరించాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా యూనిట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శాకాంబరి ఉత్సవాలు



**కాగజ్ నగర్ జూలై 15 (నినాదం న్యూస్):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం ఇస్గాం లో కొలువైయున్న శ్రీ శివ మల్లన్న స్వామి దేవాలయం నందు పవిత్ర ఆషాడమాసమును పురస్కరించుకొని దేవాలయం ప్రాంగణమునందు గల ఉపాలయములలో కొలువైన శ్రీ మహాకాళి అమ్మవారు మరియు శ్రీ శీతల మాత అమ్మవారు గర్భాలయం నందు కొలువై ఉన్న శ్రీ పార్వతి దేవి మాత ముగ్గురు అమ్మవార్లకు సోమవారం శాకాంబరి ఉత్సవమును వైభవంగా నిర్వహించారు .ఉదయం7-00 గంటలకు శ్రీ శివ మల్లన్న స్వామి వారికి ప్రత్యేక అభిషేకమును నిర్వహించి తదుపరి ముగ్గురు అమ్మవార్లకు అభిషేకము అలంకరణ అనంతరము శాకాంబరి ఉత్సవం అనగా వివిధ రకములైన కూరగాయలతో శ్రీ అమ్మవార్లకు ప్రత్యేకముగా అలంకరణ, కుంకుమార్చన , నివేదన అనంతరం మహా హారతి మంత్రపుష్పము తదుపరి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయడము జరిగినది. శాకాంబరి ఉత్సవ కార్యక్రమం వేద పండితులు శ్రీ ముద్దునరహరి శర్మ ,దేవాలయ అర్చకులు ఐ. సంతోష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమములో భక్తులు దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మైలారపు మురళిధర్ దంపతులు, సభ్యులు శ్రీమతి ఎమ్మాజీ శారద సంతోష్ దంపతులు, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు కంభంపాటి సంతోష్ ,ముఖ్య సేవకులు శ్రీనివాస్ ,దాతలు సిహెచ్. ప్రశాంత్ దంపతులు , శ్రీమతి విడిదినేని అనిత శ్రీనివాసరావు దంపతులు , దేవాలయ మాజీ చైర్మన్ శ్రీ ఇందారపు రాజేశ్వర్ ,మహిళా భక్త బృందం దేవాలయ సిబ్బంది మరియు %అ%దేవాలయ కార్య నిర్వహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా పాల్గొనినారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం: కలెక్టర్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జూలై 15(నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరం సమిష్టిగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో సిర్పూర్ పేపర్ మిల్లు లిమిటెడ్-కాగజ్ నగర్ ఆధ్వర్యంలో కళాకారులచే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ సమిష్టిగా నిరోధించాలని, ప్లాస్టిక్ వినియోగం నివారణకు ప్రజలందరూ స్వచ్ఛందంగా కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భావితరాలకు జరిగే నష్టాన్ని ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా వివరించి చైతన్యం చేయాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను బయట పడవేయడం వలన వాటిని పశువులు తిని మరణించే అవకాశం ఉందని, ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణకు వచ్చే వారికి అందించాలని తెలిపారు. జీవరాశికి సహజవాయువును అందించి, వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ వన మహోత్సవం కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటి సంరక్షించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛతపై అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిర్పూర్ కాగితపు పరిశ్రమ ప్రతినిధులు రీనా జార్జ్, అశోక్, కళాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెర్కపల్లిలో పారిశుధ్యం పట్టించుకోని మండల పరిషత్ అధికారులు..

**బెల్లంపల్లి జూలై 15 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లలోకి వరద, మురికి కాలువల నీళ్లు రావడంతో రోగాల బారిన పడుతున్న మండల పరిషత్ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తు మురికి కాలువల నీళ్లు వస్తున్నడంతో చుట్టు ప్రక్కల ఉన్న ఇండ్లు మునిగిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత మండల పరిషత్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అదేవిధంగా రోడ్డు ప్రక్కన ఉన్న ఆటో స్టాండ్ వద్దకు వచ్చే ప్రయాణీకులకు తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండడంతో వారు తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోకి వరద, మురికి కాలువల నీరు చేరుతుండడంతో విష కీటకాలు,దోమలు,ఈగలు,పాముల వలన వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు మాజీ సర్పంచ్‌కు తెలుపగా ఆయన స్థానిక పంచాయతీ కార్యదర్శిని చర్యలు తీసుకోవాలని పురమాయించినప్పటికీ ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ ఆయన రేపు మాపు అంటు కాలం వెళ్ళదిస్తున్నాడని అసలే వర్షాకాలం సమీపించినందున గ్రామస్తులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని ఇప్పటికైనా సంబంధం మండల పరిషత్ అధికారులు చర్యలు తీసుకొని గ్రామస్తుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

# నేను చెప్పినా సరే అనర్హులకు ఇళ్లు ఇవ్వొద్దు

- సభా వేదిక మీదే కలెక్టర్ శ్రీ హర్షకు సూచించిన మంత్రి శ్రీధర్ బాబు
- అభివృద్ధి పనులకు పాలకవర్గం సహకరించాలని ఆదేశం
- నాసిరకం పనులు చేయొద్దని గుత్తేదారుకు సూచన



**మంథని, జులై 15(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో పేదలకు ఇళ్లిచ్చే కార్యక్రమం చేపట్టబోతుందని, తాను చెప్పినా సరే అనర్హులకు ఇళ్లు ఇవ్వద్దని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ శ్రీహర్షకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అర్హులైన పేదల కోసం మాత్రమే సిఫారసు చేయాలని స్పష్టం చేశారు. అమృత్ - 2 పథకంలో భాగంగా రూ. 12.10 కోట్లఅంచనా వ్యయంతో మంథని పట్టణం పోచమ్మ వాడలో నిర్మించనున్న 8 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ తో పాటు 25 కిలో మీటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ వాటర్ ట్యాంక్, పైపులైన్ పనులు నాణ్యతతో చేయాలని గుత్తేదారుకు స్పష్టం చేశారు. గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు మంథని మున్సిపల్ పాలకవర్గం సహకరించాలని, లేకుంటే కలెక్టర్ చూసుకుంటారని పరోక్షంగా హెచ్చరించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. స్థలం ఉండి ఇల్లు లేని వారెందరు? ఇల్లు లేని వారెందరనేది గుర్తించాలన్నారు. తాము మొదటి నుంచి చెప్పినట్టుగానే అభివృద్ధికి సంక్షేమానికి నిదర్శనంగా ఉంటామన్నారు. ఎవరెన్ని పిచ్చికూతలు కూసినా, పనికిరాని మాటలు మాట్లాడినా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే మా లక్ష్యమన్నారు. ఈరోజు శంకుస్థాపన చేసిన పనులకు రూ.12 కోట్లు గాకుండా మంథని పట్టణ అభివృద్ధికి రూ. 38 కోట్లు మంజూరు చేయించారన్నారు. వార్డుకు రూ.కోటి చొప్పున రూ. 14 కోట్లతో మంథనిలో మిగిలిపోయిన రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను రూ. నాలుగు కోట్లతో అన్ని హంగులతో నిర్మించి మంచి వాతావరణం కల్పిస్తామన్నారు.15 రోజుల్లో శంకుస్థాపన చేస్తామని, నెల రోజుల్లో పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ని ఆదేశించారు. హైదరాబాదులో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎలా ఉంటుందో మంథని లోనూ అదేవిధంగా నిర్మించాలని పాలకవర్గం కోరితే జిల్లా కలెక్టర్కు ప్రతిపాదనలు పంపించామన్నారు. రూ. మూడు కోట్లతో పది రోజుల్లో శంకుస్థాపన చేయనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలోనే కొన్నేళ్లుగా మున్సిపల్ కార్యాలయం కొనసాగుతుందని గుర్తు చేశారు. డంపింగ్ యార్డ్ రోడ్డు మీద ఉండడంతో ఇబ్బందులున్నాయని, ఎక్లాస్పూర్ శివారులో రెండు కోట్లతో డంపింగ్ యార్డ్, షెడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు.



మంథని గోదావరిపై వంతెన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 19న రైతుబంధుపై సదస్సు నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేసి తీరుతమన్నారు. రూ.13 కోట్లతో సోలార్ వీధి దీపాలు ఏర్పాటుకు కన్సల్టెన్సీ సహకారం తీసుకుంటామన్నారు. కొందరు యువకులు తాను కలిసి విన్నవించిన మేరకు త్వరలోనే టెన్నిస్ ఆడుకునేందుకు సింథటిక్ కోర్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మంథని పట్టణంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంథని పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం, అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

**వ్యక్తిగత పనులు కాకుంటే తిట్టొద్దు...** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తనను నమ్ముకున్న వారికి కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత పనులు కాకపోవచ్చని శ్రీధర్ బాబు అన్నారు. అలాగే అడ్మిషన్లు, ట్రాన్ఫర్లు, ప్రమోషన్ల కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని, పని జరగకపోతే తన తిట్టుకోవద్దన్నారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్ళ కోసం సిఫారసు చేయాలని నాయకులకు సూచించారు. తాను పెద్ద నాయకున్ని చివర చేసిన ఇల్లు రాకుంటే ఎట్లా అని నా నెత్తి మీద కూసుంటే కలెక్టర్ సంతకం పెట్టరని అన్నారు. రూల్స్, ప్రొసీజర్ పరంగా ఏ అంశంలోనైనా అన్యాయం జరిగితే అధికారులతో మాట్లాడతానన్నారు.

**మొక్కలు నాటిన మంత్రి శ్రీధర్ బాబు...** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంథని పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఆవరణలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శివయ్య, ఆర్డీవో హనుమా నాయక్, తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ, వైస్ చైర్మన్ బానయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల,జూలై 15(నినాదం న్యూస్):** భాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.

# రహదారి ఇలా... నడిచేది ఎలా

- డ్రైనేజీలో నిలిచిన మురుగు నీరు.... ఇబ్బంది పడుతున్న ప్రజలు
- సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో నీరు కిందికపోక ఇబ్బందులు
- చెప్పిన పట్టించుకోని అధికారులు
- డ్రైనేజీలో నీరు నిల్వకుండా చూడాలని కోరుతున్న ప్రజలు



**కోదాడ,జూలై 15 (నినాదం న్యూస్) :** కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురంలో డ్రైనేజీలోనే మురుగు నీరు నిల్వ ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఆటువైపుగా వెళ్తున్న వరద. మురుగు నీరు ఇరవై ఏళ్లుగా ఇక్కడి నుండే కిందకు వెళ్తున్నప్పటికీ ప్రస్తుతం ఒకరు అడ్డుకోవడంతో ఆ నీరు డ్రైనేజీలోనే నిల్వ ఉంటుందని తెలిపారు. ఇళ్లల్లోని నీరు, వర్గాలు వచ్చినప్పుడు ఈ ముగురునీరంతా కాల్వ నిండి రోడ్డుపైనే పారుతుందని తెలిపారు. దీంతో ఆ రోడ్డుపై నడవడానికి కూడ ఇబ్బందిగా ఉందని స్థానికులు అంటున్నారు.

**ఇరవైఏళ్లుగా అక్కడి నుండే కిందకు...** గ్రామంలోని ఆలయం పక్కనుండి బీసీ కాలనీ మీదగా ఎస్సీ కాలనీలోకి వెళ్లే దారిలో కొంతకాలం కిందట. సీసీరోడ్డు నిర్మించి డ్రైనేజ్ తీశారు. అడ్రైనేజీలో నుండే ఆ ప్రాంతానికి చెందిన ప్రజల ఇళ్లల్లోని మురుగు నీరంతా కిందకు వెళ్లేది. అయితే ఇటీవల కిందవైపు ఉన్న వ్యక్తి తన భూమిలోకి ఆ నీరు రావద్దని డ్రైనేజీ నిర్మాణం పూరైన చోట అడుక చేశాడు. దీంతో నీరు అ కాల్వలోనే పొదిత్తి రోడ్డుపై వారుతుంది. దీంతో ఆ రోడ్డు మార్గంలో ఎస్సీ కాలనీవైపు వెళ్లే ప్రజలు మురుగు నీరులో నదిచేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో భయపడుతున్న స్థానికులు గ్రామాల్లో సీజన్ వ్యాధులు ప్రబలుతున్న ఈ సమయంలో డ్రైనేజీలో మురుగు నీరునిల్వ ఉండటంతో స్థానిక ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో సీజనల్ వ్యాధులతో పాటు డెంగీ, డయేరియా మాలేరియా వంటి జ్వరాలతో ఆనారోగ్యాలతో ప్రజలు మంచానడ్డారు. ఈ సమయంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోతే దోమలు, ఈగల వ్యాప్తి చెంది తమకు ఎక్కడ ఏ వ్యాధి సంబవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకముందే తమ సమస్యలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## మంత్రి సమావేశం ఏర్పాటు చేయడం జీర్ణించుకోని మేయర్

### డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో జరుగుతున్న అవినీతిపై ఇటీవల జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయదాన్ని నగర మేయర్ సునీల్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని,ఈ రోజు కరీంనగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ,గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకున్న తీగల వంతనలో నాణ్యత రూపాలు స్పష్టంగా కనబడుతున్న సునీల్ రావు ఎందుకు మెదపడం లేదు అని ప్రశ్నించారు. గతంలో ఎన్నోసార్లు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని విమర్శించి నిన్న పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా ప్రత్యేకంగా కలిసిన మేయర్ సునీల్ రావు జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ని కలవడంలో మర్యాద పాటించకపోవడం శోచనీయం. కరీంనగర్ అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించి ఉంటే వాస్తవాలు ప్రజలకు చెప్పడానికి బహిరంగ చర్చకు రావాలి కొంతమంది బిఆర్ఎస్ కార్పొరేటర్లను సునీల్ రావు బిజెపిలోకి పంపించింది వాస్తవం కాదా.. స్మార్ట్ సిటీ అభివృద్ధి విషయంలో జరిగిన అవినీతిపై మీ పార్టీకి చెందిన మాజీ మేయర్ రవీందర్ సింగ్ కు ప్రస్తుత సునీల్ రావుకు మధ్య అంతర్యుద్ధం జరిగినది వాస్తవం కాదా. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ జీవితంలో ఈ స్థాయికి ఎదిగిన సునీల్ రావు నేడు కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. బిజెపికి అమ్ముడుపోయి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజాక్షేత్రంలో నీకు దేహశుద్ధి తప్పదని పద్మాకర్ రెడ్డి హెచ్చరించారు.

## భారతీయుడు-2 నెగెటివ్ టాక్ ప్రారంభ వసూళ్లు వీక్




దాదాపు 28 సంవత్సరాల క్రితం శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారతీయుడు సినిమా ఎంతటి ఘన విజయం సాధించందో తెలిసిన విషయమే. దానికి సీక్వెల్ భారతీయుడు 2.ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అయితే ఫస్ట్ షో నుంచే ఈ సినిమాకు నెగిటివ్ టాక్ రావడం మొదటి భాగమైన భారతీయుడికి ధీటుగా లేకపోవడం వలన మూవీపై చాలా దెబ్బ పడింది. ఇక ఎన్నో అంచనాలతో చిత్రాన్ని వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులకు అడుగడుగునా అసంతృప్తికి గురిచేసిందని సినిమా రివ్యూలు చెబుతున్నాయి. దీనికి తోడు టిక్కెట్ల రేట్లు పెంచడం ఈ చిత్రానికి మైనస్ అనే చెప్పుకోవాలి. తెలంగాణలో టిక్కెట్ల రేట్లు పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వంను అనుమతి కోరగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే మల్టిప్లె క్సలలో 75 నుంచి 150 వరకు టిక్కెట్ల రేటు పెంచడానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ చిత్రానికి ఉన్న వీక్ టాక్ తో ప్రారంభ వసూళ్లు కూడా లేకపోవడం గమనార్హం. ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ గా నిలిచిన కల్కి 2898 ఏడీ సినిమాకు కూడా టిక్కెట్ల రేట్ల పెంపుదల కాస్త మైనస్ గానే మారిందని అందరి అభిప్రాయం. భారతీయుడు-2 కూడా టిక్కెట్ల రేట్లు పెంచడం, సినిమా ప్రేక్షకులను నిరాశపరిచిన విధానం వీటి ప్రభావం కలెక్షన్స్ పై పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిస్థితిలో భారతీయుడు -2 కలెక్షన్స్ కష్టమే అంటున్నారు.

# వైవిధ్యంగా తంగలాన్ మూవీ చిత్రీకరణ



కథానాయకుడు చియాన్ విక్రమ్ ఎంపిక చేసుకునే పాత్రలు చాలా వైవిధ్యంగా ఉంటాయి. ప్రస్తుతం తంగలాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కాలా, కబాలి వంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ కథానాయ కుడిగా నటిస్తున్న చిత్రం తంగలాన్. ఈ చిత్రాన్ని పా.రంజిత్ తనదైన శైలిలో అందరూ అబ్బుర పడేలా చిత్రీకరించారని యూనిట్ వర్గాలు చెప్పారు. ఇక విడుదలైన ఈ థియేట్రికల్ ట్రైలర్ చూస్తుంటే తప్పకుండా ఈ చిత్రాన్ని థియేటర్లో ఎక్స్పీరియన్స్ చేయాల్సిన సినిమాలా అనిపిస్తుందని అంటు న్నారు విక్రమ్ అభిమానులు. తంగలాన్ బంగారు నిధుల నేపథ్యంలో యథార్థ సంఘ టనలతో తీసిన చిత్రంలా కనిసిస్తుంది. విజు వల్స్ ఆకట్టుకునే విధంగా వున్నాయి. మేకిం గ్లో రిచ్నెస్, ప్రొడక్షన్ క్వాలిటీస్ కనిపి స్తున్నాయి. విక్రమ్ ఈ చిత్రంలో అటవి జాతికి చెందిన వీరుడి లాగా? ఇప్పటి వరకు కెరీర్లో పోషించన టువంటి వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. ఈ పాత్ర కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, కొన్నివారాల పాటు విక్రమ్ ఉపవా సాలు వున్నాడని తెలిసింది. ఈ పాత్ర కోసం విక్రమ్ చాలా హార్డ్ వర్క్ చేశారని తెలుస్తుంది. ఆయన చాలా బరువు తగ్గారు. ఇక ఈ ట్రైలర్ లో ఆ అటవీ ప్రాంతంలో బంగారు నిధులు ఉన్నాయని బ్రిటీషర్లు గుర్తించి అక్కడి గిరిజన తెగ ప్రజలను సహాయం కోరుతారు. ఈ క్రమంలో నిధుల తవ్వకం మొదలు పెడుతారు. అప్పుడు అక్కడి ప్రజలు ఎదురుకునే ప్రమాదాల నుండి ప్రాణాలకు తెగించి కాపాడే పాత్రలో విక్రమ్ కనిపించనున్నాడు. తమ జాతి ప్రజలను కాపాడుకునే వీరుడిగా విక్రమ్ నటన మరో లెవల్లో వుంటుందని అంటున్నాయి చిత్ర వర్గాలు.. మాళవిక మోహనన్,పార్వతీలు డీ గ్లామర్ రోల్ లో నటిస్తున్నారు. తంగలాన్ ఆగష్టు 15 న విడుదల కానున్నట్లు సమాచారం.

## నాలుగేళ్ల నాటి డ్యాన్స్ కట్పై ట్రోల్సా ?



తన డ్యాన్స్ను ట్రోల్ చేస్తూ సోషల్మీడియా వేదికగా ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్పై నటి అనసూయ స్పందించారు. పారదర్శక, గౌరవప్రదమైన విమర్శలను తాను ఆహ్వానిస్తానని చెప్పారు. 'నా మానసిక ప్రశాంతతను దృష్టిలో ఉంచుకొని కొన్ని విషయాలపై స్పందించకూడదని నిర్ణయించుకున్నా. మహానటి సావిత్రమ్మకు నివాళిగా దాదాపు నాలుగేళ్లక్రితం ఓ ఈవెంట్లో నేనిచ్చిన ప్రదర్శనలోని కొన్ని డ్యాన్స్ మూమెంట్స్ను ట్రోల్ చేయడం.. వాటికి ఇలా అవమానకర రీతిలో విమర్శలు చేయడం బాధాకరం. ఇక్కడ నా గురించి చెప్పట్లేదు.. నివాళులకు సంబంధించిన విషయాల్లో ఇలా చేయడం ఆ గొప్ప వ్యక్తులను అవమానపర్చినట్లే..! మర్యాదపూర్వ కమైన విమర్శలను నేను ఎప్పుడూ స్వాగతిస్తా. ఆ కార్యక్రమంలో నా మొత్తం ప్రదర్శన చూసిన తర్వాత మీరు ఒక నిర్ణయానికి రండి' అని ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. అనసూయ ప్రస్తుతం వరుస సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. 'పుష్ప 2'తోపాటు 'ఫ్లాష్బ్యాక్', 'వోల్ఫ్' వంటి తమిళ చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

నినాదం సినిమా

## పివిఆర్ థియేటర్ల్ ఓ వర్షపు జల్లు



ప్రభాస్ హీరోగా నటించిన 'కల్కి 2898 ఏడీ' వసూళ్లు వర్షం కురిపించడమే కాదు థియేటర్లోను వర్షం కురిపించింది. పంజాగుట్టలోని పీవీఆర్ థియేటర్లో సినిమా చూద్దామని వెళ్లిన ఫ్యాన్స్, ప్రేక్షకులకు చుక్కలు కనిపించాయి. బాక్సాఫీస్ బరిలో ఈ సినిమాకు వసూళ్ల వర్షం కురవడం కాదు... థియేటర్ లోపల నిజంగా వర్షం కురిసింది. దాంతో సినిమా చూస్తున్న ప్రేక్షకులు షాకయ్యారు. ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురి అయ్యారు. ఆ తర్వాత షో క్యాన్సిల్ కావడంతో తీరిగ్గా బయట పడ్డారు. ఆదివారం రాత్రి హైదరాబాద్లో కుండపోత వర్షం కురిసింది. ఆ వర్షం ప్రభావం 'కల్కి 2898 ఏడీ' సినిమాపై పడింది. నగరం నడిబొడ్డున ఉన్న పీవీఆర్ పంజాగుట్టకు వెళ్లిన ఆడియన్స్ ప్రభాస్ సినిమా పూర్తిగా చూడకుండానే వెనుదిరిగారు. నగరంలో కురిసిన భారీ వర్షాలకు పీవీఆర్ పంజాగుట్ట థియేటర్ పైకప్పు డ్యామేజ్ అయ్యింది. దాంతో థియేటర్ లోపలకు వర్షపు నీరు కురిసింది. తమ మీద నీరు పడటంతో సినిమా చూస్తున్న ప్రేక్షకులకు ఏమీ అర్థం కాలేదు. చివరకు, ఆ షో క్యాన్సిల్ చేసి మధ్యలోనే ప్రేక్షకుల్ని బయటకు పంపించారు. ఇదంతా వీడియో తీసి ఓ ప్రేక్షకుడు సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్ అయింది. దీనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం నీటికి షార్ట్ సర్క్యూట్ అయితే పరిస్థితి ఏంటి ఏంటి? అని పీవీఆర్ సిబ్బందిని నిలదీస్తున్నారు. పూర్ మెయింటెనెన్స్ అని మరో నెటిజన ట్వీట్ చేశాడు. ఈ వీడియోలు చూసిన జనాలు షాక్కి గురయ్యారు.

## వచ్చే నెలలోనే కిరణ్ అబ్బవరం, నటి రహస్య గోరక్ వివాహం



నటుడు కిరణ్ అబ్బవరం, నటి రహస్య గోరక్ వివాహానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే నెలలో వీరి పెళ్లి జరగనుంది. తనకు కాబోయే భర్త కిరణ్ అబ్బవరం పుట్టినరోజును పురస్కరించుకుని రహస్య ఈ విషయాన్ని బయటపెట్టారు. ఆయనకు బర్త్డే విషెస్ చెబుతూ ఇన్స్టాలో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. 'రాజా వారు రాణిగారు' సమయం నుంచి నిశ్చితార్థమైన నాటివరకూ వీరిద్దరూ కలిసి దిగిన పలు ఫొటోలు, వీడియోలతో స్పెషల్ వీడియో క్రియేట్ చేసి దాన్ని అభిమానులతో పంచుకున్నారు. 'హ్యాపీ బర్త్డే కిరణ్ అబ్బవరం. మరో 38 రోజుల్లో నిన్ను.. మై హస్బెండ్ అనేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా' అని ఆమె క్యాప్షన్ జత చేశారు. 2019లో విడుదలైన 'రాజావారు రాణిగారు'తోనే కిరణ్ తెరంగేట్రం చేశారు. ఇందులో రహస్య కథానాయికగా నటిం చారు. రొమాంటిక్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను అలరించింది. ఆ మూవీ షూటింగ్లోనే ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహం.. ప్రేమగా మారినట్లు తెలుస్తోంది. మార్చిలో వీరి నిశ్చితార్థం జరిగింది. కిరణ్ ప్రస్తుతం 'క' కోసం వర్క్ చేస్తున్నారు. పాన్ ఇండియా ఫిల్మ్గా ఇది విడుదల కానుంది. సుజీత్, సందీప్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని 'క' టీజర్ విడుదల చేశారు.

## కన్నడ నటుడు, నిర్మాత రక్షిత్శెట్టి పై కేసు



కన్నడ నటుడు, నిర్మాత రక్షిత్శెట్టి పై కేసు నమోదైంది. తమ సంస్థకు చెందిన పాటలు కాపీ కొట్టారని పేర్కొంటూ ఎంఆర్టీ మ్యూజిక్ కంపెనీ ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. 'న్యాయ ఎల్లిదే', 'గాలిమాతు' చిత్రాల్లోని పాటలను రక్షిత్, ఆయనకు చెందిన నిర్మాణసంస్థ పరంవా స్టూడియోస్ 'బ్యాచిలర్ పార్టీ'లో కాపీ కొట్టారని తెలియజేసింది. తమ పర్మిషన్ తీసుకోకుండా ఇలా చేయడం ఏమాత్రం సరికాదని పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషయంపై స్పందించమని కోరుతూ రక్షిత్కు నోటీసులు జారీ చేశారు. దిగంత్, అచ్యుత్కుమార్, యోగేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బ్యాచిలర్ పార్టీ'. పరంవా స్టూడియోస్ పతాకంపై రక్షిత్ శెట్టి నిర్మించారు. జనవరిలో విడుదలైన ఈ సినిమా మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. ప్రస్తుతం ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులో ఉంది. ఆయా పాటలకు సంబంధించిన హక్కుల విషయమై గతంలో ఎంఆర్టీ స్టూడియోస్, రక్షిత్ శెట్టి సమావేశమైనప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741